


# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు

జగన్ ఇంటిముందు ధర్నాలు చేయాలి

5



# మహాన్.. మన్మోహన్!

- గొప్ప ఆర్థిక సంస్కర్తను కోల్పోయాం
- ఆయన మరణం దేశానికి తీరని లోటు
- పార్థివదేహం వద్ద సీఎం చంద్రబాబు నివాళి
- తెదేపా కేంద్రమంత్రులు, ఎంపీల నివాళి

మన్మోహన్ మరణం బాధాకరం, దేశానికి తీరని నష్టం. ఎలాంటి ప్రతికూల పరిస్థితులెదురైనా.. ఒక వ్యక్తి అచెంచల విశ్వాసంతో ఎలా ముందుకు వెళ్లాలో మన్మోహన్ జీవితమే నిదర్శనం. దేశ ఆర్థిక మంత్రిగా దూరదృష్టితో ప్రగతిదాయక సంస్కరణలకు బాటలువేసిన మన్మోహన్.. దేశానికి దిశ, దశ నిర్దేశించి ప్రపంచపటంపై భారత్‌ను మేటి దేశంగా నిలిపిన ఖ్యాతి దక్కించుకున్నారు. అకడమీషియన్, పొలిటీషియన్, ఎకనామిస్ట్, బ్యూరోక్రాట్‌గా సమర్థంగా రాణించిన అనుభవజ్ఞుడి మరణం దేశానికి తీరని నష్టమే. మన్మోహన్ మనమధ్య భౌతికంగా లేకున్నా ఆయన ఐడియాలజీ, తీసుకొచ్చిన సంస్కరణలను దేశ పౌరులు ముందుకు తీసుకెళ్లడమే ఆయనకు మనమిచ్చే నిజమైన నివాళి.

-ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

దేశాన్ని ఆర్థికంగా కొత్త పుంతలు తొక్కించిన నేత మన్మోహన్: పవన్

2




3

## విద్యుత్‌పై వైసీపీ పైశాచిక పేచీ!

- నీతిమాలిన రాజకీయంతో కూటమిపై బురద
- అసమర్థ విధానాలతో గ్రిడ్ నడ్డి విరిచిందే జగన్
- విద్యుత్ భారాల ఘోరం వైసీపీ పాలనా వైఫల్యమే
- అప్పుడు నష్టాలను దాచి.. ఇప్పుడు నిందలేస్తున్నారు..
- మిగులు విద్యుత్ వ్యవస్థను భ్రష్టుపట్టించారు...
- అసమర్థ, అవినీతి పాప పంకిలమే.. ప్రస్తుత భారం
- జగన్ దద్దమ్మతనానికి.. రూ.1.29 లక్షల కోట్ల నష్టం
- దొంగే.. దొంగా దొంగా అంటూ రోడ్లపై ధర్నాలు

అసమర్థ విధానాలతో విద్యుత్ వ్యవస్థను నాశనం చేసిన జగనే.. సంస్కరణలతో వెలుగులు నింపిన ప్రభుత్వంపై ధర్నాలకు దిగడం -పైశాచిక పేచీకి పరాకాష్ఠ. విద్యుత్ చార్జీల పెంపు ప్రతిపాదన వైసీపీ హయాంలోనిదే. జగన్ జమానాలోనే విద్యుత్ చార్జీలను పెంచాలంటూ డిస్కంలు ఈఆర్సీని కోరాయి. అది దాచిపెట్టి.. వైసీపీలు రోడ్లెక్కడం సిగ్గుమాలిన రాజకీయం!



## మైనార్టీల అభివృద్ధే చంద్రన్న ధ్యేయం

- ఇచ్చిన మాట నిలబెట్టుకుంటున్న కూటమి
- రూ.26.16 కోట్ల పీఎం జనవికాశ్ నిధులు విడుదల
- ఏపీ బడ్జెట్‌లో 4,376 కోట్ల కేటాయింపు
- మైనార్టీలను విస్మరించిన మాజీ సీఎం జగన్
- అర్థాంతరంగా సంక్షేమ పథకాల రద్దు

4



## అడ్డగోలుగా ఛార్జీలు పెంచి ధర్నాల పేరిట డ్రామాలు

- ఉనికి కోసం జగన్ తాపత్రయం
- సొంత పార్టీనుంచే స్పందన లేదు
- జగన్‌పై మంత్రి గొట్టిపాటి ఫైర్

5



## వైసీపీవి దొంగ ఏడుపులు

స్త్రీ, శిశు సంక్షేమ మంత్రి సంధ్యారాణి

7

# నైపుణ్యం.. ఉపాధి

- యువత భవితపై మంత్రి లోకేష్ ప్రత్యేక దృష్టి
- ఉపాధి కల్పనే లక్ష్యంగా నైపుణ్యాభివృద్ధి
- ఐదేళ్లలో 20లక్షల ఉద్యోగాల సాధనకు ప్రణాళిక
- పారిశ్రామిక అవసరాల మేరకు నైపుణ్య శిక్షణ
- గ్రామీణ యువత ఉపాధికి సెంచూరియన్ వర్సిటీతో ఒప్పందం
- మంత్రి లోకేష్ చొరవతో స్కిల్ డెవలప్‌మెంట్ శిక్షణ వేగవంతం
- రానున్న ఆరునెలలకు రూట్‌మ్యాప్ సిద్ధం



ఐదేళ్లలో యువతకు 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తానన్న 'యువగళం' మాట నిలబెట్టుకునే ప్రణాళికకు పదును పెడుతున్నారు ఐటీ మంత్రి లోకేష్. టెక్ ఆధారిత పోటీ ప్రపంచంలో యువత ఉపాధి అవకాశాలకు నైపుణ్యాభివృద్ధి ఒక్కటే సరైన మార్గమని నమ్ముతున్న యువమంత్రి -అందుకు అనుగుణంగా అడుగులేస్తున్నారు. -దేశంలోనే తొలిసారిగా ఏపీలో చేపట్టిన స్కిల్ సెన్సెస్ ప్రొగ్రామ్ ఒకటైతే.. గ్రామీణ ప్రాంతాల్లో యువతకు స్వయం ఉపాధి ఆధారిత కార్యక్రమాలతో నైపుణ్యాలను పెంపొందించి.. ఉద్యోగావకాశాలు కల్పించేందుకు సెంచూరియన్ యూనివర్సిటీతో కుదుర్చుకున్న ఒప్పందం మరొకటి. ఇలా.. లోకేష్ అడుగులు లక్ష్యం దిశగా బలంగా పడుతున్నాయి.

4

## గల్ఫ్ బాధితురాలికి మంత్రి లోకేష్ అండ

2

6

## ఆలయ ట్రస్ట్ పేరిట.. వైసీపీ దందా

- విజయసాయి అనుచరుడి అకృత్యాలు
- ప్రజా వినతుల్లో పందిగొట్టూరు వాసుల ఫిర్యాదు



చైతన్యరథం

# మహాన్... మన్మోహన్

- మన్మోహన్ మరణం దేశానికి తీరని లోటు
- పార్థివదేహం వద్ద సీఎం చంద్రబాబు నివాళి
- తెదేపా కేంద్రమంత్రులు, ఎంపీల నివాళి

ఢిల్లీ (చైతన్య రథం): మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతితో దేశం గొప్ప ఆర్థిక సంస్కర్తను కోల్పోయిందని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. ఢిల్లీలో మన్మోహన్ పార్థివదేహానికి నివాళులర్పించిన అనంతరం చంద్రబాబు మీడియాతో మాట్లాడారు. ఆయన మరణం బాధాకరమన్నారు. ఆయన దేశానికి అవిశ్రాంతంగా సేవలందించారని కొనియాడారు. దూరదృష్టితో ఆర్థిక సంస్కరణలు తీసుకొచ్చారని.. అనేక పదవులను సమర్థంగా నిర్వహించారన్నారు. 'మన్మోహన్ మరణం బాధాకరం, దేశానికి తీరని నష్టం. ఎలాంటి ప్రతికూల పరిస్థితులెదురైనా.. ఒక వ్యక్తి అచెంచల విశ్వాసంతో ఎలా ముందుకు వెళ్లాలో మన్మోహన్ జీవితమే నిదర్శనం. కష్టపడి ఉన్నత చదువులు చదివి లెక్చరర్‌గా జీవిత ప్రయాణాన్ని మొదలుపెట్టిన మన్మోహన్.. ప్రొఫెసర్‌గా, అకడమిక్ అడ్వయిజర్‌గా, ఆర్బీఐ గవర్నర్‌గా, ప్రణాళికా సంఘం డిప్యూటీ చైర్మన్‌గా, యూజీసీ చైర్మన్‌గా ఎన్నో ఉన్నతమైన పదవులకు గౌరవం తెచ్చిన వ్యక్తిగా ప్రఖ్యాతి సాధించారు' అని చంద్రబాబు కొనియాడారు. దేశ ఆర్థిక మంత్రిగా ఎంతో దూరదృష్టితో ప్రగతిదాయక సంస్కరణలకు బాటలువేసిన మన్మోహన్.. దేశానికి దిశ, దశ నిర్దేశించి ప్రపంచపటంపై భారత్‌ను మేటి దేశంగా నిలిపిన ఖ్యాతి దక్కించుకున్నారంటూ నివాళి అర్పించారు.

భారత ప్రధానిగా దశాబ్దంపాటు సుదీర్ఘ సేవలందించిన మన్మోహన్.. ఎంప్లాయిమెంట్ జనరేషన్ కోసం తీసుకొచ్చిన నరేగా, రైట్ టు ఇన్ఫర్మేషన్, రైట్ టు ఎడ్యుకేషన్, ఆధార్ నమోదులాంటివి అత్యుత్తమ పాలసీలుగా చంద్రబాబు ప్రశంసించారు. అకడమీషియన్, పొలిటీషియన్, ఎకనామిస్ట్, బ్యూరోక్రాట్‌గా సమర్థంగా రాణించిన అనుభవజ్ఞుడి మరణం దేశానికి తీరని నష్టమేనన్నారు. మన్మోహన్ భౌతికంగా మనమధ్య లేకున్నా ఆయన ఐడియాలజీ, తీసుకొచ్చిన సంస్కరణలను దేశ పౌరులు ముందుకు తీసుకెళ్లడమే ఆయనకు మనమిచ్చే నిజమైన నివాళిగా చంద్రబాబు పేర్కొన్నారు. మన్మోహన్ పార్థివదేహానికి నివాళు లర్పించిన సీఎం చంద్రబాబు, ఆయన కుటుంబాన్ని కలుసుకుని ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. అలాగే, కేంద్ర మంత్రులు రామ్మోహన్ నాయుడు, పెమ్మసాని, తెదేపా ఎంపీలు కేశినేని చిన్ని, శబరి మాజీ ప్రధాని భౌతికకాయం వద్ద నివాళులర్పించారు.







## దేశాన్ని ఆర్థికంగా కొత్త పుంతలు తొక్కించిన నేత

- మన్మోహన్ సింగ్‌కి ఉప ముఖ్యమంత్రి పవన్ నివాళి

అమరావతి(చైతన్యరథం): మాజీ ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ దివంగతులయ్యారని తెలిసి దిగ్భ్రాంతికి లోనయ్యానని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సంతాపం వ్యక్తం చేశారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుణ్ణి ప్రార్థి స్తున్నానన్నారు. భారత దేశ ఆర్థిక వ్యవస్థలో విప్లవాత్మక సంస్కరణలకు ఆద్యులలో మన్మోహన్ సింగ్ ఒకరని కొనియాడారు. రిజర్వ్ బ్యాంక్ గవర్నర్‌గా, యూజీసీ చైర్మన్‌గా విశిష్ట సేవలందించిన మన్మోహన్ దేశ ఆర్థిక మంత్రిగా బాధ్యతలు చేపట్టిన తరువాత తీసుకొచ్చిన సంస్కరణల కారణంగా మన ఆర్థిక వ్యవస్థ కొత్త పుంతలు తొక్కిందన్నారు. దేశానికి ఆయన అందించిన సేవలు చిరస్మరణీయమైనవన్నారు. మన్మోహన్ సింగ్ కుటుంబానికి డిప్యూటీ సీఎం పవన్ ప్రగాఢ సానుభూతి తెలియచేశారు.



## ఆర్థిక సంస్కరణలకు ఆద్యుడు

- మన్మోహన్ మృతి దేశానికి తీరని లోటు
- టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా సంతాపం

అమరావతి (చైతన్యరథం): ఆర్థిక సంస్కరణలకు ఆధ్యుడు, భరత మాత గర్వించదగ్గ ముద్దుబిడ్డ, భారత దేశ మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతిపట్ల టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు విచారం వెలి బుచ్చారు. మన్మోహన్ సాహసోపేత నిర్ణయాలతో ఆర్థికరంగంలో దేశ గతినే మార్చేశారని ఘనంగా నివాలులర్పించారు. ఆర్థిక శాఖ మంత్రిగా, ఆర్థిక మంత్రిత్వ సలహా దారుడిగా ఆయన అమలు చేసిన సంస్కరణలు, తీసుకున్న నిర్ణయాలు పేదల ఆర్థిక స్థితిగతులను మెరుగుప రిచేందుకు తోడ్పడాయన్నారు. దేశ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసేందుకు ఆయన చేసిన కృషి ఎనలేనిదని కొనియడారు. అత్యున్నత విద్యావం తుదిగా ప్రారంభమైన ఆయన ప్రయాణం, చారిత్రాత్మక ఆర్థిక సంస్కరణల ద్వారా భారతదేశ ఆర్థిక పురోగతికి ప్రేరణనిచ్చిందనా న్నరు. ఆయన మృతి దేశానికి తీరని లోటు అన్నారు. మన్మోహన్ సింగ్ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.



## గల్ఫ్ బాధితురాలికి మంత్రి లోకేష్ అండ

- మస్కట్ లో చిక్కుకున్న కోనసీమ జిల్లా వాసి వాసంశెట్టి పద్మ
- రక్షించాలంటూ ఎక్స్ ద్వారా కన్నీటిపర్యంతం
- మంత్రి చొరవతో స్వదేశానికి రాక
- మంత్రి లోకేష్‌కు కుటుంబసభ్యుల కృతజ్ఞతలు

అమరావతి (చైతన్యరథం): కష్టాల్లో ఉన్నవారికి నేనున్నానంటూ భరోసా ఇస్తున్నారు విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్. సమస్య ఏదైనా సరే.. తన దృష్టికి వచ్చిన వెంటనే స్పందించి అండగా నిలుస్తున్నారు. ఈ క్రమంలోనే పొట్టకూటి కోసం మస్కట్‌కు వెళ్లి ఇబ్బందులు పడుతున్న వాసంశెట్టి పద్మ అనే మహిళ మంత్రి లోకేష్ చొరవతో స్వస్థలానికి చేరుకున్నారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా పోలెకుర్రు పంచాయతీ తూర్పుపేటకు చెందిన పద్మ బతుకుదెరువు కోసం మస్కట్‌కు వెళ్లారు. అక్కడకు వెళ్లిన తర్వాత పాస్‌పోర్ట్ పోగొట్టుకోవడంతో పాటు యజమాని పెట్టే ఇబ్బందులు తాళలేక అస్వస్థతకు గురయ్యారు. తనను రక్షించాలని ఎక్స్ ద్వారా మంత్రి నారా లోకేష్‌కు విజ్ఞప్తి చేస్తూ కన్నీటిపర్యంతమయ్యారు. వెంటనే స్పందించిన మంత్రి.. తన టీం ద్వారా వాసంశెట్టి పద్మను స్వదేశానికి రప్పించి కుటుంబ సభ్యుల వద్దకు చేర్చారు. సాయం కోరిన వెంటన స్పందించి అండగా నిలిచిన మంత్రి లోకేష్‌కు బాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.




## వైసీపీకి ఇంతియాజ్ అహ్మద్ రాజీనామా

అమరావతి (చైతన్యరథం): వైసీపీ అధినేత జగన్‌కు మరో ఝలక్ తగిలింది. ఆ పార్టీకి మరో నేత రాజీనామా చేశారు. మాజీ ఐఏఎస్ అధికారి, కర్నూలు వైసీపీ ఇన్చార్జి ఇంతియాజ్ అహ్మద్ శుక్రవారం వైసీపీకి గుడ్ బై చెప్పారు. పార్టీకి రాజీనామా చేస్తున్నట్టు ప్రకటించారు. ఇకపై రాజకీయాలకు దూరంగా ఉంటానని స్పష్టం చేశారు. కుటుంబ సభ్యులు, బంధుమిత్రుల సూచన మేరకే రాజీనామా చేశానని వెల్లడించారు. ఇక మీదట సామాజిక సేవా కార్యక్రమాల్లో పాల్గొంటానని ఇంతియాజ్ అహ్మద్ తెలిపారు. గత ఎన్నికల్లో కర్నూలు ఎమ్మెల్యే అభ్యర్థిగా వైసీపీ తరపున ఇంతియాజ్ అహ్మద్ పోటీ చేసి ఓటమిపాలయ్యారు.

2019లో వైసీపీ గెలిచాక ఇంతియాజ్ అహ్మద్ కృష్ణా జిల్లా కలెక్టర్‌గా పనిచేశారు. రిటైర్‌మెంట్ సమయం సమీపిస్తున్న తరుణంలో ఆయన స్వచ్ఛంద పదవీ విరమణ చేసి వైసీపీలో చేరారు. జగన్ ఆయనను పార్టీలోకి తీసుకోవడమే కాకుండా, కర్నూలు సిట్టింగ్ ఎమ్మెల్యేను సైతం కాదని టికెట్ కేటాయించారు. కానీ కర్నూలు అసెంబ్లీ నియోజకవర్గంలో టీడీపీ నుంచి టీజీ భరత్ విజయం సాధించారు. ఎన్నికల్లో ఓటమి తర్వాత ఇంతియాజ్ అహ్మద్ పార్టీ కార్యకలాపాల్లో పెద్దగా కనిపించింది లేదు.

# విద్యుత్‌పై వైసీపీ పైశాచిక పేచీ!

- నీతిమాలిన రాజకీయంతో కూటమిపై బురద
- అసమర్థ విధానాలతో గ్రిడ్ నడ్డి విరిచిందే జగన్
- విద్యుత్ భారాల ఘోరం వైసీపీ పాలనా వైఫల్యమే
- అప్పుడు నష్టాలను దాచారు.. ఇప్పుడు నిందలేస్తున్నారు..
- మిగులు విద్యుత్ వ్యవస్థను భ్రష్టుపట్టించారు...
- అసమర్థ, అవినీతి పాప పంకిలమే.. ప్రస్తుత భారాం
- జగన్ చేతగానితనం మూల్యం.. రూ.1,29 లక్షల కోట్లు
- దొంగే.. దొంగ దొంగా అంటూ రోడ్లపై ధర్నాలు

పేనుకు పెత్తనమిస్తే తలంతా గొరిగిందన్నది పాత సామెత. అసమర్థుడికి అవకాశమిస్తే.. రాష్ట్రాన్ని నాశనం చేశాడన్నది –వైసీపీకి వర్తించే సామెత. 'ఒక్క ఛాన్స్' అడిగిన వైఎస్ జగన్‌పట్ల రాష్ట్ర ప్రజలు చూపించిన కనికరానికి భారీగా మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుంది. తన తప్పులు కప్పిపుచ్చుకోవడానికి ప్రజా సంక్షేమ ప్రభుత్వంపై బురదజల్లుతుంటే భరించాల్సి వస్తుంది. అసమర్థ విధానాలతో అన్ని ప్రభుత్వ వ్యవస్థలను భ్రష్టుపట్టించినట్టే విద్యుత్ వ్యవస్థనూ సర్వనాశనం చేసిన జగనే.. విద్యుత్ సంస్కరణలతో రాష్ట్రంలో వెలుగులు నింపిన ప్రభుత్వంపై ధర్నాలకు దిగడం –వైసీపీ పైశాచిక పేచీలకు పరాకాష్ట. అక్కసుతో రోడ్లెక్కి కూటమి ప్రభుత్వంపై వైసీపీలు చేస్తోన్న అసత్య ఆరోపణలు చూస్తుంటే.. దొంగే దొంగ దొంగ అని అరుస్తున్నట్టే అనిపిస్తోంది. విద్యుత్ చార్జీల పెంపు ప్రతిపాదన జగన్‌రెడ్డి హయాంలోనిదే. వైసీపీ అధికారంలో ఉన్నప్పుడే చార్జీలను పెంచాలని డిస్కంలు ఈఆర్సీని కోరాయి. ప్రజలపై రూ.6,072.86 కోట్ల భారం మోపమంటూ 2023 చివరిలో ఈఆర్సీని ఆదేశించిందే నాటి జగన్ ప్రభుత్వం. అప్పటికే ఎన్నికల మూడ్ రాష్ట్రాన్ని ఆవరించడంతో.. ఆ సమయంలో విద్యుత్ ఛార్జీలు పెంచితే మొదటికే మోసం వస్తుందని, జనం కాండ్రించి ఉమ్ముతారని మళ్లీ జగన్ సర్కారే భయపడింది. ఎన్నికలలో గెలిచేస్తే –ఎంత భారంమోపినా జనాలే చచ్చినట్టు భరిస్తారని, ఒకవేళ ఓడితే వచ్చే ప్రభుత్వం ఇరకాటంలో పడుతుందన్న పైశాచిక ఆలోచనలకు పదును పెట్టిందే జగన్ సర్కారు. అలా, జగన్ జమానాలో వడ్డించాల్సిన చార్జీలను వాయిదా వేయడమే.. ఈనాడు ప్రజలపై పడుతున్న భారం. జగన్‌రెడ్డి హయాంలో తీసుకున్న అనాలోచిత నిర్ణయాల కారణంగానే నేడు ప్రజలపై విద్యుత్ సర్దుబాటు చార్జీలు పెనుభారమయ్యాయి. ఆనాటి కమిషన్ నిర్ణయం ఉద్దేశపూర్వకంగా ఆలస్యం చేసిన కారణం.. మొత్తం భారం కూటమి ప్రభుత్వంపై పడింది. ఈ వాస్తవాలను ధైర్యంగా ప్రజలముందు పెట్టలేని పైశాచిక వైసీపీలు.. విద్యుత్ ఛార్జీలను కూటమి ప్రభుత్వం భారీగా పెంచిందంటూ రోడ్లెక్కి గగ్గోలు పెట్టడం.. జగన్ అనుసరించే నీతిమాలిన రాజకీయాలకు నిదర్శనం. ఫేక్ ప్రచారాలతో కూటమి ఐక్యతను దెబ్బతీయడానికి ప్రయత్నించి ఎన్నికలలో బొక్కబోర్లాపడిన జగనాసురుడు.. ఇప్పుడు కూటమి ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టేందుకు పన్నుతున్న కుయుక్తుల విషయంలోనూ చావుదెబ్బ తినక తప్పదు. ఐదేళ్ల అసమర్థ పాలనలో 10సార్లు విద్యుత్ చార్జీలు పెంచిన వైసీపీకి.. విద్యుత్‌పై ధర్నా చేసే నైతిక హక్కు లేదు. విద్యుత్ భారాలు ప్రజలపై మోపమని ఆదేశాలిచ్చిన జగనాసురులే.. నేడు వాటిపై ధర్నాలు చేయడం కచ్చితంగా తుగ్లక్ చర్య. బాబాయ్ మెడపై గొడ్డలివేటు వేసి.. ఆయన విగ్రహం మెడలో పూలమాల మేసిన జగన్ కపటి రాజకీయం రాష్ట్ర ప్రజలకు తెలీంది కాదు. అదే కుతంత్రాన్ని కూటమి ప్రభుత్వంపై ప్రయోగించే ప్రయత్నంలో భాగమే –విద్యుత్ భారాలపై వైసీపీ చేస్తోన్న ధర్నాలు. అసమర్థ జగన్ జమానాలో విద్యుత్ వ్యవస్థకు ఏపాటి నష్టం వాటిల్లిందో.. వ్యవస్థ ఏవిధంగా కునారిల్లిపోయిందో ఇక్కడున్న పట్టికను చూసి అర్థం చేసుకోవచ్చు.

అసమర్థ జగన్‌రెడ్డి పాలన అంతమైనా దాని పర్యవసానాలు రాష్ట్ర ప్రజలను, కూటమి ప్రభుత్వాన్నీ వెంటాడుతూనే ఉన్నాయి. ఈ నేపథ్యంలో కూటమి ప్రభుత్వ సారథి సీఎం చంద్రబాబు విద్యుత్ కష్టాలను గట్టెక్కించే పనిలో నిమగ్నమయ్యారు. అసలు రాష్ట్రంలో 20 వేల మెగావాట్ల విద్యుత్ సామర్థ్యం గల విద్యుత్ ప్లాంట్లు చంద్రబాబు పాలనలో నిర్మించినవే. ఆ ఫలితాలతోనే రైతులకు ఉచిత విద్యుత్ ఇవ్వగలిగింది. అలాగే ఎస్సీ, ఎస్టీ, కొన్ని బీసీ కులవృత్తిదారులకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ఇచ్చింది. ఆక్వా రైతులకు రూ.1.50కే యూనిట్ విద్యుత్ ఇవ్వగలుగుతున్నామంటే అది చంద్రబాబు విజన్ వల్లే సాధ్యమైంది. వాస్తవాలను అధ్యయనం చేస్తే.. 2014లో చంద్రబాబు పాలన ప్రారంభమయ్యే సమయానికి విద్యుత్ లోటు 22.5 మిలియన్ యూనిట్లు. ఆ స్థితినుంచి విజనరీ చంద్రబాబు విద్యుత్ సంస్కరణలు చేపట్టి.. 2019నాటికి మిగులు విద్యుత్ స్థాయికి వ్యవస్థను బలోపేతం చేశారు. జగన్‌రెడ్డి గద్దెనెక్కే సమయానికి విద్యుత్ వ్యవస్థ మిగులులో ఉందన్నది గణాంకాలే చెప్తున్నాయి. మిగులు విద్యుత్‌తో పాలన ప్రారంభించి.. ఇతర రాష్ట్రాలకన్నా ఎక్కువ వనరులున్న రాష్ట్రాన్ని నేడు విద్యుత్‌ను పక్క రాష్ట్రాల నుంచి కొనుగోలుచేసే స్థాయికి తీసుకొచ్చిన ఘనత దక్కించుకున్నాడు జగన్ రెడ్డి. అందుకు అతని అవినీతి, కక్షసాధింపు విధానాలే కారణం. అంతేకాదు, గత వైసీపీ హయాంలో 9సార్లు విద్యుత్ చార్జీలు పెంచిన ప్రతిష్టనూ జగన్ మూటగట్టుకున్నాడు. ప్రజల నుంచి ఐదేళ్ళలో రూ.32000 కోట్లు ముక్కు పిండి వసూలు చేశారు. 10వసారి పెంచడానికి కూడా తానే అనుమతి తెచ్చుకున్న మాజీ సీఎం జగన్ రెడ్డి, ఆ భారాలపై ఇప్పుడు తానే ధర్నాలు చేయడం దెయ్యాలు వేదాలు వల్లించడమే. మొన్న రైతుల కోసం తగుదునమ్మా అని నిరసనకు దిగాడు జగన్‌రెడ్డి. జగన్ ఆందోళనలను పట్టించుకున్న ప్రజలే కరవయ్యారు. ఇప్పుడూ అదే పరిస్థితి. జగన్‌రెడ్డి పాలనలోనే మైలవరం సోలార్ ప్లాంట్లపై దాడిచేసి ధ్వంసం చేశారు. చట్టవిరుద్ధంగా పీపీఏలను రద్దు చేయడం వల్ల 7వేల మెగావాట్లు తక్కువ రేటుకు వచ్చే విద్యుదుత్పత్తిని కోల్పోవాల్సి వచ్చింది. అలాకాకుండా వారిని ప్రోత్సహించివుంటే వారి అనుభవంతో మరో 10 వేల మెగావాట్ల ప్లాంట్లను ఈపాటికి ఉత్పత్తిలోకి తెచ్చి ఉండేవారు. దీనివల్ల రాయలసీమ, ప్రకాశం జిల్లాల్లో యువతకు ఉద్యోగాలు రావడమే కాకుండా, రాష్ట్రం మిగులు విద్యుత్‌తో ఉండేది. ఇతర రాష్ట్రాలకు అమ్ముకొని లాభపడి ఉండేది ఆంధ్ర రాష్ట్రం. పోలవరం జలవిద్యుత్కేంద్రం 2021 నాటికి పూర్తి చేయకపోవడం వల్ల రూ.4,737 కోట్ల నష్టం వాటిల్లింది. ఇక, జెన్‌కో విద్యుత్ ప్లాంట్లలో విద్యుదుత్పత్తి తగ్గిపోవడానికి విజయసాయిరెడ్డి సరఫరా చేసిన నాసిరకం బొగ్గు కారణం. నాణ్యమైన బొగ్గు తగినంత నిల్వ పెట్టుకోనందుకు విద్యుదుత్పత్తి తగ్గింది. కాదు, ఉద్దేశపూర్వకంగా విద్యుదుత్పత్తిని తగ్గించి.. బయటి ప్రాంతాలనుంచి అధిక ధరకు విద్యుత్ కొనుగోలు చేసి కమిషన్లకు కక్కుర్తిపడిన నిస్సిగ్గు పాలన జగన్‌ది. విద్యుత్ సంస్థలపై రూ.49 వేల కోట్లకు పైగా అప్పు చేసినా ఒక్క కొత్త విద్యుత్ ప్లాంటునూ నిర్మించలేని అసమర్థుడు. నిర్మాణం పూర్తై విద్యుదుత్పత్తికి సిద్ధంగా ఉన్న కృష్ణపట్నం, వీటీపీఎస్‌లను సకాలంలో ప్రారంభించలేదు. కావాలని విద్యుత్ కొరతను సృష్టించారు. కమీషన్ల కోసం బహిరంగ మార్కెట్‌లో అధిక రేట్లకు విద్యుత్‌ను కొనుగోలు చేయడంవల్ల రూ.2700 కోట్లు నష్టం వాటిల్లింది. ట్రాన్స్‌ఫార్మర్లు, స్మార్ట్ మీటర్ల వంటి విద్యుత్ పరికరాలను కమీషన్లకు కక్కుర్తి పడి అధికరేట్లకు కొనుగోలు చేయడం వల్ల వేల కోట్ల రూపాయల నష్టం పెనుభారమైంది. కూకట్‌పల్లిలో హిందూజాలకు చెందిన పది ఎకరాల భూమిని జగన్ బినామీలు కొట్టేశారు. అందుకు బదులుగా విద్యుదుత్పత్తి చేయకపోయినా, ఈఆర్సీ వద్దన్నా రూ.1400 కోట్లు హిందూజాలకు ధారాదత్తం చేశారు. అధిక వడ్డీ రేట్లవల్ల రూ.10,892 కోట్లు నష్టం వచ్చింది. సెకి ఒప్పందంలో జగన్ రూ.1750 కోట్లు లంచాలు పుచ్చుకున్నారని అమెరికా కోర్టులో కేసు నమోదైంది. ఈ సెకి ఒప్పందం వల్ల విద్యుత్ సంస్థలకు ఏడాదికి రూ.3850 కోట్లు, మొత్తం 30 ఏళ్లకు లక్ష కోట్లు వినియోగదారులపై భారం పడుతోంది. ఇలా జగనే విద్యుత్ భారాలకు కారణమై.. జగనే రోడ్లెక్కి ధర్నాలు చేయడం ప్రజలను మోసగించడమే. జగన్ రెడ్డి పాలనలో కేవలం విద్యుత్ రంగానికే రూ.1,29,000 కోట్ల మేర నష్టాలు వాటిల్లాయన్నది ఇక్కడి పట్టిక చెప్పకనే చెబుతుంది. పాపాలన్నీ జగన్ అండ్ కో చేసి కూటమి ప్రభుత్వంపై విషం కక్కడం వైసీపీ పైశాచిక రాజకీయమే. ఈ పాపం నువ్వు చేసిందే జగన్‌రెడ్డీ. నువ్వు దోచుకోవటానికి విద్యుత్‌ను అధిక రేటుకి కొనుగోలు చేసి ఆ భారాన్ని ప్రజల మీద వేశావ్. ఇప్పుడు నువ్వే నంగనాచిలా నిరసనలంటూ మొసలి కన్నీరు కారుస్తున్నావ్. ముఖ్యమంత్రి చంద్రబాబు ఇచ్చిన మాట ప్రకారం విద్యుత్ చార్జీలు పెంచాలని కొత్తగా ప్రతిపాదిన చేసిందే లేదు. అదీ –రాష్ట్ర ప్రజల సంక్షేమంపట్ల, విద్యుత్ వ్యవస్థపట్ల ఆయనకున్న కమిట్‌మెంట్!

| నెం. | జగన్ అవినీతి, అసమర్థతలతో జరిగిన నష్టం | మొత్తం(రూ. కోట్లలో) |
|---|---|---|
| 1. | వినియోగదారులపై ఛార్జీల భారం | 32,166 |
| 2. | విద్యుత్ సంస్థలపై పెరిగిన అప్పులు | 49,596 |
| 3. | వీటీపీఎస్, కృష్ణపట్నం థర్మల్ ప్లాంట్ల ఏర్పాటులో జాప్యంతో నష్టం | 12,818 |
| 4. | పోలవరం హైడ్రో ఎలక్ట్రిక్ ప్రాజెక్టు జాప్యంతో నష్టం | 4,737 |
| 5. | స్వల్పకాలిక విద్యుత్ కొనుగోళ్లతో నష్టం | 2,691 |
| 6. | ఏడాదికి 7000 మెగావాట్ల సోలార్ పవర్ (సెకి) నష్టం | 3,850 |
| 7. | అప్పులపై వడ్డీ భారం | 10,892 |
| 8. | ఏపీ డిస్కంలు, ఏపీపీడీసీఎల్ నిర్వహణా వైఫల్యాలతో నష్టం | 9,618 |
| 9. | జెన్ కో ప్లాంట్లలో విద్యుత్ ఉత్పత్తి తగ్గించడం వల్ల నష్టం | 3,135 |
| | మొత్తం | రూ.1,29,503 కోట్లు |

ఆధారం : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ శ్వేతపత్రం

- సాయి కల్యాణ్,
అనలిస్టు.

## విద్యుత్ భారం.. జగన్ పాపం!!

అమరావతి (చైతన్య రథం): ఈఆర్సీ తాజాగా చేసిన విద్యుత్ ఛార్జీల ప్రతిపాదన జగన్ పాపం. వైసీపీ వారసత్వంగా ఇచ్చిన భారం. ఈ సర్దుబాటు చార్జీల అగత్యం కచ్చితంగా జగన్ దరిద్రపు పాలనదే. 2022-23లో విద్యుత్ కొనుగోలు భారాన్ని, ఇప్పుడు విద్యుత్ చార్జీలు పెంచేలా ఈఆర్సీ ప్రతిపాదించింది. ఈ ప్రక్రియ మొత్తం జరిగింది జగన్ రెడ్డి జమానాలోనే. 2022-23 ఆర్థిక సంవత్సరానికి ప్రతిపాదిత ఎఫ్‌పీపీసీఏ ఆధారంగా యూనిట్‌కు అదనంగా రూ.1.27 చార్జీ విధించాలని డిస్కమ్‌లు ఆ రోజే అడిగాయి. ఎఫ్‌పీపీసీఏ ద్వారా విద్యుత్ కొనుగోలు ఖర్చులను తగ్గించేందుకు నాడు నిర్ణయం తీసుకున్నారు. ఈ ప్రతిపాదనకు ఏపీఈఆర్‌సీ 2023లోనే సమీక్ష అనంతరం ఆమోదం తెలిపింది. ప్రజలపై రూ.6,072.86 కోట్ల భారం మోపండని 2023 చివరిలో ఈఆర్సీకి చెప్పింది నాటి జగన్ సర్కారు. ఎన్నికల ఏడాదిలో విద్యుత్ మోత మోగిస్తే.. ప్రజలు తరిమితరిమి కొడతారన్న భయమూ సర్కారును వెంటాడింది. (మొన్నటి ఎన్నికలలో రాష్ట్ర ప్రజల తరిమి తరిమే కొట్టారు. అది వేరే విషయం). అలా ఆ టైంలో వడ్డించాల్సిన చార్జీలను వాయిదా వేశాడు నాటి జగన్‌రెడ్డి. అతని హయాంలో తీసుకున్న అనాలోచిత నిర్ణయాలతోనే నేడు ప్రజలపై విద్యుత్ సర్దుబాటు చార్జీల భారం పడుతోంది. కమిషన్ నిర్ణయం ఆలస్యం కారణంగా ఆ మొత్తం భారం కూటమి మోయాల్సిన పరిస్థితి వచ్చింది!

జగన్ మోహన్ రెడ్డి అక్రమ విద్యుత్ కొనుగోళ్లు చేసి, పీపీఏల రద్దుచేసి, అధిక ధరకు కరెంటు కొని, ఆ భారం మొత్తం డిస్కంల మీద వేసాడు. డిస్కంలు ఆ భారం ప్రజల మీద వేయమని ఈఆర్సీకి ప్రతిపాదించాయి. ఈఆర్సీ అంటే ఇది ఒక రెగ్యులేటరీ కమిషన్. ప్రభుత్వంతో సంబంధం ఉండని స్వతంత్ర వ్యవస్థ. దీనికి చైర్మెన్‌గా నాగార్జునరెడ్డిని జగన్ పెట్టాడు. ఎన్నికల సమయంలో జగన్ నిర్ణయం వైసీపీ విజయానికి ఇబ్బంది అవుతుందని అప్పుడు పెంచకుండా, చంద్రబాబు వచ్చాక పెంచి రిటైరయ్యారు. ఈఆర్సీ ఫైనల్ డెసిషన్ ఇచ్చేస్తే ప్రభుత్వం చేయగలిగేదేమీ ఉండదు. ఆభారం ప్రభుత్వం మీద వేసుకోవటమే. ఇప్పుడున్న పరిస్థితిలో రూ.7 వేల కోట్ల భారం ప్రభుత్వం మోయగలదా..?

నిజానికి –జగన్ మోపిన భారం 15 నెలలే ఉంటుంది. ఇప్పటికే ఎఫ్‌పీపీసీఏ ఛార్జెస్ అంటూ గత ఏడాది, రెండేళ్ళ కాలంగా జగన్ భారం మోపుతున్నాడు. ఇవి కూడా వచ్చే ఆరునుంచి 12 నెలల్లో అయిపోతాయి. ఇప్పుడు జగన్ వేసిన కొత్త భారం 15 నెలలు. మొత్తంగా ఒక ఏడాదిలో, ఈ చార్జీల భారం తగ్గుతుంది. ఇచ్చిన మాటకు కట్టుబడే ముఖ్యమంత్రి చంద్రబాబు.. కొత్తగా విద్యుత్ భారం మోపే అవకాశమే లేదు. అప్పటికి కరెంటు బిల్లు 20శాతం వరకు తగ్గే అవకాశం లేకపోలేదు.

తాను చేసిన తప్పుల మీద తానే రోడ్డెక్కిన జగన్.. ఎప్పుడో ప్రజా విశ్వాసాన్ని కోల్పోయాడు. అందుకే.. వైసీపీ విద్యుత్ ఛార్జీల ధర్నాకు ఫేక్ బ్యాచ్‌లను తెచ్చుకోవాల్సిన దుస్థితి పట్టింది. జగన్ చేస్తున్న ధర్నా ఎలా ఉందంటే, బాబాయ్‌ని తానే లేపించేసి.. విగ్రహానికి దండ వేసినట్టుంది. తానే అధిక ధరకు విద్యుత్ కొని, తానే ఆ భారం ప్రజలపై వేసి, ఇప్పుడు తాను పెంచిన చార్జీలు తగ్గించమని, చంద్రబాబు ప్రభుత్వంపై ధర్నా చేస్తున్నాడు. ఇలాంటి వాళ్లనే తుగ్లక్ అనేది! ఈ చర్యలనే తుగ్లక్ చర్యలనేది!!

చైతన్యరథం

# నైపుణ్యం.. ఉపాధి!

## యువత భవితపై మంత్రి లోకేష్ ప్రత్యేక దృష్టి

- ఉపాధి కల్పనే లక్ష్యంగా నైపుణ్యాభివృద్ధి
- ఐదేళ్లలో 20లక్షల ఉద్యోగాలు సాధించేందుకు ప్రణాళికలు
- పారిశ్రామిక అవసరాల మేరకు నైపుణ్య శిక్షణ కార్యక్రమాలు
- గ్రామీణ యువత ఉపాధి కోసం సెంచూరియన్ వర్సిటీతో ఒప్పందం
- మంత్రి లోకేష్ చొరవతో స్కిల్ డెవలప్‌మెంట్ శిక్షణ వేగవంతం
- రానున్న ఆరునెలలకు రూట్‌మ్యాప్ సిద్ధం



అమరావతి (చైతన్యరథం): సాంకేతికంగా వస్తున్న మార్పులకు అనుగుణంగా యువతలో నైపుణ్యాభివృద్ధి ద్వారానే ఉపాధి అవకాశాలు సాధ్యమని గుర్తించిన రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్...ఇందుకోసం గత ఆరునెలలుగా చిత్తశుద్ధితో పనిచేస్తున్నారు. ఐదేళ్లలో యువతకు 20లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని యువగళం పాదయాత్రలో ఇచ్చిన హామీ అమలుకు ఉపాధి కల్పన సబ్‌కమిటీ చైర్మన్‌గా శాయశక్తులా కృషిచేస్తున్నారు. విద్యతోపాటు యువతలో నైపుణ్యాలను పెంపొందించడం ద్వారా ఉపాధి అవకాశాలు కల్పించేలా చర్యలు చేపట్టి, దేశంలోనే తొలిసారిగా స్కిల్ సెన్సస్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. గ్రామీణ ప్రాంతాల్లో యువతకు స్వయం ఉపాధి ఆధారిత కార్యక్రమాలతో నైపుణ్యాలను పెంపొందించి తద్వారా ఉద్యోగావకాశాలు కల్పించేందుకు ఇటీవల సెంచూరియన్ యూనివర్సిటీతో ఒప్పందం కుదుర్చుకున్నారు. దీనిద్వారా దుస్తుల తయారీ, ఆటో విడిభాగాలు, డ్రాగన్ ఫ్రూట్ సాగు, స్మార్ట్ వ్యవసాయం, డ్రోన్ టెక్నాలజీ వంటి రంగాల్లో ఎంటర్‌ప్రైజ్ క్లస్టర్లను ఏర్పాటుచేసి ఆయా రంగాల్లో వృత్తి నైపుణ్య శిక్షణ ఇవ్వనున్నారు. అంతర్జాతీయంగా డిమాండ్ ఉన్న కోర్సుల్లో యువతకు సీడాప్ ద్వారా నైపుణ్య శిక్షణ ఇప్పించి, విదేశాల్లో సైతం ఉద్యోగాలు కల్పించేలా ఇటీవల 2కామ్స్ సంస్థతో ఒప్పందం కుదుర్చు కున్నారు. కేంద్ర గ్రామీణాభివృద్ధి మంత్రిత్వశాఖ సహకారంతో సీడాప్ ద్వారా అమలుచేస్తున్న దీన్ దయాళ్ ఉపాధ్యాయ గ్రామీణ్ కౌశల్య యోజన (డిడియుజికెవై) లక్ష్యానికి అనుగుణంగా ఎంప్లాయ్‌మెంట్ ఓరియంటెడ్ స్కిల్ డెవలప్‌మెంట్ ట్రైనింగ్, వీసా సపోర్టు కార్యక్రమాలను అమలు చేస్తున్నారు. రాష్ట్రంలోని వివిధ వృత్తివిద్య కళాశాలల్లో విద్యాభ్యాసం పూర్తిచేసి బయటకువెళ్లే ఏ ఒక్క విద్యార్థి నిరుద్యోగిగా ఉండరాదన్న సంకల్పంతో ప్రణాళికాబద్ధంగా మంత్రి లోకేష్ ముందుకు సాగుతున్నారు.

### స్కిల్ సెన్సస్ కార్యక్రమానికి శ్రీకారం

రాష్ట్రానికి పెద్దఎత్తున తరలిస్తున్న పరిశ్రమల అవసరాలను గుర్తించి అందుకు తగ్గట్టుగా యువతలో నైపుణ్యాన్ని పెంపొందించేందుకు దేశంలోనే తొలిసారిగా స్కిల్ సెన్సస్ కార్యక్రమానికి మంత్రి లోకేష్ శ్రీకారం చుట్టారు. ఇందులో భాగంగా తొలివిడతగా మంగళగిరి అసెంబ్లీ నియోజకవర్గం, తుళ్లూరు మండలాల్లోని 1.12 లక్షల గృహాలు, 2.77 లక్షల మంది నివాసితులకు సంబంధించిన నైపుణ్యగణన పూర్తయింది. త్వరలో రాష్ట్రవ్యాప్తంగా స్కిల్ సెన్సస్ ప్రారంభించి, ఆరునెలల్లో పూర్తిచేసేలా ఏర్పాట్లు చేశారు. డిడియుజికెవై పథకం కింద 6,035 మంది అభ్యర్థులకు వృత్తిశిక్షణ కార్యక్రమాలు నిర్వహించారు. ఏరోస్పేస్, ఆటోమోటివ్, షిప్ బిల్డింగ్‌పై దృష్టి సారించి, 63 ఇంజినీరింగ్ కళాశాలల్లోని 2,506 మంది అభ్యర్థులకు హై-ఎండ్ డస్సాల్ట్ సిస్టమ్స్ ల్యాబ్‌ల్లో శిక్షణ ఇప్పించారు. వాద్వాని ఫౌండేషన్, నాస్కామ్ వంటి సంస్థల సహకారంతో 483 డిగ్రీ కాలేజీలలో టెక్నికల్, ఎంప్లాయబిలిటీ, సాఫ్ట్ స్కిల్స్‌లో 27,928 మంది అభ్యర్థులకు శిక్షణ ఇచ్చారు. ప్రధానమంత్రి విశ్వకర్మ పథకం కింద, 35,489 మంది సాంప్రదాయ కళాకారులకు వారి సంప్రదాయ ఉత్పత్తులు, సేవలను మెరుగుపర్చేలా శిక్షణ ఇచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా 200 స్కిల్ హబ్‌లు ఏర్పాటు చేసి, 7,141 మంది అభ్యర్థులకు శిక్షణ అందించారు. సీఎం స్కిల్ ఎక్సలెన్స్ సెంటర్లలో సేల్స్‌ఫోర్స్, ఐబీఎం, ఒరాకిల్ వంటి సంస్థల సహకారంతో పరిశ్రమ గుర్తింపు పొందిన సర్టిఫికేషన్ కోర్సుల్లో 47,279 మంది అభ్యర్థులకు శిక్షణ ఇచ్చారు. రాష్ట్రంలో పార్లమెంటు నియోజకవర్గానికి ఒకటి ఉండేలా 25 నైపుణ్య కళాశాలలు ఏర్పాటు చేసి, 1,268 మంది అభ్యర్థులకు శిక్షణ ఇచ్చారు. అసెంబ్లీ నియోజకవర్గ స్థాయిలో జాబ్ మేళాలు నిర్వహించగా, 27,948 మంది అభ్యర్థులకు ఉద్యోగాలు లభించాయి. రాష్ట్రంలోని 1,10,587 మంది పాలిటెక్నిక్ విద్యార్థులు (95%), 16,641 మంది ఐటీఐ విద్యార్థుల (83%)కు ౘూూూ= ×ణ లు ఇచ్చారు. స్టేట్ బోర్డు ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ అండ్ ట్రైనింగ్ (ఎస్‌బీటీఈటీ) పరిధిలోని పాలిటెక్నిక్ విద్యార్థుల కోసం 54 పాఠ్యపుస్తకాలు, 37 ల్యాబ్ మాన్యువళ్లను ప్రచురించారు. పాలిటెక్నిక్ విద్యార్థుల కోసం 32 యాడ్-ఆన్ స్కిల్ కోర్సులను అభివృద్ధి చేశారు.

### రాబోయే ఆరు నెలలకు రూట్ మ్యాప్

స్కిల్ డెవలప్‌మెంట్ శాఖలో రాబోయే ఆరునెలల్లో చేపట్టాల్సిన కార్యక్రమాలపై మంత్రి లోకేష్ రూట్ మ్యాప్ ఇచ్చారు. నిర్దేశించిన లక్ష్యాన్ని చేరుకునేలా శాఖాధిపతులు, సిబ్బంది కృషిచేయాలని ఆదేశించారు. రాష్ట్రంలోని పాలిటెక్నిక్, ఐటీఐ విద్యార్థులందరికీ (100%)ౘూూూ= ×ణలు ఇవ్వాలి. రాష్ట్రవ్యాప్తంగా స్కిల్ సెన్సస్ కార్యక్రమాన్ని సమర్థవంతంగా చేపట్టాలి. పరిశ్రమ భాగస్వామ్యంతో 200 స్కిల్ హబ్‌ల్లో 20,000 మంది అభ్యర్థులకు, 37 స్కిల్ కాలేజీల్లో 2,000 మంది అభ్యర్థులకు, స్కిల్ స్పోక్స్‌లో 2,000 మంది అభ్యర్థులకు శిక్షణ ఇవ్వాలి. ఏపీ బిల్డింగ్, ఇతర నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు నుండి సూరజ కేంద్రాల్లో 2,500 మంది కార్మికులకు శిక్షణ ఇవ్వాలి. పవర్ గ్రిడ్-సీఎస్ఆర్ ద్వారా 150 మందికి, నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సోలార్ ఎనర్జీ- సీఎస్ఆర్ కాంపోనెంట్ కింద 30 మందికి సూరజ కేంద్రాల్లో శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలి. డిడియుజికెవై నైపుణ్యాభివృద్ధి ద్వారా 26,000 మంది అభ్యర్థులకు ఉపాధి కల్పించాలి. ఇంజినీరింగ్ కళాశాలల నుండి 20,000 మంది విద్యార్థులకు సీఎం ఎక్సలెన్స్ సెంటర్‌ల ద్వారా, 25,000-డిగ్రీ విద్యార్థులకు ఎంప్లాయబిలిటీ స్కిల్ సెంటర్లలో, 10,000 మంది విద్యార్థులకు డసాల్ట్ సెంటర్లలో (జూణ) శిక్షణ ఇవ్వాలి. స్కిల్ ఇంటర్నేషనల్ ప్రోగ్రామ్ కింద నర్సింగ్, కన్‌స్ట్రక్షన్, ఆటోమొబైల్ వంటి రంగాల్లో అభ్యర్థులను రిక్రూట్ చేయడానికి అవసరమైన శిక్షణా కార్యక్రమాలను సీడాప్ ద్వారా పూర్తిచేయాలి. ఇండో-యూరో సింక్రొనైజేషన్, 2కామ్స్ కన్సల్టింగ్ ప్రైవేట్ లిమిటెడ్ ద్వారా జర్మనీలో నర్సు పోస్టుల కోసం విదేశీ నియామకాలను సులభతరం చేయాలి. ప్రధానమంత్రి విశ్వకర్మ పథకం కింద కళాకారులకు శిక్షణ, నల్‌జల్ మిత్ర పథకం కింద అభ్యర్థులకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలి. డీఈటీ, ఏపీఎస్ఎస్‌డీసీ ద్వారా పరిశ్రమ ఆన్‌బోర్డింగ్, కమ్యూనిటీ అవగాహన కోసం పీఎం ఇంటర్న్‌షిప్ అవగాహన ప్రచారాలను ప్రారంభించాలి. రాష్ట్ర వ్యాప్తంగా జాబ్ మేళాలను నిర్వహించి, నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలి. ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలల్లో ప్రయోగశాలలను ఆధునీకరించి, అప్‌గ్రేడ్ చేయాలి. ఐటీఐల్లో పరిశ్రమల ప్రయోగశాలలను ఏర్పాటు చేయాలి. డిప్లొమా విద్యార్థుల కోసం ఎస్‌బీటీఈటీ ద్వారా 6 శాఖలకు 5వ సెమిస్టర్ పాఠ్యపుస్తకాలు, ల్యాబ్-మాన్యువల్‌లను సకాలంలో ముద్రించి, అందించాలని సూచించారు. మంత్రి లోకేష్ చొరవతో గత ఆరునెలలుగా రాష్ట్రంలో నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు వేగం పుంజుకున్నాయి.

---

- ఇచ్చిన మాట నిలబెట్టుకుంటున్న కూటమి
- రూ.26.13 కోట్ల పీఎం జనవికాస్ నిధులు విడుదల
- ఏపీ బడ్జెట్‌లో రూ.4,376 కోట్లు కేటాయింపు
- మైనార్టీలను విస్మరించిన మాజీ సీఎం
- అర్థాంతరంగా సంక్షేమపథకాల రద్దు
- హజ్‌హౌస్‌లకు నిధులు కేటాయింపు నిల్
- వక్ఫ్ భూములు కబ్జాపై పట్టించుకోని జగన్

# మైనార్టీల అభివృద్ధే చంద్రన్న ధ్యేయం

అమరావతి, (చైతన్యరథం): కేంద్ర ప్రభుత్వ భాగస్వామ్యంతో ప్రధానమంత్రి జనవికాస్ కార్యక్రమం కింద మైనార్టీల సంక్షేమం,విద్య,నైపుణ్యం, మౌలిక వసతుల కల్పనకు సంబంధించి ఏపీ మైనార్టీ సంక్షేమ శాఖ రూ.26.13 కోట్ల నిధులు విడుదల చేసింది. ఈ నిధులతో ఏపీలో మైనార్టీల సంక్షేమం కోసం జూనియర్ కళాశాలలు, ఐటీఐ కళాశాలలు, పాలిటెక్నిక్, మైనార్టీ సంక్షేమ భవనాలను నిర్మించనున్నారు. గత వైసీపీ ప్రభుత్వం మైనార్టీలను పూర్తిగా విస్మరించింది.వారికి ఇవ్వాల్సిన పథకాలను కూడా రద్దుచేసింది.ఇవన్నీ అమలు చేయాల్సిన జగన్ మొద్దు నిద్ర పోయాడు. నంగనాచి మాటలతో మాయ చేసి, మైనార్టీల ఓట్లు దండుకొని అధికారంలోకి వచ్చాక వారిని పట్టించుకోలేదు. వారి ఆస్తులు కబ్జాకు గురవుతున్నా జగన్‌రెడ్డి కళ్ళున్న కబోదిలా వ్యవహరించాడు. మైనార్టీలకు చెందాల్సిన హక్కులను కాలరాశాడు.హజ్ హౌస్ నిర్మాణం, ఇస్లామిక్ బ్యాంక్ ఏర్పాటు, హజ్ యాత్రికులకు సబ్సిడీ సక్రమంగా అమలు చేయలేదు. ఇమామ్, మౌజంలకు, మసీద్, మదర్సాలకు ఇవ్వాల్సిన నిధులు మంజూరు చేయకుండా కాలయాపన చేశాడు. మైనార్టీలకు అందాల్సిన అనేక పథకాలను రద్దు చేశాడు. బడ్జెట్‌లో అరకొర నిధులు కేటాయించి మైనార్టీ సబ్‌ప్లాన్ నిధులు దారి మళ్లించాడు. అన్ని రంగాల్లో మైనార్టీలకు ద్రోహం చేసి వారి అభివృద్ధిని అడ్డుకున్నాడు.

### గత ఐదేళ్లు మైనార్టీలకు జగన్ చేసిన మోసం

అధికారంలోకి వచ్చాక వక్ఫ్ ఆస్తులను పరిరక్షిస్తామని హామీ ఇచ్చిన జగన్ అన్యాక్రాంతం అవుతున్నా పట్టించుకోలేదు. రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 60 వేల ఎకరాలకు సంబంధించిన వక్ఫ్ భూముల్లో 32 వేల ఎకరాలు కబ్జాకుగురయ్యాయి.అయినా జగన్ మాత్రం ఐదేళ్లు వాటి గురించి పట్టించుకున్న పాపాన పోలేదు. పెళ్లి కానుకలను లక్షకు పెంచుతామని ప్రకటించి రెండేళ్లల్లో ఒక్కటంటే ఒక్కరికి కూడా దుల్హన్ పథకం ఇవ్వలేదు. హజ్ యాత్రకు ఆర్థికసాయం చేస్తామని ప్రకటించి అధికారంలోకి వచ్చాకపూర్తిగా నిలిపేశారు. టీడీపీ ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా మసీదులు,శ్మశానాలకుకు భారీగా నిధులు కేటాయించింది. అయితే వైసీపీ ప్రభుత్వం షాదీఖానాలకు రూ.10కోట్లు కేటాయించి చేతులు దులుపుకుంది. కానీ ఖర్చు చేయలేదు.విజయవాడలో ఏపీ స్టేట్‌హజ్ హౌస్‌నిర్మాణానికి రూ.23కోట్ల రూపాయలు మంజూరయ్యాయి.కడపలో రూ.13కోట్ల రూపాయిలతో ఏపీ స్టేట్ హజ్ హౌస్ నిర్మాణం జరుగుతోంది.ఈరెండింటి నిర్మాణాలకు నిధులు కేటాయించకుండా వాటిని జగన్ గత ఐదేళ్లునిర్వీర్యం చేశాడు.

### ఇమామ్, మౌజన్లకు గౌరవ వేతనం... ఏప్రిల్ నెల నుంచి పరిగణనలోకి

రాష్ట్రంలోని 5 వేల ఆదాయంలేని మసీదుల ఇమామ్‌లు, మౌజన్లకు ప్రభుత్వం శుభవార్త చెప్పింది. ఇమామ్‌ల గౌరవ వేతనాన్ని రూ.10వేలు, మౌజన్ల గౌరవ వేతనాన్ని రూ.5 వేల చొప్పున కొనసాగించాలని నిర్ణయించింది. ఈ మేరకు మైనార్టీ సంక్షేమ శాఖ కార్యదర్శి హర్షవర్ధన్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ ఏడాది ఏప్రిల్ నుంచి ఈ గౌరవ వేతనం వర్తిస్తుందని, ఇందుకోసం ప్రభుత్వం ఏటా రూ.90 కోట్లు వెచ్చిస్తుందని రాష్ట్ర మైనార్టీ సంక్షేమశాఖ మంత్రి ఎన్ఎండీ ఫరూక్ ఒక ప్రకటనలో తెలిపారు. కూటమి ప్రభుత్వం మైనార్టీ సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్నారు. మైనారిటీల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం 2024-25 బడ్జెట్లో రూ. 4,376 కోట్లు కేటాయించింది. మైనారిటీ యువత జీవనోపాధి కల్పన, స్వయం ఉపాధి రుణాలు మంజూరు చేసేందుకు మైనారిటీ ఆర్థిక సహకార సంస్థకు రూ. 173 కోట్లు ప్రతిపాదించింది. ప్రధానమంత్రి జన్‌వికాస్ కార్యక్రమానికి రూ.208 కోట్లు ఇవ్వనుంది. మైనారిటీ ఆర్థిక సంస్థకు రూ.173 కోట్లు, ఉర్దూ అకాడమీకి రూ.5.3 కోట్లు కేటాయించింది. ఉర్దూ ఘర్ కమ్ షాదీఖానాల నిర్మాణం పనులు వెంటనే చేపట్టాలని మంత్రి ఆదేశించారు. షాదీ ఖానాలు, కమ్యూనిటీ హాళ్ల నిర్మాణానికి రూ.2.90 కోట్లు నిధులు ఇప్పటికే ప్రభుత్వం విడుదల చేసింది.

## అడ్డగోలుగా విద్యుత్ ఛార్జీలు పెంచి..

# ధర్నాల పేరుతో డ్రామాలు

- జగన్‌పై మంత్రి గొట్టిపాటి ఫైర్
- వైసీపీ నిరసనలకు ప్రజల్లోనే కాదు... సొంత పార్టీలోనూ స్పందన లేదు
- ఉనికి కోసమే వైసీపీ తాపత్రయం
- కూటమి ప్రభుత్వం విద్యుత్ ఛార్జీలు పెంచే ప్రసక్తే లేదు
- జగన్ విధ్వంసం చేసిన విద్యుత్ శాఖను సీఎం చంద్రబాబు గాడిన పెడుతున్నారు

అమరావతి (చైతన్యరథం): కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఇంత వరకూ విద్యుత్ చార్జీలను పెంచనేలేదని, జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలో ఉన్నప్పుడు చేసిన చేసిన పాపాల కారణంగానే విద్యుత్ పై సర్దుబాటు చార్జీలు విధించాల్సి వచ్చిందని విద్యుత్‌శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ స్పష్టం చేశారు. 22.5 మిలియన్ యూనిట్ల కొరత ఉన్న రాష్ట్రాన్ని నాటి టీడీపీ ప్రభుత్వం 2019 నాటికి మిగులు విద్యుత్ రాష్ట్రంగా తీర్చిదిద్ది వైసీపీ ప్రభుత్వానికి అప్పగించింద న్నారు. 2014 నుంచి 2019 వరకు కూడా తెలుగుదేశం ప్రభుత్వం ఒక్క రూపాయి కూడా కరెంట్ చార్జీలు పెంచలేదని గుర్తు చేశారు. ఈ మేరకు శుక్రవారం ఓ ప్రకటన విడుదల చేశారు. కానీ 2019 నుంచి 2024 వరకు అధికారంలో ఉన్న జగన్‌రెడ్డి ప్రజలపై రూ.35వేలకోట్ల విద్యుత్ భారాన్ని మోపడమే కాకుండా, విద్యుత్‌శాఖకు రూ.1.20 లక్షల కోట్ల నష్టాన్ని తెచ్చిపెట్టారన్నారు.డిస్కంల ద్వారా ప్రజలపై భారం వేయాలంటూ జగన్ అధికారంలో ఉన్నప్పుడు గుట్టుచప్పుడు కాకుండా విద్యుత్ రెగ్యులేటరీ కమిషన్ (ఈఆర్సీ)కు ప్రతిపాదనలు పంపారన్నారు. సాధా రణంగా ఈఆర్సీకి పంపిన 90 రోజుల్లోపు ట్రూ అప్ చార్జీలు ఆమోదం పొందాలని... కానీ ఎన్నికల ఫలి తాలు వచ్చేవరకు కూడా ట్రూ అప్ చార్జీలను వాయి దా వేస్తూ వచ్చారన్నారు. కూటమి ప్రభుత్వం అధికా రంలోకి వచ్చిన తరువాత ఈఆర్సీ నుంచి ఆమోదం పొందిన ట్రూ అప్ చార్జీలు నేడు ప్రజలపై భారంగా పడుతున్నాయని మంత్రి గొట్టిపాటి వివరించారు.

### ఒక్క మెగావాట్ కూడా ఉత్పత్తి చేయలేదు

ప్రతీ ఏటా విద్యుత్ వినియోగం సగటున 6 శాతం పెరుగుతుందని, పెరుగుతున్న డిమాండ్‌కు తగ్గట్లు ఉత్పత్తిని కూడా పెంచాల్సి ఉంటుందని వివరించారు. దీన్ని దృష్టిలో పెట్టుకుని తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడే వీటీపీఎస్, కృష్ణపట్నం జెన్కో ప్లాంట్ల సామర్థ్యాన్ని విస్తరించిందన్నారు. కానీ జగన్ మోహన్ రెడ్డి వాటిని పూర్తి చేయలేకపోయారన్నారు. జగన్ మోహన్ రెడ్డి ఐదేళ్ల కాలంలో కొత్తగా కనీసం ఒక్క మెగావాట్ కూడా విద్యుత్ ఉత్పత్తి చేయలేదన్నారు. అంతేకాకుండా గత టీడీపీ ప్రభుత్వ హయాంలో కుదుర్చుకున్న పీపీఏలను రద్దు చేయడం జగన్ రెడ్డి చేసిన పెద్ద పొరపాటు అన్నారు. పీపీఏల రద్దు కారణంగా 8 వేల మెగావాట్ల వరకు విద్యుత్‌ను ఏపీ కోల్పోవాల్సి వచ్చిందన్నారు. ఆ 8 వేల మెగావాట్ల పునరుత్పాదక విద్యుత్‌ను సీఎం చంద్రబాబు తిరిగి అందుబాటులోకి తీసుకుని వచ్చారన్నారు. కేవలం సీఎం చంద్రబాబుకు పేరు వస్తుందన్న అక్కసుతోనే జగన్‌రెడ్డి నాడు పీపీఏలను రద్దు చేశారన్నారు. పీపీఏలను రద్దు చేయడం



కారణంగా విదేశీ బ్యాంకర్లు, పెట్టుబడిదారులు కేంద్రానికి ఫిర్యాదు చేశారని, ఈ కారణంగా విద్యుత్ వినియోగించుకోకపోయినా డబ్బు చెల్లించాల్సి వచ్చిందని మంత్రి గొట్టిపాటి తెలిపారు.

### 10 సార్లు కరెంటు ఛార్జీలు పెంచిన జగన్

మరోవైపు జగన్ తన కమీషన్ల కక్కుర్తి కోసం ఎక్కువ రేటుకు విద్యుత్ కొనుగోలు చేశారని మంత్రి గొట్టిపాటి విమర్శించారు. రాష్ట్రానికి జగన్ చేసినంత నష్టాన్ని ఏ ముఖ్యమంత్రీ చేయలేదని దుయ్యబట్టారు. విద్యుత్ వ్యవస్థ గురించి మాట్లాడే అర్హత జగన్ కోల్పోయారన్నారు. విద్యుత్ చార్జీలపై జగన్ మోహన్ రెడ్డి ధర్నాలకు పిలుపునివ్వడం మరో తుగ్లక్ చర్య అని మండిపడ్డారు. తాను పెంచిన విద్యుత్ చార్జీలపై తానే ధర్నాలకు పిలుపునిచ్చారని ఎద్దేవా చేశారు. కృష్ణపట్నం విద్యుత్ ప్లాంట్‌కు నాసిరకం బొగ్గును సరఫరా చేశారని, నాలుగు లక్షల టన్నులు కృష్ణపట్నం ప్లాంట్ కోసం కొనుగోలు చేస్తే.. దానిలో లక్ష టన్నులు నాసిరకం కొనుగోలు చేశారని ఆరోపించారు. నాసిరకం విద్యుత్ కొనుగోళ్లపై ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, ఇందుకు సంబంధించిన వారిపై విచారణకు ఆదేశిస్తామని తేల్చి చెప్పారు. విద్యుత్ శాఖకు అందించిన సేవలకు సన్మానం చేయాలని జగన్ అంటున్నారని, ప్రజలు ఇప్పటికే 11 సీట్లు ఇచ్చి జగన్‌ను ఘనంగా సన్మానించారన్నారు. వైసీపీ కార్యకర్తలే జగన్ రెడ్డిపై తిరగబడే పరిస్థితి ఏర్పడిందన్నారు. కాంట్రాక్టు పనులు చేయించి బిల్లులు ఎగ్గొట్టారన్నారు. తన ఐదేళ్ల పాలనలో 10 సార్లు విద్యుత్ చార్జీలను జగన్ పెంచారని గుర్తు చేశారు. నాడు జగన్ తెచ్చిన పాలసీలను చూసి ఒక్కరూ కూడా పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు రాలేదని, విద్యుత్ వ్యవస్థకు రూ.1.29 లక్షల కోట్లు మేర అప్పులు చేశారని విమర్శించారు.

### ఉనికి కోసమే వైసీపీ ధర్నాలు

కూటమి ప్రభుత్వ హయాంలో ప్రజలపై కరెంటు బిల్లు రూపంలో ఒక్క రూపాయి కూడా భారం వేయబోమన్నారు. ఎన్ని ఇబ్బందులు ఎదురైనా విద్యుత్ ఛార్జీలు పెంచే ప్రసక్తే లేదని తేల్చి చెప్పారు. జగన్ తప్పులతో నాశనమైన విద్యుత్ వ్యవస్థను సీఎం చంద్రబాబు సరిదిద్దుతున్నారన్నారు. ప్రజల్లో ఉనికి కాపాడుకునేందుకు వైసీపీ ధర్నాలు చేస్తోందని, వైసీపీ డ్రామాలను ప్రజలు నమ్మరన్నారు. ధర్నాల్లో పాల్గొనాలని జగన్ ఇచ్చిన పిలుపునకు ప్రజల్లోనే కాకుండా, సొంత పార్టీలో కూడా స్పందన లేదని మంత్రి గొట్టిపాటి ఎద్దేవా చేశారు.


---

## నేటికీ వెంటాడుతున్న

# జగన్ పాపాలు

- ఐదేళ్ల అవినీతి, ధనదాహం వల్లే ప్రజలపై విద్యుత్ భారం
- మంత్రి డోలా ధ్వజం

అమరావతి (చైతన్యరథం): గత ఐదేళ్లలో ముఖ్యమంత్రిగా జగన్ చేసిన పాపాలు నేటికీ రాష్ట్ర ప్రజలను వెంటాడుతూనే ఉన్నాయని మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి ధ్వజమెత్తారు. ప్రజలపై నాడు విద్యుత్ భారాలు మోపి.. నేడు ఏమీ తెలియనట్లు ధర్నాలకు పిలుపునివ్వడం సిగ్గుచేటని మండిపడ్డారు. తాను పెంచిన



ఛార్జీలపై తన పార్టీ శ్రేణులతోనే ధర్నాలు చేయించడం సైకో చర్య అని దుయ్యబట్టారు. ఏపీఈఆర్సీ అనుమతించిన దాని కన్నా రూ.19 వేల కోట్లు అదనంగా విద్యుత్ కొనుగోళ్లకు జగన్ ఖర్చు చేయడం వాస్తవం కాదా అని ప్రశ్నించారు. యూనిట్ రూ.5 కే వచ్చే విద్యుత్‌ను జగన్ ప్రభుత్వం కమీషన్ల కోసం బహిరంగ మార్కెట్లో రూ.8 నుంచి రూ.14కు కొనుగోలు చేసిందని ఆరోపించారు. సర్దుబాటు ఛార్జీల రూపంలో ప్రజలపై భారం మోపేందుకు జగన్ అధికారంలో ఉన్నప్పుడే ఏపీఈఆర్సీ అనుమతి కోరింది వాస్తవం కాదా అని నిలదీశారు. జగన్ అవినీతి, ధన దాహం వల్లే ప్రజలపై భారం పడిందని విమర్శించారు. పవర్ ఛార్జీలు పెంచినందుకే.. ఆయనకు ప్రజలు పవర్ పీకేశారన్న విషయం జగన్ తెలుసుకోవాలని హితవు పలికారు. ఇకనైనా ప్రజలను మోసం చేయడం మానుకోవాలని హితవు పలికారు.

---

# ఆ ధర్నాలు జగన్ ఇంటిముందు చేయాలి

### - వైసీపీ నిరసనలపై మంత్రి నిమ్మల ఆగ్రహం

పాలకొల్లు (చైతన్యరథం): జగన్ హయాంలో తొమ్మిది సార్లు విద్యుత్ చార్జీలు పెంచారని మంత్రి నిమ్మల రామానాయుడు విమర్శించారు. తాను పెంచిన విద్యుత్ చార్జీలపై తానే ధర్నాలకు పిలుపు ఇచ్చిన ఘనుడు జగన్ అని ఎద్దేవా చేశారు. పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లు నియోజక వర్గంలోని మూడు గ్రామాల్లో రూ.3కోట్లతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు శుక్రవారం నాడు మంత్రి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా నిమ్మల మాట్లాడుతూ.. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై తీవ్రస్థాయిలో విరుచుకు పడ్డారు. జగన్ ఐదేళ్ల అరాచక పాలనతో విద్యుత్ రంగాన్ని సర్వనాశనం చేసి ప్రజలపై మోయలేని భారం మోపారని మండిపడ్డారు. తొమ్మిది సార్లు విద్యుత్ చార్జీలు పెంచి ప్రజలపై రూ.16 వేల కోట్ల భారం మోపారని విమర్శించారు. మరోవైపు డిస్కంలపై రూ.18 వేల కోట్ల బకాయిల భారం పడిందని,అది ఇప్పుడు ప్రజలపై ప్రభావం చూపుతోందని అన్నారు. జెన్ కో నుంచి ఐదు రూపాయలకే యూనిట్ కరెంటు లభించే అవకాశం ఉండగా కమీషన్ల కోసం రూ. ఎనిమిది నుంచి 14 రూపాయల వరకు జగన్ కొనుగోలు చేశారని విమర్శించారు. ప్రజలపై విద్యుత్ భారాన్ని మోపిన జగన్ ఇంటి ముందే వైసీపీ శ్రేణులు ధర్నాలు చేయాలన్నారు. విద్యుత్ లోటు రాష్ట్రాన్ని 2014-19 ఐదేళ్లలో మిగులు విద్యుత్ రాష్ట్రంగా మార్చిన ఘనత చంద్రబాబుది అని అన్నారు. గత చంద్ర బాబు పాలనలో విద్యుత్ చార్జీలను పెంచకపోవ



దమే కాకుండా నాణ్యమైన విద్యుత్‌ను అందించామని మంత్రి నిమ్మల రామానాయుడు గుర్తుచేశారు.

---

# జగన్‌రెడ్డి అవినీతి వల్లే ప్రజలపై విద్యుత్ భారం

- కమీషన్ల దాహం ఫలితమే నేడు చార్జీల మోత
- ఐదేళ్లలో అన్ని వ్యవస్థలను నాశనం చేశారు
- గుంటూరు టీడీపీ బీసీ విభాగం అధ్యక్షుడు వేములకొండ

గుంటూరు(చైతన్యరథం): జగన్‌రెడ్డి అండ్ కో అవినీతి, కమీషన్ల వల్లే ప్రజలపై విద్యుత్ భారం పడిందని గుంటూరు టీడీపీ బీసీ విభాగం అధ్యక్షుడు వేములకొండ శ్రీనివాస్ అన్నారు. జిల్లా పార్టీ కార్యాలయంలో శుక్రవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ జగన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న హయాంలో కమీషన్ల కోసం,అవినీతి సొమ్ము కోసం చేయాల్సిన తప్పుడు పనులు చేసి నేడు విద్యుత్ చార్జీలు పెంచారని నిరసనలు, ధర్నాలు, ర్యాలీలకు పిలుపునివ్వడం సిగ్గుచేటని విమర్శించారు. విద్యుత్ చార్జీలు పెంచమని చెప్పి అధికారంలోకి వచ్చిన




జగన్‌రెడ్డి తొమ్మిది సార్లు విద్యుత్ చార్జీలు పెంచారని గుర్తుచేశారు. జగన్‌రెడ్డి హయాంలో గుజరాత్‌లో రూ.1.99 పైసలు యూనిట్ ఉంటే అధిక రేటుకి రూ.2.59 పైసలకు, ట్రాన్స్‌మిషన్ చార్జీతో కలిపి రూ.4.50 పైసలు ఒక్కో యూనిట్ ప్రజల నెత్తిన భారం మోపాడని మండిపడ్డారు. జగన్‌రెడ్డి కమీషన్లకు కక్కుర్తిపడి రూ.1750కోట్లు లంచం తీసుకున్నట్లు అమెరికాలో ఎఫ్‌బిఐ సంస్థ కేసు పెట్టిన సంగతి రాష్ట్ర ప్రజలందరూ చూశారన్నారు. 2014 చంద్రబాబు ప్రభుత్వంలో డిస్కంలో కాంట్రాక్టు కుదుర్చుకుంటే ఆ కాంట్రాక్ట్‌ను కూడా విస్మరించి దాని నుంచి పవర్ తీసుకోకుండా అధిక రేటుకు కొని ప్రజలపై భారం మోపిన పాపం జగ న్‌రెడ్డికి దక్కిందన్నారు. ఐదేళ్ల పాలనలో అన్ని వ్యవస్థలను నిర్వీర్యంచేసి రాష్ట్రాన్ని 20సంవత్సరాలు వెనక్కి తీసుకెళ్లాడు..సొంతఖజానాను నింపుకోవడం కోసం రాష్ట్రాన్ని తాకట్టుపెట్టేశాడని మండిపడ్డారు. చంద్రబాబు ఇచ్చిన మాట ప్రకారం విద్యుత్ చార్జీల రేట్లు పెంచలేదని, జగన్‌రెడ్డి కమీషన్ల దాహం ఫలితంగానే ఇప్పుడు ప్రజలపై భారం పడిందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ విభాగం ప్రధాన కార్యదర్శి మల్లే ఈశ్వర రావు, రాష్ట్ర బీసీ విభాగం ఉపాధ్యక్షులు ఉప్పుటూరి పేరయ్య యాదవ్, రాష్ట్ర బీసీ విభా గం కార్యనిర్వాహక కార్యదర్శి తుమ్మేటి మురళి, జిల్లా బీసీ విభాగం ఉపాధ్యక్షుడు మున గా గణపతి తదితరులు పాల్గొన్నారు.

# ఆలయ ట్రస్టు పేరుతో దందాలు

- విజయసాయిరెడ్డి అనుచరుడి అకృత్యాలు
- ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా పనిచేస్తూ నిర్వాకం
- ప్రజా వినతుల్లో పందిగుట్టూరు వాసుల ఫిర్యాదు
- అర్జీలు స్వీకరించిన మంత్రి గుమ్మడి సంధ్యారాణి



మంగళగిరి(చైతన్యరథం): చిత్తూరు జిల్లా ఐరాల మండలం పందిగుట్టూరు గ్రామంలో విజయ సాయిరెడ్డికి అనుచరుడు, ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న నిరంజన్‌రెడ్డి ట్రస్ట్ పేరుతో చేస్తున్న దందాలపై గ్రామానికి చెందిన పలువురు శుక్రవారం టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఫిర్యాదు చేశారు. గ్రామంలోని పాదగిరి స్వయంభు పాతాళ వినాయక స్వామి దేవాలయం పేరుతో ట్రస్ట్ ఏర్పాటుచేసి అక్రమంగా డబ్బులు వసూలు చేస్తుండటమే కాకుండా ఆలయాన్ని నిర్మించిన వారిని రాకుండా అడ్డుకుంటున్నారని వివరించారు. ఆలయ నిర్మాణ దాతల పేరుతో ఉన్న శిలా ఫలకాలను ధ్వంసం చేసి ఆలయం చుట్టూ ఉన్న భూములను కబ్జా చేస్తున్నాడని ఫిర్యాదు చేశారు. ఆయన దందాపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని వినతిపత్రం అందజేశారు. మంత్రి గుమ్మడి సంధ్యారాణి, రుడా చైర్మన్ బొడ్డు వెంకటరమణలకు అర్జీలు స్వీకరించారు.

– 30సంవత్సరాల నుంచి తమ స్వాధీనంలో ఉన్న భూమిని కొట్టేసేందుకు వైసీపీ నేతలు యత్నిస్తున్నారని నెల్లూరు జిల్లా కలిగిరి మండలం బుచ్చిరెడ్డిపాలెం గ్రామానికి చెందిన లోకిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి ఫిర్యాదు చేశాడు. పంట వేసుకుంటే అర్ధరాత్రుల్లో వచ్చి ధ్వంసం చేస్తున్నారని.. వారిపై చర్యలు తీసుకోవాలని అధికారులను వేడుకుంటే వైసీపీ నేతల వద్ద లంచం తీసుకుని పట్టించుకోవడంలేదని వాపోయారు.

– తమ తాతల నుంచి సాగులో ఉండి 2021 వరకు తమ పేరుపై ఆన్‌లైన్‌లో ఉన్న భూమిని వైసీపీ నేత అక్రమంగా 2022లో ఆయన పేరుపై మార్చుకున్నాడని కర్నూలు జిల్లా పత్తికొండకు చెందిన మేదర మేరి ఫిర్యాదు చేసింది. అక్రమంగా ఆన్‌లైన్ చేసుకున్న లక్ష్మీ నారాయణ గుప్తా పేరును తొలగించి తమకు న్యాయం చేయాలని కోరారు.

– తమ సొంత ఆస్తుల కబ్జాకు వైసీపీ నేతలు కర్రి వేణుబాబు, బేతిరెడ్డి లీలా కృష్ణారెడ్డి ప్రయత్నిస్తున్నారని, వారి కబ్జాకు అధికారులు సహకరిస్తున్నారని పశ్చిమ గోదావరి జిల్లా పెనుమంట్ర మండలం వెలగలేరు గ్రామానికి చెందిన కొవ్వూరి భాస్కర్ రెడ్డి ఫిర్యాదు చేశాడు. కబ్జాదారులు, వారికి సహకరిస్తున్న అధికారులపై చర్యలు తీసుకుని తమకు న్యాయం చేయాలని అర్జీ ఇచ్చాడు.

– జాతీయ రహదారి ఎన్‌హెచ్ 16 విస్తరణలో భాగంగా తమ భూమిని తీసుకుని నెలలు గడుస్తున్నా తమకు ఎటువంటి పరిహారం ఇవ్వలేదని పల్నాడు జిల్లా దాచేపల్లి మండలం నడికుడి గ్రామానికి చెందిన పలువురు రైతులు ఫిర్యాదు చేశారు. దయచేసి తమకు రావాల్సిన పరిహారం వెంటనే వచ్చేలా చూడాలని కోరారు.





## 30 నుంచి ప్రజావేదిక షెడ్యూల్ విడుదల

**పాల్గొనే మంత్రులు, నాయకుల వివరాలు**

మంగళగిరి(చైతన్యరథం): టీడీపీ అధినేత, ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాలను సారం మంగళగిరి ఎన్టీఆర్ భవన్ లో "ప్రజావేదిక" కార్యక్రమం జరుగుతుంది. డిసెంబరు 30న సోమవారం నుంచి జనవరి 11వరకు ప్రజావేదికలో పాల్గొనే మంత్రులు, నాయకుల వివరాలను కార్యాలయం ప్రకటించింది.

ఈ నెల 30వ తేదీన మంత్రి వాసంశెట్టి సుభాష్, పార్ల మెంట్ ప్రెసిడెంట్, టీటీడీ బోర్డు సభ్యుడు మల్లెల రాజశేఖర్ గౌడ్, ఏపీ స్టేట్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ రావి వెంకటేశ్వరరావు, 2న ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ, ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డి, 3న టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్, మంత్రి కొల్లు రవీంద్ర, పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి కంభంపాటి రామ్మోహన్‌రావు, 4న రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస్, మంత్రి పొంగూరు నారాయణ, ఎన్టీఆర్ వైద్య సేవ చైర్మన్ సీతారామ సుధాకర్, 6న మంత్రి వంగలపూడి అనిత, ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ చైర్మన్ కుడిపూడి సత్తిబాబు, 7న మంత్రి నిమ్మల రామానాయుడు, ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవి, స్వచ్ఛాంధ్ర మిషన్ చైర్మన్ కొమ్మా రెడ్డి పట్టాభిరామ్,8న మంత్రి ఎన్.ఎం.డి.ఫరూక్, ఏపీ టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ నూకసాని బాలాజీ, ఏపీ స్టేట్ కన్స్యూమర్ ప్రొటెక్షన్ కౌన్సిల్ చైర్మన్ పీతల సుజాత, 9న మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి, ప్రభుత్వ చీఫ్ విప్, ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ, ఏపీ విమెన్ కో ఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ కావలి గ్రీష్మ, 10న టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్, మంత్రి బి.సి.జనార్దన్‌రెడ్డి, ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణ,11న పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్,మంత్రి పయ్యావుల కేశవ్, ఏపీ రోడ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ప్రగడ నాగేశ్వరరావు అర్జీలు స్వీకరిస్తారు. ఆయా తేదీల్లో వారు ప్రజలు, పార్టీ శ్రేణులకు అందుబాటులో ఉంటారు.

సమస్యలు పూరిగా పరిష్కారమయ్యే వరకు..

# రెవెన్యూ సదస్సుల నిర్వహణ

- రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సిసోడియా స్పష్టీకరణ
- ఇప్పటి వరకు 1.35 లక్షల దరఖాస్తుల స్వీకరణ



ఏలూరు (చైతన్యరథం): రెవెన్యూ సదస్సులకు కాలపరిమితి ఏమీ లేదని, రాష్ట్రంలో రెవెన్యూ సమస్యలు పూర్తి స్థాయిలో పరిష్కారం అయ్యే వరకు సదస్సులను నిర్వహించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని రెవెన్యూ శాఖ (భూపరిపాలన, సర్వే సెటిల్‌మెంట్, స్టాంపులు రిజిస్ట్రేషన్లు, విపత్తుల నిర్వహణ) ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్‌పీ సిసోడియా తెలిపారు.ఇప్పటి వరకు రాష్ట్రవ్యాప్తంగా రెవెన్యూ సదస్సుల ద్వారా 1.35లక్షల దరఖాస్తులు వచ్చాయన్నారు. ఏలూరుజిల్లా ముదినేపల్లి మండలం పెదపాలపర్రు గ్రామంలో శుక్రవారం నిర్వహించిన కైకలూరు నియోజకవర్గ స్థాయి రెవెన్యూ సదస్సుకు సిసోడియా హాజరైన సిసోడియా మాట్లాడుతూ రెవెన్యూ పరమైన అంశాల్లో ప్రజలు పడుతున్న ఇబ్బందులను గుర్తించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈ సదస్సుల నిర్వహణతో వాటికి పూర్తి స్థాయి పరిష్కారం చూపాలని అదేశించారన్నారు. వాస్తవ సరిస్థితులకు భిన్నంగా పలు చోట్ల భూములను 22 -ఎలో పేర్కొన్న విషయం కూడా ప్రభుత్వం దృష్టికి వచ్చిందని, వాటిని తప్పనిసరిగా సరిచేస్తామని సిసోడియా తెలిపారు. న్యాయ స్థానాల్లో ఉన్న అంశాలను రెవెన్యూ సదస్సులు పరిష్కరించబోవని సిసోడియా స్పష్టం చేసారు. లోపభూయిష్టమైన సర్వే కారణంగా పలు గ్రామాలలో తప్పులు దొర్లాయని, వాటిని సరిచేసేందుకు స్పష్టమైన కార్యాచరణతో ముందుకు వెళుతున్నామని తెలిపారు. సదస్సులలో ఇచ్చే అర్జీలకు తప్పనిసరిగా రసీదు తీసుకోవాలని, ఇందుకోసం ఎటువంటి రుసుము చెల్లించనవసరం లేదని పేర్కొన్నారు.

కైకలూరు శాసన సభ్యుడు కామినేని శ్రీనివాస్ మాట్లాడుతూ రెవెన్యూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపేలా ప్రభుత్వం నిర్వహిస్తున్న సదస్సులను సద్వినియోగం చేసుకోవాలన్నారు. నియోజకవర్గంలోని వైవాక భూముల సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలన్నారు. సంవత్సరాల తరబడి శిస్తు చెల్లిస్తూ, అనుభవదారులుగా ఉన్నప్పటికీ వారు యజమానులు కాలేకపోతున్నారని వివరించారు. కొల్లేటి భూముల విషయంలో స్థానికుల ఆందోళనను గుర్తించాలన్నారు.

ఈ సందర్భంగా గ్రామస్తులు పలువురు తమ సమస్యలను సిసోడియా దృష్టికి తీసుకువచ్చారు. గత ప్రభుత్వ కాలంలో చేపట్టిన రీసర్వే కారణంగా పలు భూములకు సంయుక్త ఎల్‌పీఎంలు జారీ చేసారని, ఫలితంగా భూయజమానుల మధ్య ఘర్షణ వాతావరణం నెలకొందని ఆవేదన వక్తం చేశారు. గ్రామంలోని పట్టాభూములను గ్రామ కంఠం భూములతో కలిపి వేయటంతో ఇబ్బందులు వస్తున్నాయన్నారు. ఏలూరు జిల్లా సంయుక్త కలెక్టర్ ధాత్రిరెడ్డి, ఏలూరు ఆర్డీఓ అంబరీష్, ముదినేపల్లి తాహసీల్దార్ సుబానీ, ఎంపీడీఓ వై రామకృష్ణ, ఏలూరు డిఐఓఎస్ టీవివిఎస్ రమణ, మండల సర్వేసర్ రాజశేఖర్ రెడ్డి, గుడివాడ మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ చళ్ళగుళ్ల శోభనాద్రి చౌదరి, పెదపాలపర్రు గ్రామ సర్పంచ్ ఘంటా రాకేష్‌కుమార్, తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు

# రూ.32 వేల కోట్ల భారం మోపిన జగన్‌రెడ్డి

- 10 సార్లు విద్యుత్ చార్జీలు పెంచి దొంగ ఏడుపులు
- అవినీతి పనులతో విద్యుత్ రంగాన్ని భ్రష్టు పట్టించారు
- చంద్రబాబు ఒక్క సైగ చేసే వైసీపీ నేతలకు జైలు ఊచలే
- కక్ష సాధింపు చర్యలు తమ విధానం కాదని చెప్పారు
- 2014-19లో లోటు విద్యుత్‌ను మిగులుగా మార్చారు
- గత ఐదేళ్లలో జగన్‌రెడ్డి విధానాలతో విద్యుత్ సంక్షోభం
- స్త్రీ, శిశు సంక్షేమ మంత్రి గుమ్మడి సంధ్యారాణి

మంగళగిరి(చైతన్యరథం): విద్యుత్ చార్జీలు విపరీతంగా పెంచేస్తున్నారని వైసీపీ నేతలు దొంగ ఏడుపులు ఏడుస్తున్నారని మంత్రి గుమ్మడి సంధ్యారాణి ధ్వజమెత్తారు. మంగళగిరి టీడీపీ కేంద్ర కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటుచేసిన విలేఖరుల సమా వేశంలో వైసీపీ నేతల దుష్ప్రచారంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆరు నెలల పాలనలో చంద్రబాబు చేసిన అభివృద్ధిని చూసి ప్రతిపక్ష హోదా కూడా లేని జగన్ అండ్ పార్టీ కడుపు మంటతో రగిలిపోతోంది. జగన్ జల్సా పథకాలను ప్రజలు చూసి వైసీపీని ఎన్నికల్లో 11 సీట్లకే పరిమితం చేశారు. ప్రతిపక్ష హోదా కూడా దక్కకుండా చేశారు. సాక్షి పత్రికకు నిబద్ధత, నిజాయితీ ఏమీ లేవు. అబద్ధాలను అలవోకగా చెప్పగలిగే చానల్ సాక్షి చానల్. వైసీపీ నాయకులు విద్యుత్ చార్జీలు విపరీతంగా పెంచేస్తున్నారని దొంగ ఏడుపు ఏడుస్తున్నారు. గత ఐదేళ్లలో వైసీపీ ప్రభుత్వం పది సార్లు కరెంటు బిల్లులు పెంచింది. సైకో జగన్ పది సార్లు కరెంటు బిల్లులు పెంచి వినియోగదారులపై రూ.32 వేల కోట్ల భారాన్ని మోపారు. అందుకే ప్రజలు వైసీపీని, జగన్‌ను ఛీకొట్టి కనీసం ప్రతి పక్ష హోదా కూడా దక్కకుండా చేశారని మండిపడ్డారు. జగన్‌రెడ్డి ధర్నాలకు పిలుపుని వ్వడాన్ని చూసి ప్రజలు ఛీకొడుతున్నారని తెలిపారు.

### ఒక్క సైగ చేస్తే మొత్తం జైలుకే...

2014లో 22.5 మిలియన్ యూనిట్ల లోటుతో చంద్రబాబుకు అప్పగిస్తే... 2014 నుంచి 2019 అంతకు ముందున్న లోటు బడ్జెట్ విద్యుత్‌ను మిగులు బడ్జెట్ విద్యుత్‌గా మార్చి జగన్ చేతిలో పెట్టారు. హిందుజా సంస్థ నుంచి 10 ఎకరాల భూమిని తీసుకుని వారికి రూ.14 వేల కోట్లను అప్పనంగా అప్పగించారు. ఇది ప్రజల సొమ్ము. ప్రజల సొ మ్ము తినడమే వైసీపీ ప్రభుత్వం చేసిన పని. వైసీపీ నాయకుల్లో ఏ1, ఏ2, ఏ3 ముద్దాయిలు ఉన్నప్పటికీ వారిని అరెస్టు చేయలేదు. అనేక మంది అనేక తప్పులు చేసినా వారిలో ఎవరూ అరెస్టు కాలేదు. నాయకులు అతి దారుణంగా ప్రవర్తించారు. సోషల్ మీడియాలో అమ్మాయిలను కించపరుస్తూ పోస్టులు పెట్టారు. అమ్మాయిల ఫొటోలు మార్ఫింగ్‌చేసి పోస్టులు పెట్టారు. ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి, హోం మంత్రిని కూడా దూషిస్తూ పోస్టులు పెట్టారు. అయినా అరెస్టు చేయకూడదనడం ఇదెక్కడి న్యాయం? చంద్రబాబు ఒక్క సైగ చేస్తే చాలు వైసీపీ నాయకులు మొత్తం జైల్లో ఉం టారు. ఆయన పద్ధతిగా ప్రవర్తిస్తారు. ప్రజలు మనకు పట్టం కట్టారు..వారిని రక్షించాల్సిన బాధ్యత మనపై ఉందనేది చంద్రబాబు ఆలోచన. కక్షసాధింపు చర్యలు వద్దని చంద్రబాబు స్వయంగా చెప్పారు. ఆయన అనుకుంటే జగన్‌కు చెందిన సాక్షి టీవీ, చానళు ఉండవు. స్మశానాలపై కూడా వైసీపీ రంగులు వేసుకున్నారంటే వైసీపీకి రంగుల పిచ్చి ఏ మేరకు ఉందో అర్థమవుతోంది. గుడులు, బడులు దేనినీ వదలలేదు. రంగుల పిచ్చితో రూ.3 వేల కోట్లు వృథాగా ఖర్చు చేశారు. తాడేపల్లి ప్యాలెస్‌లో వైసీపీ నాయ కులు తిన్న ఎగ్ పఫ్‌లకే రూ.3.5కోట్లు ఖర్చు చేశారు. మీరా టీడీపీ ప్రభుత్వం గురించి మాట్లాడేది? విద్యుత్ చార్జీల పెంపు జగన్ పాపమే..రాష్ట్రంలో విద్యుత్ రంగం గత కొన్నేళ్లుగా తీవ్రమైన సంక్షోభాన్ని ఎదుర్కొంటోంది. 2014లో టీడీపీ అధినేత చంద్రబాబు పాలన సమయంలో రాష్ట్రం 22.5 మిలియన్ యూనిట్ల విద్యుత్ లోటుతో ఉన్నప్పటికీ 2019 నాటికి రాష్ట్రం మిగులు విద్యుత్‌ను సాధించింది. అయితే జగన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తరువాత విద్యుత్ రంగంలో అనేక సమ స్యలు తలెత్తాయి. అవినీతి, కక్షసాధింపు చర్యలతో విద్యుత్ రంగం సంక్షోభంలో పడిందని వ్యాఖ్యానించారు.



### ప్రజలపై జగన్ విద్యుత్ చార్జీల పెంపు ప్రభావం

జగన్‌రెడ్డి ప్రభుత్వం చేపట్టిన విద్యుత్ చార్జీల పెంపు నేరుగా ప్రజలపై ప్రభావం చూపింది. ఐదేళ్లలో 10సార్లు విద్యుత్ చార్జీలను పెంచి ప్రజలపై సుమారు రూ.28వేల కోట్ల భారాన్నిమోపారు. ఈ పెంపు వివిధ వర్గాల వినియోగదారులపై ప్రభావం చూపింది. ముఖ్యంగా నివాస, వాణిజ్య, పారిశ్రామిక వినియోగ దారులపై విద్యుత్ చార్జీల పెంపు అంతా ఇంతాకాదు. సోలార్, విండ్ విద్యుత్ ఉత్పత్తి పద్ధతులపై కక్ష సాధించి పీపీఏలను రద్దు చేశారు. ఈ చర్యల వల్ల రాష్ట్రంలో రాబడి తగ్గి విద్యుత్ ఉత్పత్తిదారులు ఆర్థికం గా నష్టపోయారు. సోలార్ ప్లాంట్లను ధ్వంసం చేయడం, వీటి యజమానులను నిరుత్సాహపరచడం వల్ల రాష్ట్రానికి మిగులు విద్యుత్ అవకాశాలు దూర మయ్యాయి. థర్మల్ విద్యుత్ ప్లాంట్ల వినియోగంలో కూడా జగన్ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించింది.

### నాణ్యమైన విద్యుత్ అందిస్తున్నాం

దేశంలో వృద్ధులకు ఎక్కడైనా నెలకు రూ.4 వేలు పింఛన్ ఇచ్చే ప్రభుత్వం ఎక్కడైనా ఉందా? ఒక్క టీడీపీ ప్రభుత్వమే రూ.4 వేల పింఛన్ ఇస్తోంది. ఇది మన ప్రభుత్వమని గుండెలపై చేయి వేసి చెప్పగలం. వికలాంగులకు రూ.6 వేలు, పూర్తిగా మంచానికే పరిమితమైన వారికి రూ.10 వేలు ఇస్తున్నాం.

వైసీపీ ప్రభుత్వం ఆర్థిక వ్యవస్థను ఛిన్నాభిన్నం చేసి వెళ్లింది. అయినా మనం చెప్పిన ప్రకారం రూ.4 వేలు పింఛన్ ఇస్తున్నాం. 10 సార్లు విద్యుత్ భారం పెంచితే వారిపై ఎంత భారం మోపారో అర్థం చేసుకోవాలి. ఎస్సీ, ఎస్టీలకు మళ్లీ మనం ఉచిత విద్యుత్ ఇస్తున్నాం. గత ఐదే ళ్లు ఎస్సీ, ఎస్టీలు బిల్లులు కట్టుకున్నారు. ప్రస్తుతం రెండున్నర నెలలకు ఒకసారి వచ్చే విద్యుత్ బిల్లు వైసీపీ హయాంలో నెలకే వచ్చేది. టీడీపీ ప్రభుత్వం నాణ్యమైన విద్యుత్‌ను అందిస్తుంది. సోలార్ విద్యుత్‌ను వాడాల్సిందిగా గ్రామాలలో చెబుతున్నాం. సోలార్‌ను ఫ్రీగా బిగించే ఏర్పాట్లు కూడా చేస్తున్నాం. దీనివల్ల ప్రజలకు ఎంతో ఉపయోగం చేకూరుతుందని సూచించారు.

# ఎంపీడీవోపై మూకుమ్మడి దాడి

- అన్నమయ్య జిల్లాలో రెచ్చిపోయిన వైసీపీ మూకలు
- ఎంపీపీ ఛాంబర్ తాళాలు ఇవ్వనందుకు దారుణం

గాలివీడు (చైతన్యరథం): అన్నమయ్య జిల్లాలో వైసీపీ మూకలు మరోసారి రెచ్చి పోయారు. గాలివీడు ఎంపీడీవో జవహర్ బాబుపై వైసీపీ లీగల్‌సెల్ జిల్లా అధ్యక్షుడు సుదర్శన్‌రెడ్డి, అతని అనుచరులు మూకు మ్మడిగా దాడికి తెగబడ్డారు. గాలివీడు ఎంపీపీ పద్మావతమ్మ కుమారుడు సుదర్శన్‌రెడ్డి, 20మంది అనుచరులతో కలిసి శుక్రవారం ఉదయం మండల పరి షత్ కార్యాలయానికి వచ్చారు. ఎంపీపీ ఛాంబర్ తాళం ఇవ్వాలని అడగ్గా.. ఎంపీపీకి మాత్రమే ఛాంబర్ తాళాలు ఇస్తామని ఎంపీడీవో స్పష్టం చేశారు.

దీంతో మాకే ఎదురు చెబుతావా.. అంటూ జవహర్ బాబుపై సుదర్శన్ రెడ్డి, అతని అనుచరులు ఒక్కసారిగా దాడికి దిగారు. కుర్చీలో నుంచి కిందపడిపోయి నా ఆగకుండా కాళ్లతో తన్నుతూ పిడి గుద్దులు గుద్దారు. తీవ్రంగా గాయపడిన ఎంపీడీవో జవహర్ బాబును పోలీసులు రాయచోటి ఆసుపత్రికి తరలించారు. ఘ టనాస్థలికి చేరుకున్న పోలీసులు సుదర్శన్ రెడ్డిని అదుపులోకి తీసుకుని ఎస్పీ కార్యా లయానికి తరలించారు. దాడిలో పాల్గొన్న అతని అనుచరుల కోసం గాలిస్తున్నారు.

### వైసీపీ నేతల నుంచి ప్రాణహాని: ఎంపీడీవో

తనపై దాడి జరిగిన తీరును మీడియాకు వివరిస్తూ ఎంపీడీవో జవహర్ బాబు కన్నీటి పర్యంతమయ్యారు. గది తాళాలు ఇవ్వనందుకు వైసీపీ నాయకుడు సుదర్శన్ రెడ్డి, ఆయన 20 మంది అరుచరులు నన్ను విచక్షణారహితంగా కొట్టారు. అడొచ్చిన నా మేనల్లుడిని కూడా కొట్టారు. దాడి తర్వాత అరగంట పాటు కార్యాలయంలోనే ఉన్నారు. రాత్రిలోగా నన్ను చంపేస్తామని సుదర్శన్ రెడ్డి హెచ్చరించాడు. అతను చాలా సందర్భాల్లో అనుచరులతో వచ్చి ఎంపీపీ గదిలో మద్యం సేవించేవారు. ఇవాళ ఉదయం గది తాళాలు ఇవ్వలేదని మూకుమ్మడిగా దాడి చేశారు. వైసీపీ నేతల నుంచి నాకు ప్రాణ హాని ఉంది. ప్రభుత్వం నాకు రక్షణ కల్పించాలని జవహర్ బాబు కోరారు.

### ఉద్యోగులపై దాడులు సహించం: మంత్రి మండిపల్లి

ఎంపీడీవో జవహర్ బాబుపై వైసీపీ నేతదాడిని మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఖండించారు. ఈ అంశంపై అన్నమ య్య జిల్లా కలెక్టర్, ఎస్పీతో మంత్రి మాట్లాడారు. నిందితులపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలన్నారు. గాయపడిన ఎంపీడీవోకు ఫోన్ చేసి పరామర్శించారు. ఉద్యోగులను బెదిరించినా, దాడికి పాల్పడినా రాష్ట్ర ప్రభుత్వం చూస్తూ ఊరుకోదని హెచ్చరించారు.

### డిప్యూటీ సీఎం పవన్ ఖండన

అమరావతి (చైతన్యరథం): అన్నమయ్య జిల్లాలో ఎంపీడీవో జవహర్ బాబుపై జరిగిన దాడిని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తీవ్రంగా ఖండించారు. దాడి ఘటనపై ఆగ్రహం వ్యక్తం చేసిన పవన్.. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. శనివారం కడప పర్యటనకు వెళ్లనున్న పవన్..ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఎంపీడీవోను పరామర్శించనున్నారు.



# ఆర్థికరంగంలో మన్మోహన్ స్ఫూర్తిని కొనసాగించాలి

**- మంత్రి పయ్యావుల కేశవ్**

అమరావతి (చైతన్యరథం): మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతికి రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ సంతాపం వెలిబుచ్చారు. మన్మోహన్ సింగ్ కుటుంబ సభ్యులకు పయ్యావుల ప్రగాఢసానుభూతి తెలియజేశారు. దేశ ఆర్థిక వ్యవస్థను కొత్త పుంతలు తొక్కిం చిన ఘనత మన్మోహన్ సింగ్ దే అన్నారు. ఆర్థిక మంత్రిగా, ప్రధానిగా మన్మోహన్ సింగ్ దేశానికి అందించిన సేవలు మరువలేం.

ఆర్బీఐ గవర్నరుగా, ఆర్థిక శాఖ మంత్రిగా, ప్రధానిగా మన్మోహన్ సింగ్ ఆర్థిక రంగంలో విప్లవాత్మక మార్పులు తెచ్చారు. 1991లో మన్మోహన్ సింగ్ తెచ్చిన ఆర్థిక సంస్కరణలు దేశ గతిని మార్చాయి. నరేగా చట్టం ద్వారా పేదలకు ఉపాధి చూపించారు. ఆర్టీఐ చట్టం ద్వారా సమాచార విప్లవానికి బీజం వేశారు. ఆర్థిక రంగంలో మన్మోహన్‌సింగ్ స్ఫూర్తిని కొనసాగిం చాల్సిన అవసరం ఉంది. దేశ ప్రగతికి మన్మోహన్ సింగ్ చేసిన సేవలను మరువలేం. ఓ రాజనీతిజ్ఞుడిని, ఓ ఆర్థిక సంస్కరణకర్తను దేశం కోల్పోయిందని మంత్రి పయ్యావుల పేర్కొన్నారు.

# మన్మోహన్ సేవలు స్ఫూర్తిదాయకం

**- మాజీ ప్రధానికి కేంద్రమంత్రి పెమ్మసాని నివాళులు**

ఢిల్లీ (చైతన్యరథం): మాజీ ప్రధాన మంత్రి మన్మోహన్ సింగ్ పార్థివ దేహానికి కేంద్ర గ్రామీణాభివృద్ధి, కమ్యూనికేషన్ శాఖల సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ నివాళు లర్పించారు. ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, పలువురు ఎంపీలతో కలిసి శుక్రవారం ఉదయం దేశ రాజధాని ఢిల్లీలో మోతిలాల్ మార్గ్ లోని మన్మోహన్ సింగ్ నివాసానికి వెళ్లిన పెమ్మసాని... మాజీ ప్రధాని మన్మోహన్ పార్థివ పుష్పగుచ్ఛం ఉంచి నివాళులర్పించిన అనంతరం మాట్లాడు తూ 1991లో సంక్షోభంలో ఉన్న భారతదేశ ఆర్థిక వ్యవస్థలో ఎన్నో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చిన ఆర్థికవేత్త సేవలు భారతదేశం ఎప్పటికీ మరువలేనివన్నారు.

ఆర్థిక మంత్రిగా, రెండు దఫాలు ప్రధానమంత్రిగా బాధ్యతలు నిర్వహించిన క్రమంలో మన్మోహన్ సింగ్ తీసుకున్న ఎన్నో నిర్ణయాలు దేశంలో గణనీయ మార్పులు తీసు కువచ్చాయన్నారు. భారతదేశ ఆర్థిక వ్యవస్థ రూపశిల్పిగా పేరుగాంచిన మన్మోహన్ సింగ్ అడుగుజాడలు ఎంతోమందికి స్ఫూర్తిదాయకమని కొనియాడారు.

చైతన్యరథం

# క్రీడలకు కూటమి ప్రభుత్వం పెద్దపీట

## శాప్ ఛైర్మన్ అనిమిని రవినాయుడు - అట్టహాసంగా సౌత్‌జోన్ ఆక్వాటిక్స్ పోటీలు ప్రారంభం





విజయవాడ (చైతన్య రథం): కూటమి ప్రభుత్వం క్రీడలకు పెద్దపీట వేస్తుందని, ఏపీని క్రీడాంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దడమే సీఎం చంద్రబాబు లక్ష్యమని ఏపీ స్పోర్ట్స్ అథారిటీ ఛైర్మన్ అనిమిని రవినాయుడు పేర్కొన్నారు. విజయవాడ గాంధీనగర్‌లోని మున్సిపల్ కార్పొరేషన్ స్విమ్మింగ్ పూల్‌లో నిర్వహించిన 35వ సౌత్‌జోన్ ఆక్వాటిక్స్ ఛాంపియన్‌షిప్ పోటీలను శుక్రవారం ప్రారంభించారు. ఎన్టీఆర్, కృష్ణా జిల్లాల ఎమేచర్ ఆక్వాటిక్స్ అసోసియేషన్ల సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన పోటీలకు 6 రాష్ట్రాల నుంచి క్రీడాకారులు హాజరయ్యారు. తొలుత ఆయా రాష్ట్రాల క్రీడాజట్లు మార్చ్‌ఫాస్ట్ నిర్వహించిన అనంతరం జ్యోతిప్రజ్వలన చేసి పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రారంభోత్సవ సభలో శాప్ ఛైర్మన్ రవినాయుడు మాట్లాడుతూ.. ఏపీలో స్విమ్మింగ్‌కు విశేష ఆదరణ లభిస్తుందన్నారు. ఎన్టీఆర్, కృష్ణా జిల్లాల ఆక్వాటిక్స్ అసోసియేషన్ల ఆధ్వర్యంలో నిర్వహించిన పోటీలకు 6 రాష్ట్రాల నుంచి 450 మందికిపైగా స్విమ్మర్లు పాల్గొనడం సంతోషదాయమన్నారు. ఆక్వాటిక్స్ క్రీడలో ఏపీ నుంచి క్రీడాకారులు మరింత ఉన్నతంగా రాణించి రాష్ట్ర కీర్తిప్రతిష్టలను విస్తృతం చేయాలన్నారు. ఆ దిశగా రాష్ట్రప్రభుత్వం క్రీడాకారులకు కావాల్సిన పూర్తి సహకారాన్ని అందిస్తుందన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు ఆదేశాలు, ఆశయాలకు అనుగుణంగా దేశంలోనే అత్యుత్తమంగా ఏపీ స్పోర్ట్స్ పాలసీని తీసుకొచ్చామన్నారు. అలాగే క్రీడాకారుల ప్రోత్సాహకాలను భారీగా పెంచామన్నారు. ప్రభుత్వ ఉద్యోగాల్లో స్పోర్ట్స్ కోటా రిజర్వేషన్‌ను 2 శాతం నుంచి 3శాతం పెంచిన ఘనత మన రాష్ట్రానికే దక్కుతుందన్నారు. క్రీడాకారులకు మెరుగైన క్రీడా వసతులు, సౌకర్యాలు కల్పించే విషయంలో ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహిస్తుందన్నారు. దానికి అనుగుణంగా క్రీడాకారులు కూడా జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించి ప్రపంచవ్యాప్తంగా దేశ కీర్తిప్రతిష్టతలను ఇనుమడింపజేయాలని ఆకాంక్షించారు.



### స్విమ్మర్లకు చెక్కులు అందజేత..

అనంతరం 2024 ఆగస్టులో భువనేశ్వర్‌లో జరిగిన 50వ జూనియర్స్ నేషనల్ ఆక్వాటిక్స్ ఛాంపియన్‌షిప్‌లో పతకాలు సాధించిన ఏపీ క్రీడాకారులకు, కర్ణాటక రాష్ట్రం మంగళూరులో సెప్టెంబర్‌లో జరిగిన 77వ సీనియర్ నేషనల్ ఆక్వాటిక్స్ ఛాంపియన్‌షిప్‌లో పతకాలు సాధించిన క్రీడాకారులకు శాప్ ఛైర్మన్ రవినాయుడు చేతుల మీదుగా ప్రోత్సాహకాలను అందజేశారు.

### వాలీబాల్ జట్ల ఎంపిక ప్రక్రియ..

స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో విజయవాడలోని ఇందిరా గాంధీ మున్సిపల్ స్టేడియంలో జరుగుతున్న ఏపీ సీనియర్ వాలీబాల్ టీమ్‌ల ఎంపిక ప్రక్రియను శాప్ ఛైర్మన్ రవినాయుడు శుక్రవారం పర్యవేక్షించారు. సీనియర్ మెన్స్ అండ్ ఉమెన్స్ టీమ్‌లకు ఉత్తమ ప్రతిభ ఆధారంగా క్రీడాకారులను ఎంపికచేయనున్నారు. ఈ సందర్భంగా సెలక్షన్స్‌కు హాజరైన క్రీడాకారులను రవినాయుడు అభినందించారు. ఏపీ టీమ్‌లకు ఎంపికైన క్రీడాకారులు రాజస్థాన్‌లోని జైపూర్‌లో 2025 జనవరి 7వ తేదీ నుంచి 13వ తేదీ వరకూ జరిగే సీనియర్ నేషనల్ వాలీబాల్ ఛాంపియన్‌షిప్ పోటీల్లో పాల్గొననున్నారు.

### సాఫ్ట్‌బాల్ విజేతలకు అభినందనలు

జమ్మూలో ఈనెల 20నుంచి 24 వరకూ జరిగిన 37వ జాతీయస్థాయి సాఫ్ట్‌బాల్ పోటీల్లో ద్వితీయ, తృతీయ స్థానాలను కైవసం చేసుకున్న ఏపీ క్రీడాకారులను శాప్ ఛైర్మన్ రవినాయుడు, ఆమదాలవలస ఎమ్మెల్యే కూన రవికుమార్‌తో కలిసి అభినందించారు.

విజయవాడలోని హోటల్ స్వర్ణ ప్యాలెస్‌లో వారిరువురూ క్రీడాకారులను అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని పతకాలు సాధించి ఏపీని అగ్రస్థానంలో నిలబెట్టాలని, అలాగే రాష్ట్ర ప్రభుత్వం నుంచి, శాప్ నుంచి పూర్తి సహకారం ఉంటుందని రవినాయుడు హామీ ఇచ్చారు.

## తిరుపతిలో మెగా జాబ్‌మేళా నిర్వహించాలి



- సీడాప్ ఛైర్మన్ దీపక్ రెడ్డితో శాప్ ఛైర్మన్ రవినాయుడు
- స్కిల్ డెవలప్‌మెంట్ యూనివర్సిటీ ఏర్పాటుకు వినతి

విజయవాడ (చైతన్య రథం): విజన్-2047 సాకారం దిశగా యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు సహకరించాలని సీడాప్ ఛైర్మన్ జి దీపక్‌రెడ్డిని శాప్ ఛైర్మన్ అనిమిని రవినాయుడు కోరారు. విజయవాడలోని సీడాప్ కార్యాలయంలో ఛైర్మన్ దీపక్‌రెడ్డిని శాప్ ఛైర్మన్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఉద్యోగ, ఉపాధి కల్పనకు సంబంధించిన అంశాలపై ఇరువురూ చర్చించారు. తొలుత శాప్ ఛైర్మన్ రవినాయుడు మాట్లాడుతూ తిరుపతి పార్లమెంటు పరిధిలో సుమారు 2లక్షల మందికిపైగా విద్యార్థులు డిగ్రీ, పీజీ, ఇంజినీరింగ్‌లు పూర్తిచేసి నిరుద్యోగులుగా ఉన్నారన్నారు. తిరుపతికి మల్టీనేషనల్ కంపెనీలు, ఇండస్ట్రీలను తీసుకొచ్చి మెగా జాబ్‌మేళా నిర్వహించాలని, నిరుద్యోగులందరికీ ఉద్యోగాలు కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని విన్నవించారు. దీనికారణంగా తిరుపతిలో నిరుద్యోగుల సంఖ్య తగ్గుతుందని, యువతకు ఉపాధి కల్పించినవారమవుతామని వివరించారు. అలాగే తిరుపతి జిల్లాలో స్కిల్ డెవలప్‌మెంట్ యూనివర్సిటీని ఏర్పాటు చేసి యువతకు ఉపాధి శిక్షణ నైపుణ్యాలను పెంచేందుకు కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. దీనికి సంబంధించి ఇప్పటికే శ్రీకాళహస్తి నియోజకవర్గంలో 50 ఎకరాలకుపైగా భూమిని గుర్తించామన్నారు. సీడాప్ కూడా దీనిపై దృష్టి సారించి స్కిల్ డెవలప్‌మెంట్ యూనివర్సిటీ పనులను త్వరగా ప్రారంభించాలని ఆకాంక్షించారు. దీనిపై సీడాప్ ఛైర్మన్ కూడా సానుకూలంగా స్పందిస్తూ యువత భవితకు రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యత నిస్తుందని, తప్పనిసరిగా తిరుపతి పార్లమెంటులో మెగా జాబ్‌మేళా, స్కిల్ డెవలప్‌మెంట్ యూనివర్సిటీ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని బదులిచ్చారు. కార్యక్రమానికి ముందు సీడాప్ ఛైర్మన్ దీపక్‌రెడ్డిని శాప్ ఛైర్మన్ శాలువా కప్పి సత్కరించారు.

## అత్యుత్తమంగా ఏపీ స్పోర్ట్స్ పాలసీ

- క్రీడా వసతులు, ప్రోత్సాహకాలపై ప్రభుత్వం శ్రద్ధ
- క్రీడాంధ్రప్రదేశ్‌గా ఏపీని తీర్చిదిద్దుతాం
- యూనివర్సిటీల్లో ఉత్తమ క్రీడాసౌకర్యాలు
- జాతీయ పోటీల నిర్వహణకు ప్రభుత్వం కసరత్తు
- శాప్ ఛైర్మన్ అనిమిని రవినాయుడు

గుంటూరు (చైతన్య రథం): క్రీడల్లో ఆంధ్రప్రదేశ్‌ను అగ్రస్థానంలో నిలబెట్టాలనే ఉద్దేశంతో దేశంలోనే అత్యుత్తమంగా ఏపీ స్పోర్ట్స్ పాలసీని సీఎం చంద్రబాబు నాయుడు తీసుకొచ్చారని ఏపీ స్పోర్ట్స్ అథారిటీ ఛైర్మన్ అనిమిని రవినాయుడు అన్నారు. గుంటూరు ఆచార్య నాగార్జున యూనివర్సిటీలోని ఇండోర్ స్టేడియంలో నిర్వహించిన ఏపీ సీనియర్ అండ్ జూనియర్, క్యాడెట్ స్టేట్ జూడో ఛాంపియన్‌షిప్ పోటీలను ఇంటర్ నేషనల్ జూడో ఫెడరేషన్ రిఫరీ ఉమేష్ కుమార్ సింగ్‌తో కలిసి శాప్ ఛైర్మన్ రవినాయుడు శుక్రవారం ప్రారంభించారు. తొలుత క్రీడాకారులను పరిచయం చేసుకుని జ్యోతి ప్రజ్వలన చేసి జూడో పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రారంభోత్సవ సభలో శాప్ ఛైర్మన్ మాట్లాడుతూ ఖేలో ఇండియా గేమ్స్, ఏషియన్ గేమ్స్, నేషనల్ గేమ్స్ నిర్వహణకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని, ఆయా పోటీలను నిర్వహించేందుకు యూనివర్సిటీల్లో సైతం అంతర్జాతీయస్థాయి ప్రమాణాలతో క్రీడావసతులు కల్పిస్తుందని వెల్లడించారు. అంతర్జాతీయస్థాయిలో ఆంధ్రా క్రీడాకారులు రాణించాలనేది సీఎం చంద్రబాబునాయుడు లక్ష్యమని, దానికి అనుగుణంగా విద్యామంత్రి నారా లోకేష్ స్కూల్‌స్థాయి నుంచే క్రీడాకారులను తయారు చేసే విధంగా ప్రత్యేక ప్రణాళికలు, జీవోలు తీసుకొచ్చారన్నారు. క్రీడాకారుల ప్రయోజనార్థం కేవీకేలు, మల్టీపర్పస్ ఇండోర్ స్టేడియంలు, స్పోర్ట్స్ ఎరీనాల నిర్మాణాలను రాష్ట్ర ప్రభుత్వం వేగవంతం చేసిందన్నారు. నేషనల్స్ ఆడిన క్రీడాకారులందరికీ యూనిఫాం జాబ్స్ కల్పించేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తుందన్నారు. సీఎం చంద్రబాబునాయుడు ఆశయాలకు అనుగుణంగా క్రీడాకారులు అత్యుత్తమంగా రాణించాలని, తమకు కావాల్సిన క్రీడావసతులను కల్పించే విషయంలో ప్రభుత్వం కూడా ప్రత్యేక దృష్టి సారిస్తుందని వివరించారు. క్రీడాకారుల భవిష్యత్తే ధ్యేయంగా శాప్ పని చేస్తుందన్నారు. కార్యక్రమంలో ఫిజికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ పాల్‌కుమార్, ఏపీ జూడో అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.



# పదిసార్లు విద్యుత్ ఛార్జీలు పెంచింది జగన్ కాదా?




సాలూరు (చైతన్యరథం): జగన్ ప్రభుత్వంలో పది సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచి సిగ్గు లేకుండా వైసీపీ నేతలు ధర్నాలు చేస్తున్నారని మంత్రి గుమ్మడి సంధ్యారాణి విమర్శించారు. మనమే ఛార్జీలు పెంచి మనమే ధర్నా చేయటం ఏంటని వైసీపీ నేతలు అనుకుంటున్నారని చెప్పారు.

వైసీపీ అధినేత జగన్మోహన్ రెడ్డికి మతిభ్రమించిందని విమర్శలు చేశారు. విజయసాయిరెడ్డి బంధువుల నాసిరకం బొగ్గుతో విద్యుత్ సంస్థకు తీవ్ర నష్టం జరిగిందని చెప్పారు. విజయసాయిరెడ్డి అండ్ కో వేలాది కోట్లు దోచిన ఘనులని ఆరోపించారు. అధికారంలో ఉన్నప్పుడు తాడేపల్లి కొంప వదిలి రాని జగన్ ఇప్పుడు తగుదనమ్మ అంటూ బయలుదేరారని ఆక్షేపించారు. రైతులు ధాన్యం అమ్మిన మూడు గంటల్లో వారి ఖాతాలో నగదు జమ అవుతుందని స్పష్టం చేశారు. రాక్షస పాలన ఎలా ఉంటుందో మీరు చూపిస్తే ప్రజా రంజక పాలన ఎలా ఉందో చంద్రబాబు చూపిస్తున్నారని ఉద్ఘాటించారు. వైసీపీ ఐదేళ్ల పాలనలో జగన్ జల్సా పథకాలు అందరు చూశారని మంత్రి సంధ్యారాణి తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ప్రజల పట్ల జగన్ కు ఏమాత్రం చిత్తశుద్ధి లేదని దోచుకోవడమే తన లక్ష్యమన్నారు.

# ఏపీటీడీసీ ఛైర్మన్ విశాఖ జిల్లా పర్యటన


**•నేపాల్ ఎంబసీతో సమావేశమైన నూకసాని బాలాజీ**



విశాఖపట్నం (చైతన్యరథం): రెండు రోజులు పర్యటనలో భాగంగా విశాఖపట్నం పరిసర ప్రాంతాలలో టూరిజం ప్రాజెక్టులను సందర్శించి ఆయా యూనిట్లలో జరుగుతున్న ఆపరేషన్స్‌ను ఏపీటీడీసీ ఛైర్మన్ నూకసాని బాలాజీ పరిశీలించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ముందు చూపుతో ఇటీవల టూరిజం నూతన పాలసీని రూపొందించారని, తదనుగుణంగా ఆంధ్రప్రదేశ్ టూరిజంని ప్రపంచ విఖ్యాతం చేసేలా తమ వంతు కృషి చేస్తామని తెలిపారు. విశాఖ ప్రాంతాల్లో ప్రస్తుతం ఆపరేషన్స్‌లో ఉన్న యూనిట్లతో పాటు కొత్తగా పెట్టుబడిదారుల భాగస్వామ్యంతో చేపట్టబోయే నూతన ప్రాజెక్టు స్థలాలను సైతం పరిశీలించారు. వాటిని అభివృద్ధి చేయడానికి తగిన స్టేక్ హెూల్డర్స్‌ని ఎంపిక చేసి వారిని ఎంకరేజ్ చేస్తామని తెలిపారు. రిషికొండ బ్లూ ఫ్లాగ్ బీచ్‌లో సౌకర్యాలు మెరుగుపరచి ఉత్తమ ప్రమాణాలతో పర్యాటకులను మరింత ఆకర్షించేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ముఖ్యమంత్రి దార్శనికతకు అనుగుణంగా ప్రతి యూనిట్‌ని అభివృద్ధి చేసి ఆర్థిక స్వావలంబన సాధించే దిశగా కార్పొరేషన్‌ని ముందుకు నడిపిస్తామన్నారు. ఇందులో భాగంగా విశాఖలో నేపాల్ ఎంబసీ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొన్నారు. వారికి కావాల్సిన సౌకర్యాలు ఆంధ్రప్రదేశ్ టూరిజం కల్పిస్తుందని అలాగే ఆంధ్రప్రదేశ్ టూరిజం నేపాల్ లాంటి ఇరుగుపొరుగు దేశాలలో ప్రాచుర్యం పొందేలా కృషి చేస్తున్నామన్నారు. నేపాల్ అధికారులతో మాట్లాడి ఉభయులకు ఉపయోగపడే విధంగా కార్యచరణ రూపొందిస్తామన్నారు.

గత ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి దుర్మార్గపు, అనాలోచిత నిర్ణయాల ఫలితంగా రుషికొండప్యాలెస్ కోసం భారీగా నిధులు దుర్వినియోగం అయ్యాయని, ఆ ప్యాలెస్‌ను ఎలా ఉపయోగించాలనే విషయంపై ప్రభుత్వం సమాలోచనలు జరుపుతుందన్నారు. పెమ వెల్నెస్ సెంటర్, రిషికొండ ప్యాలెస్, రిషికొండ బ్లూ ఫ్లాగ్ బీచ్, మంగమారిపేట విశాఖ ట్రాన్స్పోర్ట్ యూనిట్, సన్ కాలేజ్ హెూటల్ మేనేజ్మెంట్, ఎర్రమట్టి దిబ్బలు కంటైనర్ రెస్టారెంట్, సాగర్ నగర్ అటవీ, పర్యాటక సైట్, బే వాచ్ తొట్లకొండ తదితర ప్రాంతాల్లో తాను పర్యటించనని మంగమారిపేటలో ఉన్న 17 ఎకరాలలో బీచ్ రిసార్ట్ ఏర్పాటు, తొట్లకొండ బీచ్‌లో వున్న 2.4 ఎకరాలతో పాటు మరో 3 ఎకరాలని అదనంగా ప్రొక్యూర్ చేసి, ఫుడ్ కోర్టు అండ్ రిసార్ట్ ఏర్పాటు చేయటం వంటి కార్యక్రమాలు పరిశీలిస్తున్నామన్నారు. ఈ పర్యటనలో ఛైర్మన్ తో పాటు ఏపీటీడీసీ అధికారులు పాల్గొన్నారు.

# రెవెన్యూ సదస్సుల్లో సమస్యలను పరిష్కరించుకోవాలి




విజయనగరం (చైతన్యరథం): ప్రభుత్వం రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తోందని జాయింట్ కలెక్టర్ ఎస్. సేతుమాధవన్ అన్నారు. ప్రజలు తమ భూసంబంధ సమస్యలపై ఈ సదస్సుల్లో దరఖాస్తులను అందజేసి తమ సమస్యలను తమ గ్రామంలోనే పరిష్కరించుకునే అవకాశం ఈ సదస్సుల ద్వారా ఏర్పడిందన్నారు. రెవెన్యూ సదస్సుల్లో వచ్చే వినతులపై ప్రజలకు అందించే సర్టిఫికెట్లు, ఇతర రెవెన్యూ సేవలకు ఫీజు మినహాయింపు లభిస్తుందన్నారు. జామి మండలం కుమరాంలో శు క్రవారం నిర్వహించిన రెవెన్యూ సదస్సులో జాయింట్ కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజల భూసమస్యలు తెలుసుకున్నారు. వాటిని ఎలా పరిష్కరించాలనే అంశంపై మండల స్థాయి అధికారులకు సూచనలు చేశారు. తహశీల్దార్ పాల్గొన్నారు.

# భవనంపై నుంచి పడి కూలీ మృతి... దర్యాప్తు చేస్తున్న పోలీసులు

పరవాడ (చైతన్యరథం): నిర్మాణంలో ఉన్న అపార్టుమెంట్ భవనంపై నుంచి కింద పడి ఒక కూలీ (కార్మికుడు) మృతి చెందాడు. ఈఘటన పరవాడ పోలీస్ స్టేషన్పరిధిలోని జీవీఎంసీ 13వ వార్డు దేశపాత్రుని పాలెంలో శుక్రవారం చోటుచేసుకుంది. పరవాడ సీఐ మల్లికార్జునరావు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. పార్వతీపురం మన్యంజిల్లా వీరఘట్టం మండలం కాసకెల్ల గ్రామానికి చెందిన సిహెచ్ నాగరాజు(46) మరికొంత కూలీలతో కలిసి దేశపాత్రునిపాలెంలోని నిర్మాణంలో ఉన్న అపార్టుమెంటు భవనం వద్ద కూలీగా పనిచేస్తున్నాడు. నాగరాజు కాలమ్ బాక్సు భవనం 4వ అంతస్తులోకి తీసుకెళ్లాడు. అయితే కాలమ్ బాక్సును అంతస్తులో బిగిస్తుండగా.. అదుపుతప్పి ప్రమాదవశాత్తు 4వ అంతస్తు నుంచి ఒక్కసారిగా కింద అంతస్తులో పడడంతో తీవ్రగాయాలయ్యాయి. వెంటనే క్షతగాత్రుడినికి చికిత్స నిమిత్తం నగరంలోని ఆసుపత్రికి తరలిస్తుండగా. మార్గమధ్యలో మృతిచెందాడు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కేజీహెచ్ మార్చురీకి తరలించారు. మృతుడి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఈమేరకు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.

# దశల వారీగా జీసీసీ భవనాలకు మరమ్మతులు

**• వెల్లడించిన రాష్ట్ర జీసీసీ ఛైర్మన్ కిడారి శ్రావణ్**



విశాఖపట్నం (చైతన్యరథం): రాష్ట్రంలో శిథిలావస్థకు చేరుకున్న జీసీసీ భవనాలను మరమ్మతులు దశలవారీగా చేపడుతున్నామని రాష్ట్ర జీసీసీ ఛైర్మన్ కిడారి శ్రావణ్ తెలిపారు. శుక్రవారం అనంతగిరి మండల కాశిపట్నం గ్రామంలో ఉన్న జీసీసీ బ్రాంచ్ కార్యాల నిత్యవసర వస్తువుల స్టాక్ గోడౌన్‌లను పరిశీలించారు.

ఈ సందర్భంగా కాశిపట్నం బ్రాంచ్ మేనేజర్ మురళీ ఛైర్మన్ దృష్టికి పలు అంశాలను తీసుకువెళ్లారు. ముఖ్యంగా డిపోలు నిర్వహిస్తున్న భవనాలు బ్రాంచి కార్యాలం గొడన్ వంటివి చాలావరకు శిథిలావస్థకు చేరుకున్నాయని వీటిని మరమ్మత్తులు చేయించక పోవడం వల్ల నిలువచేసే బియ్యం వంటివి పాడవుతున్నాయని ఛైర్మన్‌కి తెలిపారు. అల్లూరి జిల్లాలో ఐటీడిఏ సహకారంతో దశలవారీగా ఇవి మరమ్మతులు చేస్తామని అలాగే అవసరమైన చోట కొత్తవి నిర్మిస్తామని తెలిపారు. అదేవిధంగా జీసీసీ పరిధిలో ఖాళీలు ఎన్ని ఉన్నాయి. ఎంతమంది ఉన్నారు? అనే విషయంపై క్లుప్తంగా అడిగి తెలుసుకున్నారు.

అంతకుముందు శ్రావణ రాకను కాశీపట్నం గ్రామస్తులు సర్పంచ్ ఎంపీటీసీ సన్యాసిరావులు స్వాగతం పలికి పుష్పగుచ్చం అందించారు. అదేవిధంగా కాశీపట్నం గ్రామంలో పరిస్థితి చాలా దారుణంగా ఉందనే వారంకు ఒకరు మృతి చెందుతున్నారని ముఖ్యంగా శానిటేషన్ లేదనీ మంచినీళ్ళ క్లోరినేషన్ చేయడం లేదని అందువల్ల వింత జబ్బులు వస్తున్నాయని దీనిపై పంచాయతీ ఉన్నత అధికారులతో చర్చించాలని విజ్ఞప్తి చేశారు. అలాగే భీంపోలు జీసీసీ డిపో స్థలం అక్రమ గురవుతుందని గ్రామస్తులు చేశారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ మేనేజర్ తో పాటు గోడౌన్ సూపర్డెంట్ హేమలత, సేల్స్‌మాన్‌లు అప్పన్న దొర, భీమవరపు ముత్యాలు, అప్పలస్వామిలు, మండల ప్రధాన కార్యదర్శి ఆనందరావు మాజీ ఎంపీటీసీ కొండమ్మ మాజీ సర్పంచ్ శరణం దేవుడు, గ్రామస్తులు ఎర్రి బాబు, పుష్పానందం, రేవతి, దాలమ్మ, అంగరయ్య, సోనియా టీడీపీ నాయకులు శివ లక్ష్మణ్ ఎస్సి రాష్ట్ర ఆర్గనైజేషన్ కార్యదర్శి నిర్మల వైస్ సర్పంచ్ నరేంద్ర భీమరాజు తిరుపతిరావు సన్నీబాబు తదితరులు పాల్గొన్నారు. కాశీపట్నం గ్రామపంచాయతీ కార్యదర్శిగా ఇటీవల నియమించిన రామస్వామిని బదిలీ చేయాలనే గ్రామస్తులు జిసిసి ఛైర్మెన్ శ్రావణ్‌కి గ్రామస్తులు మరియు ప్రజాప్రతినిధులు లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేశారు. ముఖ్యంగా ఈ కార్యదర్శి ఇక్కడ గతంలో విధులు నిర్వహించినప్పుడు అనేక అక్రమాలు చేసి సస్పెండ్ గురై సుమారు ఏడాది పాటు ఉద్యోగం లేకుండా ఉన్నారని అటువంటి కార్యదర్శుని మరలా కాశీపట్నం పంచాయతీ లో ఏ విధంగా ఉన్నతాధికారులు నియమించారని ఇటువంటి ప్రభుత్వ ఉద్యోగుల వలన వ్యవస్థ పాడవుతుందని ఫిర్యాదుల పేర్కొన్నారు. తక్షణం ఈ కార్యదర్శిని బదిలీ చేయాలనే లేకపోతే భవిష్యత్తులో భారీ ఆందోళన కాశీపట్నం పంచాయతీ నుంచి చేపడతామని ఫిర్యాదు చేశారు.

# ఎన్నికల హామీలు అమలు చేస్తాం : బగ్గురమణమూర్తి

నరసన్నపేట (చైతన్యరథం): ఎన్నికల ముందు ఓటరు ప్రజలకు ఇచ్చిన హామీలను దశలవారీగా పరిష్కరిస్తున్నామని ఎమ్మెల్యే బగ్గురమణమూర్తి తెలిపారు. గురువారం దీర్ఘాశి, చీడివలస, సన్యాసినరాజుపేట, తోటాద, ఇలపందపేట, జొన్నయ్యపేట, గవరమ్మపేట, గ్రామాల్లో మంజూరుచేసిన రహదారిపనులకు శంకుస్థాపన చేశారు. కార్య క్రమంలో నాయకులు డోలజగన్, ముద్దాడభైరాగినాయుడు, ఎంవీ నాయుడు, రోణంకికృష్ణం నాయుడు, సూరపునారాయణదాస్, ధర్మాన తేజ పాల్గొన్నారు. బాడీ బిల్డింగ్ పోటీల్లో రాణించేందుకు నిరంతరం కృషి చేయాలని ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి కోరారు. జాతీయ స్థాయిలో ఇటీవల నిర్వహించిన పోటీల్లో బంగారు పతకం సాధించిన పోగోటి సతీష్‌కుమార్ ఎమ్మెల్యేను గురువారం తన క్యాంపు కార్యాలయంలో కలిశారు. ఈసందర్భంగా మాట్లాడు తూ అంతర్జాతీయ పోటీల్లో రాణించి దేశకీర్తిప్రతిష్టలను పెంచేందుకు నిరంతరం సాధన చేయాలన్నారు. కార్యక్రమంలో వెంకట్రావు, విశ్రాంతి ఉపాధ్యాయులు పోగోటి అప్పలనాయుడు, చెట్టు కృష్ణమూర్తి పాల్గొన్నారు.



# సీనియర్ కార్యకర్త పాడె మోసిన ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు



గోపాలపురం (చైతన్యరథం): తెలుగు దేశం పార్టీ ఆవిర్భావం నుంచి కష్టపడి పని చేసిన మండలంలోని సాగిపాడుకు చెందిన సీనియర్ నేత పంది సోమరాజు(70) గురువారం ఉదయం గుండె పోటుతో స్వగ్రామంలో మృతి చెందారు. ఆయన గతంలో మండల పార్టీ ఉపాధ్యక్షుడిగా, గ్రామ కమిటీ అధ్యక్షుడిగా, బీసీ సెల్లో పని చేశారు. ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు ఆయన మృతదేహానికి నివాళి అర్పించి, పాడె మోశారు. పార్టీ కోసంతో ఎంతో కష్టపడిన సోమరాజు రుణం ఈ విధంగా తీర్చుకున్నానని ఎమ్మెల్యే అన్నారు. ఆయన కుటుంబానికి అండగా ఉంటానని హామీ ఇచ్చారు. మండలంలోని తెదేపా నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలివచ్చి సోమరాజు మృత దేహానికి దర్శించుకొని నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కొర్లపాటి రాము, కాకర్ల జగదీష్, జ్యేష్ఠ శ్రీనివాసరావు, మద్దిపాటి రమేష్బాబు, వేముల నాగరాజు, అనిల్కుమార్, మోహన్రావు, జ్యేష్ఠ శ్రీధర్, గన్నిరాజు తదితరులు పాల్గొన్నారు.

# సమన్వయంతో పనిచేద్దాం

- నేతలకు పిలుపునిచ్చిన టీడీపీ నేత జ్యోతుల నెహ్రూ



గోకవరం (చైతన్యరథం): గోకవరం మండలం తెలుగుదేశంపార్టీ ముఖ్య నాయకుల సమావేశం శుక్రవారం సూదికొండలో నిర్వహించారు. మండల పార్టీ అధ్యక్షులు మంగరౌతు రామకృష్ణ అధ్యక్షత జరిగిన ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జ్యోతుల నవీన్ హాజరయ్యారు. మండలంలోని అన్ని గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, గ్రామాల సమస్యలపై జ్యోతుల నవీన్ చర్చించారు. అనంతరం జ్యోతుల నవీన్ మాట్లాడుతూ... మండలంలో అధిక సంఖ్యలో టీడీపీ సభ్యత్వాలు నమోదు చేయించాలని, గ్రామ సమస్యలు, ప్రజా సమస్యలు తెలుసుకుని తన దృష్టికి తీసుకురావాలని కోరారు. ఆ సమస్యలు పరిష్కారానికి కృషి చేయాలని, గ్రూపు రాజకీయాలు లేకుండా అందరూ కలిసి ముందుకు సాగాలన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు సమర్థులైన నాయకులను అభ్యర్థులుగా నిలబెట్టుకుందామని, కష్టపడి పనిచేసి పార్టీకి మంచిపేరు తీసుకొద్దామని అన్నారు. గతం నుంచి మనతో పని చేసిన వారు, ఎన్నికల ముందు మన నాయకత్వాన్ని బలపరుస్తూ వచ్చిన వారిని బ్యాలెన్స్ చేసుకుంటూ పనిచేస్తానని, సమన్వయంతో పనిచేద్దామని నవీన్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్వీఎస్ అప్పలరాజు, సూరంపాలెం ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ ఉంగరాల రాము, అడప భరత్ బాబు, కాకినాడ జిల్లా డాక్టర్స్ విభాగం అధ్యక్షులు డాక్టర్ పాలూరి బోసు బాబు, జనపరెడ్డి సుబ్బారావు, ఘూజింగం సత్తిబాబు, దాసరి తమన్న దొర, బదిరెడ్డి అచ్చన్న దొర, గోకవరం ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు రాయవరపు శ్రీను, కామరాజుపేట సర్పంచ్ అడపా వెంకట్రావు, బత్తుల సత్తిబాబు, గోకవరం మండలం సర్పంచులు, ఎంపీటీసీలు, మండల ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు

పెనుమంట్ర (చైతన్యరథం): పశ్చిమగోదావరి జిల్లా పెనుమంట్ర మండలం మార్టేరు శ్రీ వేణుగోపాల ఆడిటోరియంలో ఏర్పాటు చేసిన ప్రజాదర్బార్ కార్యక్రమానికి ఎమ్మెల్యే పితాని హాజరై మాట్లాడారు. వైసీపీ వాలంటరీ వ్యవస్థ పేరుతో కుటుంబాల్లో కలహాలు రేపి అవహేళన చేసిందన్నారు. రేషన్ కార్డులో మార్పులు, కొత్త రేషన్ కార్డులు దరఖాస్తు అర్హత ఉన్న ప్రతి ఒక్కరు దరఖాస్తు చేసుకోవాలన్నారు. అర్హత కలిగిన వృద్ధాప్య, వికలాంగు, ప్రతీ పెన్షన్ను క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి మంజూరు చేస్తామన్నారు.



# భూ సమస్యలు పరిష్కరించడమే లక్ష్యంగా రెవెన్యూ సదస్సులు



ముదినేపల్లి (చైతన్యరథం): కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే "మీ భూమి - మీ హక్కు" అనే కార్యక్రమాన్ని చేపట్టిందని రెవెన్యూ ప్రధాన కార్యదర్శి ఆర్పీ సిసోడియా తెలిపారు. ముదినేపల్లి మండలం పెద్ద పాలపర్రులో శుక్రవారం రెవెన్యూ సదస్సు జరిగింది. ఈ సదస్సుకు ఆర్పీ సిసోడియా హాజరై మాట్లాడారు. 33 రోజుల పాటు రెవెన్యూ సదస్సులు జరుగుతాయన్నారు.

17600 గ్రామాల్లో సదస్సులు ఏర్పాటు చేశామని తెలిపారు. సమస్యలు తెలుసుకుని వచ్చిన అర్జీలు పరిష్కరించడం జరుగుతుందని అన్నారు. ఇప్పటివరకు రాష్ట్రంలో 1, 25000 అప్లికేషన్లు వచ్చాయని తెలిపారు. రెవెన్యూ సదస్సులో దీర్ఘకాలిక భూ సమస్యలు ఎక్కువగా తమ దృష్టికి వచ్చాయని చెప్పారు. చిన్న చిన్న భూ సమస్యలు ఈ రెవెన్యూ సదస్సుల వల్ల పరిష్కారం చేయగలుగుతున్నామని అన్నారు. కైకలూరు నియోజకవర్గంలో వందలాది ఎకరాలు అసైన్డ్మెంట్ ల్యాండ్స్, మిలిటరీ భూములు, పొలిటికల్ సబ్ ల్యాండ్స్ సైతం అనవసరంగా 22ఏ జాబితాలో చేర్చామని అన్నారు. కైకలూరు నియోజకవర్గంలో ఆరు సమస్యలు ఉన్నాయని వీటి మీద రాబోయే కాలంలో దృష్టి పెట్టి త్వరగా పరిష్కరించేలా చర్యలు తీస్కోకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏలూరు జిల్లా జాయింట్ కలెక్టర్ ధాత్రి రెడ్డి, కైకలూరు ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్ పాల్గొన్నారు

# జగన్ ఇంటి ముందే వైసీపీ శ్రేణులు ధర్నాలు చేయాలి

పాలకొల్లు (చైతన్యరథం): మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్రెడ్డిపై మంత్రి నిమ్మల రామానాయుడు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. జగన్ ఐదేళ్ల అరాచక పాలనతో విద్యుత్ రంగాన్ని సర్వనాశనం చేసి ప్రజలపై భారం మోపారని మండిపడ్డారు. పాలకొల్లు నియోజకవర్గంలో మూడు గ్రామాల్లో రూ.3 కోట్లతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు శుక్రవారం నాడు మంత్రి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా నిమ్మల మాట్లాడుతూ.. తొమ్మిది సార్లు విద్యుత్ ఛార్జీలు పెంపుతో పాటు ట్రూ ఆఫ్ చార్జీలు అంటూ 16 వేల కోట్లు ప్రజలపై భారం మోపింది జగన్ అని అన్నారు. జన్కో నుంచి ఐదు రూపాయలకే యూనిట్ కరెంటు లభించే అవకాశం ఉండగా కమిషన్ల కోసం రూ. ఎనిమిది నుంచి 14 రూపాయలకు జగన్ కొనుగోలు చేశారని విమర్శించారు. ప్రజలపై విద్యుత్ భారాన్ని మోపిన జగన్ ఇంటి ముందే వైసీపీ శ్రేణులు ధర్నాలు చేయాలన్నారు. ఏపీలో విద్యుత్ లోటును 2014- 19 ఐదేళ్లలో మిగులు విద్యుత్ రాష్ట్రంగా మార్చిన ఘనత చంద్రబాబుది అని అన్నారు. గత చంద్రబాబు పాలనలో విద్యుత్ ఛార్జీలను పెంచకపోవడమే కాకుండా నాణ్యమైన విద్యుత్ను అందించామని మంత్రి నిమ్మల రామానాయుడు పేర్కొన్నారు.




# రైతు సంక్షేమానికి పాటుపడాలి : ముప్పిడి వెంకటేశ్వరరావు



కొవ్వూరు (చైతన్యరథం): కుమారదేవం పంపింగ్ స్కీమ్ నూతన పాలకవర్గ సభ్యులు రైతులు సంక్షేమానికి పాటుపడాలని ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు. కొవ్వూరు మండలం కుమారదేవం పంపింగ్ స్కీమ్ నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకారం గురువారం నిర్వహించారు. పంపింగ్ స్కీమ్ అధ్యక్షుడిగా గౌరిజాల సురేష్, ఉపాధ్యక్షులుగా యనమదల శివరామకృష్ణ ప్రసాద్, కార్యదర్శిగా జీవీవీ సత్యనారాయణ ప్రసాద్, మరో ఎని మిది మంది సభ్యులుగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడు తూ రైతులు పంటలు పండిస్తేనే ప్రతిఒక్కరికి అన్నం దొరుకుతుందని, టీడీపీ ఆవిర్భావం నుంచి రైతు సంక్షేమానికి పాటు పడుతోందన్నారు. కార్యక్రమంలో ద్విసభ్య కమిటీ సభ్యులు కంటమణి రామకృష్ణారావు, జొన్నలగడ్డ సుబ్బరాయచౌదరి, ఎంపీపీ కాకర్ల నారాయుడు, సూరపనేని చిన్ని, పట్టికూటి వెంకటేశ్వరరావు, సూర్యదేవర రంజిత్ పాల్గొన్నారు.

రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న హెల్త్ అసిస్టెంట్లకు ఉద్యోగ భద్రత కల్పించాలని ఆ సంఘ నాయకులు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావును కోరారు. ఈ మేరకు బ్రాహ్మణగూడెంలో ఆయనను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... హెల్త్ అసిస్టెంట్లను ఉద్యోగాల నుంచి తొలగించడంతో తీవ్ర ఆందోళనలో ఉన్నా మని, ముగ్గురు ఇప్పటికే ప్రాణాలు కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. 22 సంవత్సరాల పాటు ఉద్యోగం చేసి వీధిన పడిన హెల్త్ అసిస్టెంట్లను ప్రభుత్వం ఆదుకోవాలని సంఘ నాయకులు రాజశేఖర్, డీవీ రామకృష్ణ కోరారు.

# గోదావరి తీరానికి విదేశీ పక్షులు

ఆలమూరు (చైతన్యరథం): వేల కిలోమీటర్ల దూరం నుంచి వచ్చిన విదేశీ పక్షులు ఆలమూరు, జొన్నాడ గోదావరి తీరంలోని లంక భూముల్లో సందడి చేస్తున్నాయి. ఏటా నవంబరులో కనిపించే అతిదమైన విహంగాలు ఈసారి డిసెంబరుకు వచ్చాయి. తలపై చారలు, పెద్ద రెక్కలతో ఉండే వీటిని 'బార్ హెడెడ్ గూస్'గా పిలుస్తారు. ఇవి సముద్ర మట్టానికి మూడు వేల అడుగుల ఎత్తులో ఎగురుతాయి. రోజుకు 1600 కి.మీల దూరం అలుపెరగకుండా పయనించడం వీటి ప్రత్యేకత. హిమాలయాల అవల నుంచి గోదావరి తీరానికి వలస వచ్చాయని, కోసిన వరి పొలాలు, చిత్తడి నేలల్లో ఆహారం కోసం అన్వేషిస్తుంటాయని రాజమహేంద్రవరానికి చెందిన ప్రముఖ వైల్డ్ లైఫ్ ఫొటోగ్రాఫర్ ఉప్పులూరి సురేష్ కుమార్ తెలిపారు.



# అగ్నిప్రమాద బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే గళ్ళా మాధవి సాయం

గుంటూరు (చైతన్యరథం): పశ్చిమ నియోజకవర్గంలోని గుజ్జనగుండ్లలో లూథరన్ చర్చి వద్ద గురువారం ఓ ఇంటిలో అగ్ని ప్రమాదం సంభవించి నష్టపోయిన బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే గళ్ళా మాధవి శుక్రవారం తన వంతు ఆర్థిక సహాయాన్ని బాధిత కుటుంబానికి అందించారు. కుటుంబ సభ్యులకు దుస్తులు, పిల్లలకు స్కూల్ బ్యాగ్‌లను అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ... అగ్ని ప్రమాదంలో సర్వం కోల్పోయి కట్టుబట్టలతో రోడ్డుపై నిలిచిన బాధితులకు తన వంతుగా ఆర్థిక సహాయాన్ని అందజేశానని, ప్రభుత్వం తరపున నష్టపరిహారాన్ని త్వరగా వచ్చేలాగా చూస్తానని మాధవి హామినిచ్చారు. అగ్ని ప్రమాదం సంభవించిన వెంటనే స్పందించి, నేరుగా తమ ఇంటికి వచ్చి తమ కుటుంబానికి భరోసా ఇచ్చి, ఆర్థిక సహాయం అందించిన ఎమ్మెల్యే గళ్ళా మాధవికి తమ కుటుంబం రుణపడి ఉంటుందని బాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమములో డివిజన్ అధ్యక్షులు సింగంశెట్టి వీరయ్య, ప్రభుదాస్, నిరీక్షణ రావు, గుంటుపల్లి శేషగిరిరావు తదితరులు పాల్గొన్నారు.



# ఎమ్మెల్యే పేరుతో మోసాలకు పాల్పడుతున్న రౌడీషీటర్

పట్టాభిపురం (చైతన్యరథం): ఎమ్మెల్యే గళ్లా మాధవి పేరు చెప్పి మోసాలకు పాల్పడుతున్న రౌడీషీటర్ పై పట్టాభిపురం పోలీసులు కేసులు నమోదు చేశారు. భాగ్యనగర్కు చెందిన గోరంట్ల మాలకొండయ్య ఎమ్మెల్యే మాధవి పేరు చెప్పి వసూళ్లకు పాల్పడుతున్నారు. ఇది తీవ్రంగా పరిగణించిన ఎమ్మెల్యే మాధవి తగిన చర్యలు తీసుకోవాలని పోలీసులను ఆదేశించారు. ఎమ్మెల్యే తనకు తెలుసని..ప్రభుత్వ ఉద్యోగాలు ఇప్పిస్తామని మాలకొండయ్య రూ.18 లక్షలు వరకు వసూలు చేసి మోసం చేశాడని గుజ్జనగుండ్లకు చెందిన షేక్ మహమ్మద్ ఆరిఫ్ పట్టాభిపురం పోలీసులకు ఫిర్యాదు చేశాడు. తేజ అనే వ్యక్తి దగ్గర కారు తీసుకొచ్చి... తనవద్ద పెట్టి రూ.1.3 లక్షలు తీసుకుని మోసం చేశాడని తుపానునగర్కు చెందిన షేక్ ఖాసిం సైదా పోలీసులకు ఫిర్యాదు చేశారు. తన పేరు చెప్పి ఎవరైనా ఇలా మోసాలకు పాల్పడుతుంటే వెంటనే తమ దృష్టికి తీసుకు రావాలని ఎమ్మెల్యే మాధవి ప్రజలకు సూచించారు. ఇటువంటి మోసగాళ్ల మాటలు నమ్మి మోసపోవద్దని ఆమె పేర్కొన్నారు.

# పేదల పాలిట సీఎంఆర్‌ఎఫ్ ఓ వరం : శ్రీరాంరాజగోపాల్



జగ్గయ్యపేట (చైతన్యరథం): పేద ప్రజలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఒక వరం లాంటిదని, అనారోగ్యం బారిని పడిన, వైద్య చికిత్సలు చేయించుకున్న బాధితులకు సీఎం చంద్రబాబునాయుడు నాయకత్వంలో తక్షణమే అందిస్తున్న సీఎం రిలీఫ్ ఫండ్ చేయూతగా నిలుస్తుందని శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ తాతయ్య అన్నారు. జగ్గయ్యపేట మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన పోతుమర్తి శ్రీహరి, అరమాన మౌనిక, జంగాల గురు ప్రసాద్, మాలవత్ బాలాజీ, అనుమంచిపల్లి గ్రామానికి చెందిన గూటి శివ నాగమణి, చిలకల్లు గ్రామానికి చెందిన దొంగల శ్రీనివాసరావు, షేక్ కరీంభీ, దేవిరెడ్డి గోవిందరెడ్డి, అన్నవరం గ్రామానికి చెందిన గుడాటి కృష్ణ, బండిపాలెం గ్రామానికి చెందిన అల్లూరి రాణి, అగ్రహారం గ్రామానికి చెందిన కోలా గౌరీ దీక్షిత, షేర్ మహమ్మద్ పేట గ్రామానికి చెందిన సయ్యద్ సమీనా, గండ్రాయి గ్రామానికి చెందిన గణితి ఉష, బూదవాడ గ్రామానికి చెందిన గుగులోతు లలిత, బలుసుపాడు గ్రామానికి చెందిన అమ్మనబోయిన దీవెనరావు, తిరుమలగిరి గ్రామానికి చెందిన వడ్లమూడి ఉదయశ్రీ, జగ్గయ్యపేట పట్టణానికి చెందిన దేవరశెట్టి శ్రీరాములు, మారేపల్లి శాంతమ్మ, జైని జ్వాలశ్రీ, బాణావత్ వెంకయ్య, కుంచపు పద్మావతి, ఉప్పతల వెంకట్రావు, షేక్ నూర్జహాన్, జెట్టి ఎల్లయ్య, తుమ్మదపు శ్రీనాథ్, కొప్పాకుల పుష్పావతి,పఠాన్ ఉస్మాన్ ఖాన్, మేకల అశ్విని లు హాస్పిటల్‌లో వైద్యం చేయించుకుని ఆ బిల్లులను శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ సహాయంతో సీఎంఆర్‌ఎఫ్‌కి దరఖాస్తు చేసుకున్నారు. వారికి సీఎం సహాయ నిధి నుండి మంజూరైన చెక్కులను శుక్రవారం ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య ఆయన నివాసంలో బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రైతు సంఘం నాయకులు కౌతారు సత్యనారాయణ ప్రసాద్, జగ్గయ్యపేట మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కట్టా వెంకట నరసింహారావు,దర్శి విజయ నరసింహారావు, కౌన్సిలర్ నకిరకంటి వెంకట్, పసుపులేటి శ్రీనివాసరావు, మల్లెల కొండ, నలజాల రాజు, గుమ్మ మధు, పల్లెబోయిన నాగరాజు, వంగూరి కోటేశ్వరరావు, గుడారు నాగర్జున, గండు కిషోర్, బొప్పాల మనోజ్, బొలిగొర్ల కోటయ్య, ఇంటూరి రఘు, సామినేని రామకృష్ణ, షేక్ షబ్బు తదితరులు పాల్గొన్నారు.

# సాగునీటిని విడుదల చేసి ఆరుతడి పంటలను రక్షించండి

● జలవనరుల శాఖ ఇ.ఎన్.సి. ఎం.వెంకటేశ్వరరావుకు విజ్ఞప్తి చేసిన ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు



విజయవాడ (చైతన్యరథం): ఉమ్మడి కృష్ణాజిల్లా నాగార్జునసాగర్ ఎడమకాలువ 3వ జోన్‌లో ప్రస్తుతం ఉన్న ఆరుతడి పంటలను రక్షించటానికి సాగర్ జలాలను వెంటనే విడుదల చేయించాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జలవనరులశాఖ ఇంజనీర్ ఇన్‌చీఫ్, ఇరిగేషన్ ఎం.వెంకటేశ్వరరావుకు నాగార్జునసాగర్ ఎడమకాలువ ప్రాజెక్టు కమిటీ వైస్‌ఛైర్మన్, సాగునీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు విజ్ఞప్తి చేశారు. ఇటీవల సాగునీటి సంఘాల ఎన్నికల్లో వైస్ ఛైర్మన్‌గా తాను ఎన్నికైన నేపథ్యంలో శుక్రవారం 3వ జోన్లోని చివరి ప్రాంతానికి సంబంధించిన మడిచర్ల డిస్ట్రిబ్యూటరీకమిటీ ఛైర్మన్ దేవినేని సత్యనారాయణ, నున్న డిస్ట్రిబ్యూటరీ కమిటీ ఛైర్మన్ పామర్తి శ్రీనివాసరావులతో కలిసి జలసౌధ కార్యాలయంలో ఇ.ఎన్.సి. ఎం.వెంకటేశ్వరరావును మర్యాదపూర్వకంగా కలిశారు. ఉమ్మడి కృష్ణాజిల్లా నాగార్జునసాగర్ ఎడమకాలువ పరిధిలో గన్నవరం, నూజివీడు, దెందులూరు, తిరువూరు, మైలవరం, నందిగామ, జగ్గయ్యపేట నియోజకవర్గాలలో 2.36 లక్షల ఎకరాల్లో మామిడి, పొగాకు, మిర్చి, పత్తి, జొన్న, మొక్కజొన్న, వేరుశనగ, మినుము తదితర ఆరుతడి పంటలను ఆయకట్టుదారులు సాగు చేశారని, రాష్ట్ర ప్రభుత్వం నవంబరు మాసంలో చేసిన విజ్ఞప్తి మేరకు నాగార్జునసాగర్ ఎడమకాలువకు డిసెంబరు, జనవరి మాసాల్లో 12 టీఎంసీల సాగునీరు విడుదల చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాకులపాడు డిస్ట్రిబ్యూటరీ కమిటీ ఛైర్మన్ కొమ్మారెడ్డి రాజేష్, ఆయకట్టుదారులు లింగం నవీన్, మొవ్వా వంశీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# జగన్ అవినీతి కారణంగానే విద్యుత్‌ఛార్జీల భారం

● ఐదేళ్లలో 10 సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచి ప్రజల నడ్డివిరిచి వసూల్ చేసింది రూ.32,166 కోట్లు



చిలకలూరిపేట (చైతన్యరథం): క్షవరం అయితే వివరం వస్తుంది అంటారు పెద్దలు... ప్రజలు కర్రుకాల్చి వాతపెట్టినా జగన్‌రెడ్డికి ఇంకా వివరం లేదు, తత్వం బోధపడలేదు అనేదానికి ఆయన, వైసీపీ నేతలు కార్యకర్తలు నేడు చేస్తున్న ధర్నాలు, నిరసనలే నిదర్శనమని మాజీ మంత్రి, చిలకలూరిపేట శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు వ్యాఖ్యానించారు. తనకు మాత్రమే అచ్చొచ్చే పిచ్చి చేష్టలు, చర్యలతో జగన్ మరోసారి తుగ్లక్‌కి తానేమీ తీసిపోనని నిరూపించుకున్నాడు. 2014-19 మధ్య విభజనానంతర రాష్ట్రాన్ని మిగులు విద్యుత్‌లో నిలిపిన చంద్రబాబు... డిస్కమ్‌లు, విద్యుత్ తయారీ సంస్థలు, ప్రజలపై ఎలాంటి భారం వేయకుండా నాణ్యమైన విద్యుత్‌ను రాష్ట్రానికి అందించిన ఘనత చంద్రబాబుదని ప్రత్తిపాటి తెలిపారు.

2019లో జగన్ అధికారలోకి వచ్చి రాగానే పీపీపీ (పవర్ పర్చేస్ అగ్రిమెంట్స్)ల రద్దు నిర్ణయంతో రాష్ట్ర విద్యుత్ రంగం నడ్డి విరిచేశాడు. అంతులేని తన ధనాశతో రాష్ట్ర విద్యుత్ రంగాన్ని కుదేలు చేసింది కాక, అవినీతి చర్యలతో అమెరికా కోర్టుల్లో కూడా తనపేరు మారు మోగేలా చేశాడు. మొత్తంగా రాష్ట్ర పాలనా పగ్గాలు చేపట్టింది మొదలు దిగిపోయేలోపు విద్యుత్ రంగానికి, ప్రజలకు జగన్ చేసిన నష్టం అక్షరాలా రూ.1,29,503 కోట్లు. ఇందులో 2019-2024లో పెంచిన విద్యుత్ ఛార్జీలు, ట్రూఅప్, సర్‌ఛార్జీల మోత, డిస్కమ్‌లు, పంపిణీ సంస్థలపై పడ్డ భారం, విద్యుత్ కొనుగోళ్లలో మోసాలు, ప్రజలపై వేసిన భారాలున్నాయని ప్రత్తిపాటి ఆవేదన వ్యక్తం చేశారు. జగన్ జమానాలో విద్యుత్ సంస్థల అప్పులే రూ.50వేల (49,596) కోట్లకు పెరిగాయి. ఈ విధంగా అప్పులు చేసి.. ఎక్కువ ధరకు ప్రైవేటు సంస్థల నుంచి కొనుగోళు జరిపి, జనాన్ని వీర లెవల్లో బాదేసి కోతలు లేకుండా నాణ్యమైన విద్యుత్ ఇచ్చాడా అంటే అదీ లేదు. తండ్రి హయాంలో పవర్, క్రాప్ హాలిడేలు ప్రకటిస్తే, కొడుకు దెబ్బకు ఏపీ ఎలక్ట్రిసిటీ వ్యవస్థ శాశ్వత నిద్రలోకి చేరే దుస్థితి దాపురించింది. తన హయాంలో విద్యుత్ వినియోగదారుల నుంచి రూ. 32,166 కోట్లను (వివిధ రకాల చార్జీలతో కలిపి) ముక్కు పిండి వసూలు చేసిన, నయా దోపిడీదారు సిగ్గులేకుండా ఇప్పుడు ధర్నాలు, ర్యాలీలు అంటూ ప్రజల్ని తప్పుదారి పట్టించడం మాజీ ముఖ్యమంత్రి బురద జల్లుడు రాజకీయంలో భాగమే అని శాసన సభ్యులు పుల్లారావు తెలిపారు.

# మన్మోహన్ సింగ్ సేవలు చిరస్మరణీయం

● మాజీ ప్రధాని భౌతికకాయానికి నివాళులర్పించిన ఎంపీ కేశినేని శివనాథ్



ఢిల్లీ/విజయవాడ (చైతన్యరథం): ప్రధానమంత్రిగా, కేంద్ర ఆర్థికశాఖ మంత్రిగా, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) గవర్నర్ గానే కాకుండా ఆర్థికవేత్తగా దేశానికి డాక్టర్ మన్మోహన్‌సింగ్ అందించిన బహుముఖ సేవలు చిరస్మరణీయం. దేశానికి మన్మోహన్ సింగ్ మరణం తీరని లోటు అని విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ అన్నారు. శుక్రవారం ఢిల్లీలోని మాజీ ప్రధాన మంత్రి మన్మోహన్‌సింగ్ నివాసంలో ఆయన పార్థివదేహానికి ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు, సహచర ఎంపిలతో కలిసి ఎంపి కేశినేని నివాళులర్పించి, శ్రద్ధాంజలి ఘటించారు. మన్మోహన్ సతీమణి గురుశరణ్ కౌర్‌తో పాటు కుటుంబ సభ్యులకు ఎంపి కేశినేని శివనాథ్ తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఆర్థిక సంస్థరణలకు పెద్దపీట వేయటంతో పాటు దేశంలో పలు రంగాల్లో కీలకమైన సంస్కరణలకు శ్రీకారం చుట్టిన మన్మోహన్‌సింగ్ మృతి దిగ్భ్రాంతి కలిగించిందన్నారు. దేశంలోని గొప్ప ఆర్థికవేత్తల్లో మన్మోహన్‌సింగ్ ఒకరని కొనియాడారు. దేశం గొప్ప దార్శనికుడ్ని కోల్పోయిందని పేర్కొన్నారు. బహుముఖ ప్రజ్ఞాశాలిగా భారతదేశ ఆర్థిక వ్యవస్థ పురోభివృద్ధికి విశేషమైన కృషి చేసిన మన్మోహన్‌సింగ్ పార్టీలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజల మన్ననలను పొందారన్నారు. మన్మోహన్‌సింగ్ దేశానికి చేసిన ఎనలేని సేవలు ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలుస్తాయని తెలిపారు.

# జగన్‌రెడ్డి ధనదాహం వల్లే విద్యుత్ ఛార్జీల భారం : దేగల

గుంటూరు (చైతన్యరథం): తుగ్లక్ చర్యల్లో వైఎస్ జగన్‌రెడ్డి మరో మైలురాయిని దాటారని ఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రీయల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ దేగల ప్రభాకర్ అన్నారు. జగన్‌రెడ్డి తాను పెంచిన విద్యుత్ చార్జీలపై తానే ధర్నాకు పిలుపునిచ్చారని ఎద్దేవా చేశారు. విద్యుత్ ఛార్జీల పెంపు ప్రతిపాదన జగన్‌రెడ్డి హయాంలోనే జరిగిందని ఆరోపించారు. వైసీపీ అధికారంలో ఉన్నప్పుడే ఛార్జీలను పెంచాలని డిస్కంలు ఈఆర్సీని కోరాయని, 10 సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచిన వైసీపీకి ధర్నా చేసే నైతిక హక్కు లేదని మండిపడ్డారు. గత ఎన్నికల్లో ప్రజలు ఇచ్చిన షాక్‌కు అయినా జగన్‌రెడ్డి కోలుకుంటారు అనుకుంటే, ఇంకా అదే పంథాలో కొనసాగుతున్నారని పేర్కొన్నారు. 2019లో తెలుగుదేశంపార్టీ అధికారం కోల్పోయిన నాటికి రాష్ట్రాన్ని మిగులు విద్యుత్ రాష్ట్రంగా జగన్‌రెడ్డికి అందించారన్నారు. గత ఐదేళ్లలో అనాలోచిత నిర్ణయాలతో రాష్ట్రాన్ని అధోగతి పాలు చేశాడని విమర్శించారు.

# నెల్లూరులో ఈఎస్ఐ హాస్పిటల్‌కు గ్రీన్‌సిగ్నల్

◆ స్థల పరిశీలన చేసిన అధికారుల బృందం

◆ ఇటీవల ఢిల్లీలో కేంద్ర మంత్రి మన్‌సుఖ్ మాండవీయను కలిసిన ఎంపీ వేమిరెడ్డి

◆ హాస్పిటల్ ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి

◆ ఫలించిన ఎంపీ ప్రయత్నం

◆ స్థల పరిశీలనతో మరో ముందడుగు



నెల్లూరు, (చైతన్యరథం): నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి అవిశ్రాంతంగా చేసిన కృషి ఫలించింది, నెల్లూరుకు కార్మిక రాజ్యబీమా సంస్థ( ఈఎస్ఐ) కార్యాలయాన్ని తీసుకురావాలని ఆయన ఆది నుండి ప్రయత్నం చేస్తున్నారు. అందులో భాగంగా ఆయన దేశరాజధాని ఢిల్లీలో సంబంధిత శాఖల మంత్రిని, ఉన్నతాధికారులను కలిసి తన వంతుగా పదేపదే గుర్తు చేస్తూ వచ్చారు. ఎట్టకేలకు ఆయన ప్రయత్నాలు ఫలించాయి. విన్నపాలు కార్యరూపం దాల్చాయి. శుక్రవారం విజయవాడ నుంచి ఈఎస్ఐసీ రీజినల్ డైరెక్టర్ ఎ వేణుగోపాల్, డాక్టర్ ప్రదీప్, దత్తాత్రేయ, రవికుమార్, కర్తార్ సింగ్ లక్కీ, లీలా కుమారిలతో కూడిన ఈఎస్ఐ అధికారుల బృందం శుక్రవారం నెల్లూరు నగరానికి వచ్చి ఈఎస్ఐ డిస్పెన్సరీ పరిధిలో ఉన్న 2.18 ఎకరాల స్థలాన్ని పరిశీలించారు. నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి. ఇటీవల పార్లమెంట్ సమావేశాల సందర్భంగా కేంద్ర కార్మిక శాఖ మంత్రి మన్‌సుఖ్‌మాండవీయను, ఈఎస్ఐసీ డైరెక్టర్ జనరల్ అశోక్‌కుమార్ సింగ్‌ను కలిసి నెల్లూరు హెడ్‌క్వార్టర్‌లో 100 పడకల హాస్పిటల్ ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఆ సందర్భంగా పలు అంశాలను వారి దృష్టికి తీసుకువెళ్లారు. నెల్లూరుకు కేటాయించిన హాస్పిటల్‌ను విజయవాడలోని ఇన్సూరెన్స్ మెడికల్ సర్వీసెస్ అథారిటీ స్థలాభావం అన్న కారణంతో మరో ప్రాంతంలో ఏర్పాటు చేసేందుకు యత్నిస్తున్నారని కానీ అన్నీ ఒనరులు ఉన్నాయని వివరించారు. పరిశీలించి నెల్లూరులోని ఈఎస్ఐ డిస్పెన్సరీ పరిధిలో అందుబాటులో ఉన్న 2.18 ఎకరాల్లో 100 పడకల ఇఎస్ఐ ఆసుపత్రిని ఏర్పాటు చేయాలని కోరారు. దాంతో ఎంపీ వేమిరెడ్డి విజ్ఞప్తి మేరకు అన్ని అంశాలను పరిశీలించేందుకు ఈఎస్ఐసీ బృందం శక్రవారం స్థల పరిశీలన చేశారు. సదరు నివేదికను రెండు మూడు రోజుల్లో కేంద్ర ప్రభుత్వానికి పంపనున్నారు. దాంతో జిల్లాలో 100 పడకల హాస్పిటల్ ఏర్పాటుకు అడుగులు పడుతున్నాయి. హాస్పిటల్ ఏర్పాటయితే అసంఘటిత కార్మికులకు మెరుగైన వైద్యం అందుబాటులోకి వచ్చినట్లవుతుంది.

# యువతీ యువకులకు నైపుణ్య శిక్షణ

◆ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి



రాయచోటి, (చైతన్యరథం): రాయచోటి నియోజకవర్గంలోని యువతి, యువకులకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, ఆధ్వర్యంలో పలు రంగాలలో ఉపాధి అవకాశాలను అందించడానికి అవసరమైన నైపుణ్య శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు, మంత్రి నారా లోకేష్ సారథ్యంలో నిరుద్యోగ యువతకు వివిధ నైపుణ్య శిక్షణ కార్యక్రమాలు చేపడుతున్నారన్నారు. ఈ శిక్షణా కార్యక్రమాల ద్వారా యువత నైపుణ్యం పెంపొందించి, పరిశ్రమ అవసరాలకు సరిపడే నైపుణ్యం అందించి వారికి మెరుగైన ఉపాధి అవకాశాలు కల్పిస్తామన్నారు. నాణ్యమైన రెసిడెన్షియల్ శిక్షణలను అభ్యర్థులకు ఉచితంగా అందిస్తామన్నారు. శిక్షణ సమయంలో కెరీర్ కౌన్సెలింగ్, యూనిఫాం, వసతి, ఆహారం, స్టడీ మెటీరియల్, రవాణా సదుపాయాలు, ఉద్యోగానికి కావాల్సిన శిక్షణ అందిస్తారన్నారు. శిక్షణ పూర్తయిన తర్వాత ఉపాధి అవకాశాల కోసం ఎన్ఎస్‌డిసి ద్వారా సర్టిఫికేషన్ ఇస్తామన్నారు. అభ్యర్థులకు 3 నెలల పాటు శిక్షణ అందిస్తారన్నారు. యువతి యువకులు వారి బయోడేటాను రాయచోటి పట్టణంలోని నైపుణ్యాభివృద్ధి శిక్షణ కార్యాలయంలో అందజేసి శిక్షణ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర రవాణా, శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, యువతకు పిలుపునిచ్చారు.



# ఉద్యోగులకు అండగా ఉంటాం

◆ విద్యుత్ ఉద్యోగుల సంఘం కార్యక్రమంలో ఎమ్మెల్యే సోమిరెడ్డి

◆ పాల్గొన్న రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి

నెల్లూరు (చైతన్యరథం): ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా నిలిచే ఉద్యోగులకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని మాజీమంత్రి, సర్వేపల్లి ఎమ్మె-ల్య సోమిరెడ్డి చంద్రమోహనెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి హామీ ఇచ్చారు. నగరంలోని సీపీఆర్ కళ్యాణ మండపంలో ఎలక్ట్రిసిటీ ఓసీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యక్రమంలో పాల్గొని నూతన సంవత్సర క్యాలెండర్, డైరీని ఆవిష్కరించారు. శాసనసభ్యులు జ్యోతి ప్రజ్వలన చేసిన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఎమ్మెల్యే సోమిరెడ్డి మాట్లాడుతూ ప్రజల కోసం ప్రజల మధ్య నిరంతరం శ్రమించే విద్యుత్ ఉద్యోగుల సేవలు చాలా కీలకమైనవన్నారు. ఉద్యోగుల హక్కుల కోసం పోరాడే అసోసియేషన్ల నాయకులు ప్రజా ప్రయోజనాలపైనా దృష్టి పెట్టాలన్నారు. ట్రాన్స్ ఫార్మర్లు, స్మార్ట్ మీటర్ల అంశాల్లో ప్రజల సొత్తు దోపిడీకి గురవుతున్న సమయంలో అసోసియేషన్లు కూడా గళం విప్పాలన్నారు. ఉద్యోగులకు ఏ కష్టం వచ్చినా వారితో కలిసి నడిచేందుకు మేం సిద్ధంగా ఉన్నామని భరోసా ఇచ్చారు. అంతకుముందు ఎమ్మెల్యేలకు అసోసియేషన్ ప్రతినిధులు ఘన స్వాగతం పలికారు.

# సకాలంలో ఎరువుల సరఫరా

◆ ఎమ్మెల్యే పాశిం సునీల్‌కుమార్ స్పష్టీకరణ

గూడూరు (చైతన్యరథం): వరి నాట్లు వేసుకున్న రైతులు ఇబ్బందులు పడకుండా సకాలంలో ఎరువులు అందించాలని గూడూరు ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్‌అధికారులను ఆదేశించారు. శక్రవారం తన క్యాంపు కార్యాలయంలో అధికారులతో సమీక్ష నిర్వహించారు. అధికారుల దగ్గరకు వచ్చిన రైతులు ఎరువులు లేవని, సాయం అందలేదని వెనుతిరగకూడదని అన్నారు. మీ దగ్గర ఎరువులు స్టాక్ లేకపోతే ఏమేమి అవసరమో తన దృష్టికి తీసుకు వస్తే పై అధికారులతో మాట్లాడి ఏర్పాటు చేసేలా చూస్తానని అన్నారు.

# ఆర్థిక ప్రదాత మన్మోహన్ సింగ్

◆ మాజీ ప్రధానికి ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి నివాళి

నెల్లూరు, (చైతన్యరథం): ఆర్థిక సంస్కరణల ద్వారా దేశాన్ని ప్రగతి పథంలో నడిపించిన మాజీ ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ మృతి తీరని లోటని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి అన్నారు. మహోన్నత వ్యక్తి మన్మోహన్ సింగ్ ప్రధానిగా ఎన్నో విప్లవాత్మక సంస్కరణలు తెచ్చి ప్రజల అభ్యుదయానికి కృషి చేశారని గుర్తు చేశారు. ఆయన ప్రధానిగా ఉన్న సమయంలోనే ఆధార్, ఉపాధి హామీ పథకం, ఆర్టీఐ వంటి అనేక చట్టాలు రూపుదిద్దుకున్నాయని కొనియాడారు. ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని, మన్మోహన్ సింగ్ కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

# సదస్సులను సద్వినియోగం చేసుకోండి

◆ వైసీపీ హయాంలో అన్నీ మోసాలే

◆ అమాయక ప్రజల నరకయాతన

◆ ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి



మార్కాపురం (చైతన్యరథం): శాసనసభ్యులు కందుల నారాయణ రెడ్డి కొనకనమిట్ల మండలంలోని మునగపాడు గ్రామంలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత వైసీపీ పాలనలో మద్యం మాఫియాతో ప్రజల ఇల్లు ఒళ్ళు గుల్లయ్యాయన్నారు. ఇసుక మాఫియాతో ప్రజలు సొంతింటి కలకు దూరమయ్యారనిన్నారు. భూములకు సంబంధించి టాంపరింగ్, ఆన్‌లైన మోసాలతో వైసీపీ పాలకులు అమాయకుల జీవితాలతో చెలగాటమాడారన్నారు. ప్రజలను సొంత భూములకు కూడా దూరం చేసిన పాపం వైసీపీ నేతలదే అన్నారు. దీనిపై ఆలోచించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ భూ సమస్యలు పరిష్కరించడానికి ఈ రెవెన్యూ సదస్సులు ఏర్పాటు చేశారన్నారు. ప్రతి ఒక్కరు రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని ప్రతి అర్జీకి పరిష్కారం చూపిస్తామని అన్నారు. నంగనాచి వైసీపీ నాయకులు విద్యుత్ ఛార్జీలు పెంచారని ధర్నాలు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో డిస్కంలకు లక్ష 25 వేల కోట్ల రూపాయలు అప్పుగా చూపించారన్నారు. దారుణంగా 9సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచిన పాపం వైసీపీ ప్రభుత్వానిదే అన్నారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో డిస్కంలకు విద్యుత్ ఛార్జీలు పెంచాలని జీవో ఇచ్చారన్నారు. ఆ జీవోను డిస్కంలు ఇప్పుడు అమలు చేస్తున్నాయన్నారు. వైసీపీ నాయకులకు ఎక్కడ సిగ్గు లేదన్నారు. విషయం తెలుసుకోకుండా కొత్త ప్రభుత్వం వచ్చిన ఐదు నెలలకే ఏదో జరిగిపోయిందంటూ రోడ్డెక్కి ధర్నాలు చేయడం సిగ్గుచేటని మండిపడ్డారు. సదస్సులో మండల రెవెన్యూ అధికారులు, సచివాలయ సిబ్బంది, మునగపాడు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# వైసీపీ పాలనలో భూ బకాసురుల దందా

◆ విలవిల్లాడిన అన్నదాతలు

◆ సమస్యల పరిష్కారానికి చక్కని వేదిక

◆ రెవిన్యూ సదస్సులపై

◆ ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ



సూళ్లూరుపేట, (చైతన్యరథం): దీర్ఘ కాలంగా అపరిష్కృతంగా ఉన్న భూ, రెవెన్యూ సంబంధిత సమస్యల పరిష్కారం కోసం నిర్వహిస్తున్న రెవిన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్, ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ పేర్కొన్నారు. శుక్రవారం మధ్యాహ్నం సూళ్లూరుపేట నియోజక వర్గంలోని నాయుడుపేట మండలం విన్నమాల గ్రామంలో ఏర్పాటు చేసిన రెవెన్యూ సదస్సులో సూళ్లూరుపేట ఎంఎల్ఏ నెలవల విజయశ్రీ, ఎమ్మెల్యే ఆర్డీఓ కిరణ్మయి, తదితర సంబంధిత అధికారులతో కలిసి కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని రెవెన్యూ గ్రామాల్లో వచ్చే నెల 8వ తేదీ వరకూ రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తున్నామన్నారు. ఫిర్యాదులను పరిశీలిస్తే సుమారు 70 శాతం రెవెన్యూ సమస్యలు ఉన్నాయని గౌరవ ముఖ్యమంత్రి వాటి పరిష్కారం కోసం రెవెన్యూ సదస్సులకు శ్రీకారం చుట్టారని చెప్పారు. సక్రమంగా నిర్వహించి సమస్యలు పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఎమ్మెల్యే విజయశ్రీ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక ముఖ్యమంత్రి చేసిన తొలి 5 సంతకాలలో ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు ఉందన్నారు. తద్వారా రీసర్వే ఫ్రీ హెూల్డ్ చేసిన భూముల అవకతవకలపై పరిష్కారం కోసం రెవెన్యూ సదస్సులకు శ్రీకారం చుట్టారన్నారు. ఇది కూటమి ప్రభుత్వ నిబద్ధతకు నిదర్శనం అని తెలిపారు. రెవెన్యూ సంబంధిత భూ సమస్యల పరిష్కారం ద్వారా గ్రామాల్లో తగాదాలు తగ్గిపోయి శాంతి భద్రతలు కూడా మెరుగు పడతాయని అన్నారు. గ్రామాలలోని ప్రజలకు సంబంధించిన భూ సంబంధిత, ఇతర రెవెన్యూ సంబంధిత సమస్యలపై రెవెన్యూ సదస్సులలో అర్జీలు వస్తున్నాయని, వాటి పరిష్కారం కొరకే ఈ రెవెన్యూ సదస్సులు నిర్వహణ అని అన్నారు. రెవెన్యూ సదస్సు నిర్వహించే రోజున వచ్చే అర్జీలకు ఎలాంటి రుసుము చెల్లించాల్సిన అవసరం లేదన్నారు. సర్వే, అడంగల్, 1బీ రికార్డు, కుల ధ్రువీకరణ పత్రం, ఆదాయ ధ్రువీకరణ పత్రం, మ్యుటేషన్, పేరు సవరణ తదితర పత్రాలకు ఎలాంటి రుసుము చెల్లించాల్సిన అవసరం లేదని, ఆ రోజు మినహా మిగిలిన రోజులలో వచ్చే అర్జీలకు నిర్దేశిత రుసుములు చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు.రెవెన్యూ సమస్యల పరిష్కారం కోసమే రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నామని, తమకు ఏమైనా రెవెన్యూ భూ సంబంధిత సమస్యలు ఉంటే అర్జీలు ఇవ్వాలని కోరారు. అనంతరం ప్రజల నుండి కలెక్టర్, ఎంఎల్ఏ, సంబంధిత అధికారులు అర్జీలు స్వీకరించారు.ఈ సమావేశంలో తాసిల్దార్ రాజేంద్ర, ఎంపీడీవో ఇతర అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# నాడు విద్యుత్ చార్జీలు పెంచి నేడు ధర్నాలా?

◆ప్రజల్లో గందరగోళం సృష్టించడానికే నాటకాలు

◆జగన్‌పై ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్‌రెడ్డి ఆగ్రహం

పులివెందుల (చైతన్యరథం): నాడు అధికారంలో ఉండగా విద్యుత్ చార్జీలు పెంచిన పాపం వైఎస్ జగన్‌దేనని, ముఖ్యమంత్రి పదవి నుండి దిగిపోయే సమయంలో పెంచి నేడు ధర్నాలు చేయడం విడ్డూరంగా ఉందని జగన్‌పై ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. పులివెందుల పట్టణంలోని తన నివాసంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 2019 నుంచి 2024 వరకు పదిసార్లు విద్యుత్ చార్జీలను పెంచి ప్రజలపైన లక్ష ముప్పై కోట్ల రూపాయలు భారం మోపిన ఘనత జగన్‌దేనని అన్నారు. 2021-




22 లో 980 కోట్లు, 2022-23 లో 8114 కోట్లు, 2023-24లో 11,886 కోట్లు పెంచారని వివరించారు. వైకాపా అధికారంలో ఉన్నప్పుడు 2023 డిసెంబర్ నెలలో పెంచిన విద్యుత్ చార్జీలే అని అప్పట్లో ఎన్నికల కోడ్ రావడంతో విద్యుత్ సంస్థలు చార్జీల పెంపును తాత్కాలికంగా అమలు చేయకుండా నిలిపివేశారని అయితే ఎన్నికల అనంతరం అప్పుడు ఆమోదించిన చార్జీలే ఇప్పుడు విద్యుత్ సంస్థలు అమలు చేస్తున్నాయని, కూటమి ప్రభుత్వం ఒక్క రూపాయి కూడా పెంచలేదన్నారు. 2019 టీడీపీ ప్రభుత్వం దిగిపోయే సమయానికి మిగులు విద్యుత్తు ఉందని, కానీ జగన్ ప్రభుత్వం గత ఐదేళ్లలో లోటు స్థాయికి దిగజార్చిందని విమర్శించారు. 2019కి మునుపు తక్కువ ధరకు దొరికే విద్యుత్‌ను అధికారంలోకి వచ్చిన జగన్ దొల్ల కంపెనీలతో ఇష్టం వచ్చినట్లు అధిక ధరలతో కొని విద్యుత్ వ్యవస్థను సర్వనాశనం చేశారన్నారు.

రాష్ట్రంలో గాని పులివెందుల నియోజకవర్గంలో కానీ ఎక్కడైనా సరే ఒక్క ఎస్సీ ఇంటిలోనైనా సరే 200 యూనిట్లు ఉన్నవారికి ఉచిత కరెంటు ఇవ్వకుండా చార్జీలు వసూలు చేసినట్లు నిరూపిస్తే బహిరంగ క్షమాపణలు చెబుతామని సవాల్ విసిరారు. మళ్లీ మిగులు విద్యుత్తును సృష్టించేందుకు విండ్ ,హైడల్ ద్వారా విద్యుత్ ఉత్పత్తికి ప్రణాళికలు సిద్ధమవుతున్నాయన్నారు. రాబోయే రెండు మూడేళ్లలో తక్కువ ధరకే ప్రజలకు విద్యుత్ సరఫరా చేసే రాష్ట్రంగా మన రాష్ట్రం నిలుస్తుందని అన్నారు. కూటమి ప్రభుత్వం ఒక్క రూపాయి కూడా విద్యుత్ చార్జీ పెంచలేదని ఆయన స్పష్టం చేశారు.

## విద్యుత్ చార్జీల భారం జగన్ నిర్వాకమే

◆ఎమ్మెల్యే కాలువ శ్రీనివాసులు విమర్శ




రాయదుర్గం (చైతన్యరథం): విద్యుత్ చార్జీలపెంపు భారం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నిర్వాకమేనని ఎమ్మెల్యే కాలువ శ్రీనివాసులు విమర్శించారు. శుక్రవారం ఆయన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ, చార్జీల పెంపునకు, చంద్రబాబు ప్రభుత్వానికి సంబంధమేమీ లేదన్నారు. ఎన్డీఏ కూటమికి వస్తున్న ప్రజాదరణ చూసి ఓర్వలేక వైసీపీ బురద జల్లే ప్రయత్నం చేస్తోందని మండిపడ్డారు. జగన్ చేస్తున్న కుట్రల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. కమీషన్ల కోసం ఐదేళ్ల జగన్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలతో విద్యుత్తు రంగం కుదేలైందన్నారు. జగన్ ప్రభుత్వం పెంచిన ఛార్జీలపై ఆపార్టీ ఆధ్వర్యంలో ఆందోళనలకు దిగడం వైకాపా ఆత్మహత్యా సదృశ్యమన్నారు. ఆయన నిర్ణయాన్ని ఆయన పార్టీశ్రేణులతోనే ఆందోళనలు చేయించడం ఎంత సమంజసమో ప్రజలు ఆలోచించాలన్నారు. తాను ఏది చెప్పినా ప్రజలు ఇంకా నమ్ముతారనే భ్రమలోనే జగన్ ఉన్నట్లు కనిపిస్తోందన్నారు.

నాడు వైసీపీ పాలకులు రాష్ట్రాన్ని అన్నివిధాలా భ్రష్టు పట్టించారని మండిపడ్డారు. అధికారంలో ఉండగా ఎడాపెడా అడ్డదిడ్డంగా విద్యుత్తు కొనుగోలు చేయటం, యూనిట్ ధర రూ.5 కాదని, రూ.8 నుంచి రూ.14కు ఎలా కొనుగోలు చేశారని ప్రశ్నించారు. చంద్రబాబు నాయకత్వం లోని ఎన్డీయే కూటమి ప్రభుత్వం ఆ తప్పులను సరిచేసి రాష్ట్రాన్ని ప్రగతిపథం వైపు తీసుకెళ్ళటానికి ప్రయత్నిస్తున్నారని తెలిపారు. విద్యుత్ రంగాన్ని సర్వనాశనం చేసింది జగన్‌రెడ్డేనని, ఆ తప్పులను కప్పిపుచ్చుకోవడానికి కూటమి ప్రభుత్వాన్ని నిందించడం తగదన్నారు. జగన్ అభివృద్ధి నిరోధక శక్తిగా మారిపోయాడని విమర్శించారు.



## మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్‌కు ఎమ్మెల్యే పుత్తా చైతన్యరెడ్డి ఘన నివాళి

కమలాపురం (చైతన్యరథం): కమలాపురం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శుక్రవారం మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ చిత్రపటానికి ఎమ్మెల్యే పుత్తా చైతన్యరెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఎమ్మెల్యే పుత్తా మాట్లాడుతూ ప్రధానిగా మన్మోహన్ సింగ్ 2004 నుంచి 2014 వరకు ఎన్నో ఆర్థిక సంస్కరణలు చేపట్టి దేశాన్ని ప్రగతి బాటలో నడిపిన ఘనుడిగా ప్రసిద్ధిగాంచారన్నారు. ఇలాంటి మహనీయులు మన మధ్య భౌతికంగా లేక పోయినా దేశ ప్రజల కోసం అమలు చేసిన సంస్కరణలు చిరస్థాయిగా నిలిచిపోతాయని అన్నారు.

## జ్యోతి ఫుడ్స్ ద్వారా ఉపాధి అభినందనీయం

◆టీడీపీ రాష్ట్ర కార్యదర్శి నంద్యాల కొండారెడ్డి ప్రశంస



ప్రొద్దుటూరు (చైతన్యరథం): ప్రొద్దుటూరులో జక్కా పెద్దన్న ఆధ్వర్యంలో జ్యోతి ఫుడ్స్‌ను స్థాపించి అందులో ఎంతో మంది ప్రజలకు ఉపాధి కల్పించడం అభినందనీయమని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి నంద్యాల కొండారెడ్డి ప్రశంసించారు. శుక్రవారం గోపురం పంచాయతీ పరిధిలోని కొర్రపాడు రోడ్డులో ఏర్పాటు చేసిన జ్యోతి ఫుడ్స్ లోగోను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రొద్దుటూరు పట్టణంలో ఎంతో మందికి ఉపాధి కల్పించాలన్న లక్ష్యంతో జక్కా పెద్దన్న ఫార్మింగ్ సంస్థ ఏర్పాటు చేయడం ఆనందంగా ఉందన్నారు. రకరకాలైన తిండి దినుసులు, నాన్ వెజ్ పచ్చళ్ళు తయారుచేయడం ద్వారా ఎంతోమందికి ఉపాధి కల్పిస్తున్నారని తెలిపారు. ఈ సంస్థ దినదినాభివృద్ధి చెంది సుమారు 1000 మందికి ఉపాధి కల్పించే స్థాయికి ఎదగాలని ఆయన ఆకాంక్షించారు. జ్యోతి ఫుడ్స్ అధినేత జక్కా పెద్దన్న మాట్లాడుతూ ఇప్పటికే తెలంగాణలో జ్యోతి ఫుడ్స్ ద్వారా అన్ని రకాల నాణ్యమైన నాన్ వెజ్ పచ్చళ్ళు తిండి దినుసులు తయారుచేస్తూ మార్కెటింగ్ చేస్తున్నామన్నారు. అంతే కాకుండా ఫార్మింగ్ చేసుకోవడానికి ఇన్వెస్టర్లను ఆహ్వానిస్తున్నామని, వారి ద్వారా మరింత మందికి ఉపాధి కల్పించేందుకు అవకాశం ఉందన్నారు. ఈ సంస్థ ద్వారా మన రాయలసీమ ప్రాంతంలో లక్ష మందికి ఉపాధి కల్పించాలని లక్ష్యమని ఆయన అన్నారు. అనంతరం జాబ్‌మేళాను ప్రారంభించారు. ఈ జాబ్‌మేళాలో నిరుద్యోగులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే సింధూరరెడ్డి నూతన గృహప్రవేశం

అనంతపురం (చైతన్యరథం): పట్టణంలోని పీవీకేకే ఇంజనీరింగ్ కళాశాలల సమీపంలో పల్లె కుటుంబం ఆధ్వర్యంలో నిర్మించిన నూతన గృహప్రవేశ కార్యక్రమం శుక్రవారం జరిగింది. నూతన గృహ ప్రవేశం సందర్భంగా పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి, పీవీకేకే ఇంజనీరింగ్ కళాశాలల చైర్మన్ పల్లె వెంకటకృష్ణ కిషోర్ రెడ్డి ఆధ్వర్యంలో వేద పండితులు వారిచే ప్రత్యేక పూజలు నిర్వహించారు. నూతన గృహప్రవేశానికి అనంతపురం , సత్యసాయి ఉమ్మడి జిల్లాల నుంచి వేలాదిమంది జనం తరలివచ్చారు. అలాగే ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు , ఎంపీలు, ఇతర ప్రజాప్రతినిధులు భారీగా హాజరయ్యారు. భారీగా తరలివచ్చిన వేలాది మందికి పల్లె కుటుంబం సాదర స్వాగతం పలికింది. నూతన గృహప్రవేశానికి ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు, ఎమ్మెల్యేలు దగ్గుబాటి ప్రసాద్ ,ఎమ్మెస్ రాజు, శ్రావణి, మాజీ ఎమ్మెల్యే జెసి ప్రభాకర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, ఉమ్మడి జిల్లాల టీడీపీ అధ్యక్షులు అంజినప్ప , వెంకట శివుడు యాదవ్ , బిజెపి జిల్లా అధ్యక్షులు సంధి రెడ్డి శ్రీనివాస్ రెడ్డి శేఖర్, సిపిఎం , సిపిఐ జిల్లా కార్యదర్శి సభ్యులు, జనసేన ఉమ్మడి జిల్లాల నాయకులు టీసి వరుణ్, పత్తి చంద్రశేఖర్, ప్రభుత్వ ఉద్యోగులు, పుట్టపర్తి నియోజవర్గ పోలీస్ అధికారులు, ప్రభుత్వ అధికారులు స్థానిక ప్రజాప్రతినిధులు, టీడీపీ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## క్షేత్రస్థాయి సందర్శనతో సమగ్ర విజ్ఞానం

◆వైవీయూ వైస్ చాన్స్‌లర్ ఆచార్య కె కృష్ణారెడ్డి స్పష్టీకరణ

కడప (చైతన్యరథం): ప్రత్యక్ష అనుభవం ద్వారా ఆచరణాత్మక జ్ఞానాన్ని పొందడానికి పరిశ్రమల సందర్శన ఉపయుక్తమవుతుందని యోగి వేమన విశ్వవిద్యాలయం వైస్ చాన్స్‌లర్ ఆచార్య కె.కృష్ణారెడ్డి అన్నారు. ఎంబీఏ విద్యార్థులు ఇండస్ట్రియల్ విజిట్ కార్యక్రమాన్ని శుక్రవారం విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య కె.కృష్ణారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మేనేజ్మెంట్ నిర్వహణతో పాటు కమ్యూనికేషన్స్ స్కిల్స్ ఉన్నవారు దేశ విదేశాల్లో రాణిస్తారని, ఆ దిశగా తయారు కావాలన్నారు. పరిశ్రమలను ప్రత్యక్షంగా పరిశీలన చేయడం ద్వారా వాస్తవ స్థితిగతులు, జ్ఞానం వృద్ధి చెందుతుందన్నారు. ప్రిన్సిపల్ ప్రొఫెసర్ రఘునాథరెడ్డి మాట్లాడుతూ క్షేత్రస్థాయి పరిశీలన ద్వారా సమగ్ర జ్ఞానాన్ని పొందుతారన్నారు.











# మన్మోహన్‌కు ప్రముఖుల మహా నివాళి

న్యూఢిల్లీ: ఆర్థిక సంస్కరణల రూపకర్త, మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్‌కు శుక్రవారం పలువురు ప్రముఖులు ఘనంగా నివాళులర్పించారు. మన్మోహన్ సింగ్ (92) గురువారం రాత్రి కన్నుమూసిన విషయం తెలిసిందే. అతి సాధారణ కుటుంబంలో జన్మించిన మన్మోహన్.. దేశ అత్యున్నత స్థానానికి చేరుకున్నారు. ప్రధానిగా పదేళ్లు సేవలందించారు.

### రాష్ట్రపతి ద్రౌపది ముర్ము నివాళి

మన్మోహన్ నివాసానికి చేరుకున్న రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అక్కడ మాజీ ప్రధాని పార్థివదేహం వద్ద పుష్పగుచ్ఛం ఉంచి అంజలి ఘటించారు. ఈ సందర్భంగా ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

ప్రస్తుతం మాజీ ప్రధాని భౌతికకాయాన్ని సందర్శనార్థం ఆయన నివాసంలో ఉంచారు. ఈ సందర్భంగా ఉదయం నుంచి పలువురు రాజకీయ ప్రముఖులు మన్మోహన్‌కు నివాళులర్పిస్తున్నారు. ప్రధాని మోదీ, కేంద్ర మంత్రులు, పలువురు నేతలు మన్మోహన్‌కు నివాళులర్పించి ఆయన కుటుంబ సభ్యులకు సానుభూతి తెలియజేశారు.

### ప్రధాని నరేంద్ర మోదీ నివాళి

మాజీ ప్రధాని, ప్రముఖ ఆర్థికవేత్త మన్మోహన్ సింగ్ పార్థివదేహానికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ (నివాళులర్పించారు. ఉదయం మన్మోహన్ సింగ్ నివాసానికి చేరుకున్న ప్రధాని ఆయన భౌతికకాయం వద్ద పుష్పగుచ్ఛం ఉంచి అంజలి ఘటించారు. అనంతరం కుటుంబ సభ్యులకు సంతాపం తెలియజేశారు. మన్మోహన్ సింగ్ భార్యకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. మోదీతోపాటు అమిత్ షా, జేపీ నడ్డా సహా పలువురు కేంద్ర మంత్రులు కూడా మాజీ ప్రధానికి నివాళులర్పించారు.

### ఆర్థిక సరళీకరణ రూపశిల్పి: ఉప రాష్ట్రపతి ధన్‌ఖడ్

"మన్మోహన్ సింగ్ ఇక లేరన్న విషయం చాలా బాధకు గురిచేసింది. ఆయన దేశ ఆర్థిక ముఖ చిత్రాన్ని మార్చారు. ఆర్థిక సరళీకరణ రూప శిల్పిగా పేరు గడించారు. ఎంతో ధైర్యం ప్రదర్శించి కఠిన నిర్ణయాలతో దేశం ముందుకు సాగేలా చేశారు. దేశ అభివృద్ధికి ఎన్నో ద్వారాలు తెరిచారు. ఆర్థిక విధానం పట్ల ఆయనకున్న ప్రగాఢ విశ్వాసం, దేశ పురోగతి పట్ల అచంచల నిబద్ధత ఎప్పటికీ గుర్తుండిపోతాయి. దేశం మహోన్నతమైన వ్యక్తిని కోల్పోయింది. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి."

### గవర్నర్ నుంచి ఆర్థిక మంత్రిగా.. ప్రధానిగా: అమిత్ షా

"మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ ఇక లేరన్న వార్త చాలా బాధ కలిగించింది. రిజర్వ్ బ్యాంక్ గవర్నర్ నుంచి ఆర్థిక మంత్రిగా, ప్రధానిగా దేశ పాలనలో కీలక పాత్ర పోషించారు ఆయన కుటుంబ సభ్యులకు, అభిమానులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నా. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబ సభ్యులకు ఈ దుఃఖాన్ని భరించే శక్తిని ప్రసాదించాలని భగవంతుణ్ని వేడుకుంటున్నా."

### మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్..

మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతికి భారత మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ సంతాపం తెలియజేశారు. మన్మోహన్ సింగ్ భారత ఆర్థిక వ్యవస్థకు రూపశిల్పి అని ఆయన అభివర్ణించారు. మన్మోహన్ సింగ్ మరణం దేశానికి తీరనిలోటు మాత్రమే కాదని, వ్యక్తిగతంగా తనకు కూడా లోటేనని అన్నారు. ఆయన తనకు చాలాకాలంగా తెలుసని, మృదుస్వభావానికి ఆయన గొప్ప ఉదాహరణ అని పేర్కొన్నారు.

## నేడు అంతిమ సంస్కారాలు

మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ తుదిశ్వాస విడిచారు. గత కొన్నాళ్ళుగా వృద్ధాప్య సంబంధ సమస్యలతో బాధపడుతున్న ఆయన గురువారం రాత్రి తుదిశ్వాస విడిచారు. ఆయన అంతిమ సంస్కారాలను ప్రభుత్వ అధికార లాంఛనాలతో శనివారం నిర్వహించనున్నారు. ఏడు రోజులపాటు సంతాప దినాలుగా కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.

## కేంద్ర కేబినెట్ సంతాపం

మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతికి కేంద్ర కేబినెట్ సంతాపం తెలిపింది. ప్రధాని నరేంద్రమోదీ అధ్యక్షతన సమావేశమైన కేంద్ర కేబినెట్ సంతాప తీర్మానం చేసింది. కేబినెట్ సమావేశంలో మన్మోహన్ మృతికి సంతాపంగా రెండు నిమిషాల పాటు మౌనం పాటించారు. వచ్చే నెల 1వ తేదీ వరకు ఏడు రోజులపాటు సంతాప దినాలుగా ప్రకటించారు. ఈ మేరకు కేంద్రం ఒక అధికారిక ప్రకటన విడుదల చేసింది.

ఈ ఏడు రోజుల పాటు దేశవ్యాప్తంగా, విదేశాల్లోని ఇండియన్ మిషన్స్, రాయబార కార్యాలయాల్లో జాతీయ జెండాను సగం వరకు ఎగురవేయనున్నారు. మన్మోహన్ సింగ్ అంత్యక్రియలను శనివారం ప్రభుత్వ లాంఛనాలతో నిర్వహించాలని నిర్ణయించారు. అంత్యక్రియల రోజు కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు, కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థల్లో పనిచేసే ఉద్యోగులకు హాఫ్ డే సెలవు ప్రకటించారు.

## సీడబ్ల్యూసీ శ్రద్ధాంజలి

మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్‌కు శ్రద్ధాంజలి ఘటించేందుకు కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ (%జబొజ%) సమావేశమైంది. కాంగ్రెస్ పార్టీ జాతీయాధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ ఛైర్మన్ సోనియాగాంధీ, లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్‌గాంధీతో పాటు ఇతర కాంగ్రెస్ ముఖ్య నేతలు ఈ సమావేశానికి హాజరయ్యారు.

మన్మోహన్ సింగ్ మృతికి సీడబ్ల్యూసీ తీవ్ర విచారం వ్యక్తం చేసింది. సీడబ్ల్యూసీ నేతలు మన్మోహన్ మృతికి సంతాపంగా రెండు నిమిషాల పాటు మౌనం పాటించారు. ఆయన మరణం పార్టీకి తీరని లోటని పేర్కొంది.

### సోనియా, ఖర్గే, రాహుల్, ప్రియాంక..

మాజీ ప్రధాని, ప్రముఖ ఆర్థికవేత్త మన్మోహన్ సింగ్ పార్థివ దేహానికి పలువురు ప్రముఖులు నివాళులర్పిస్తున్నారు . ఇప్పటికే రాష్ట్రపతి ముర్ము, ప్రధాని మోదీ, పలువురు కేంద్ర మంత్రులు నివాళులర్పించిన విషయం తెలిసిందే. తాజాగా కాంగ్రెస్ అగ్రనాయకులు మాజీ ప్రధానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున ఖర్గే, సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ వాద్రా, రాబర్ట్ వాద్రా ఉదయం మన్మోహన్ నివాసానికి చేరుకున్నారు. ఆయన భౌతికకాయం వద్ద పుష్పగుచ్ఛం ఉంచి అంజలి ఘటించారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ సందర్భంగా దేశానికి మన్మోహన్ చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. మన్మోహన్ సింగ్ మృతి చాలా బాధాకరమని రాజ్యసభ సభ్యురాలు సోనియా గాంధీ అన్నారు. ఆయన మృతి కాంగ్రెస్ కుటుంబానికి తీరని లోటుని చెప్పారు. ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. మన్మోహన్ సింగ్ మృతి పట్ల ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే సంతాపం తెలిపారు. దూరదృష్టి కలిగిన రాజనీతిజ్ఞుడిని దేశం కోల్పోయిందన్నారు. మన్మోహన్ ఆర్థిక విధానాలు దేశంలో పేదరికాన్ని తగ్గించాయని చెప్పారు. మన్మోహన్‌ను దేశం ఎప్పుడూ కృతజ్ఞతతో గుర్తుపెట్టుకుంటుందని తెలిపారు. రాజకీయాల్లో కొంత మంది నేతలు మాత్రమే స్ఫూర్తిగా నిలుస్తారని కాంగ్రెస్ ఎంపీ ప్రియాంకా గాంధీ అన్నారు. వారిలో ఒకరు మన్మోహన్ సింగ్ అని చెప్పారు. ఆయన నిజాయతీ మాకు ఎప్పుడూ ఒక స్ఫూర్తిగా ఉంటుందన్నారు. ప్రతిపక్షాలు ఎప్పుడు విమర్శలు చేసినా నిబద్ధతతో దేశానికి సేవ చేశారని తెలిపారు. ఆయన ఎంతో తెలివైన, ధైర్యసాహసాలు కలిగిన వ్యక్తి అని కొనియాడారు. కఠినమైన రాజకీయ ప్రపంచంలో ప్రత్యేక గౌరవప్రదమైన, సున్నిత వ్యక్తిగా చివరి వరకు కొనసాగారని అన్నారు.

### భారత ఆర్థిక వ్యవస్థను సంక్షోభం నుంచి..

## పరుగులు పెట్టించిన ఆర్థిక ప్రదాత మన్మోహన్

న్యూఢిల్లీ: అతి సాధారణ కుటుంబంలో జన్మించిన మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ దేశ అత్యున్నత స్థానానికి చేరుకున్నారు. ప్రధానిగా పదేళ్లు సేవలందించారు. యూపీఏ హయాంలో 2004 నుంచి 2014 వరకూ ప్రధానిగా పనిచేశారు. ఇక 33 ఏళ్లపాటు రాజ్యసభ సభ్యుడిగా కొనసాగారు. మన్మోహన్ భారత ఆర్థిక విధానాలపై చెరగని ముద్ర వేశారు. ఆర్థిక సంక్షోభం నుంచి భారత్‌ను గట్టెక్కించడమే కాకుండా, ప్రపంచంలో వేగంగా వృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థల్లో ఒకటిగా దేశాన్ని నిలిపారు.



1991లో దేశం కఠినమైన ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొంటున్న సమయంలో ప్రధానిగా ఎన్నికైన పీవీ నరసింహారావు ఆర్బీఐ గవర్నర్‌గా ఉన్న మన్మోహన్ సింగ్‌కు అనూహ్యంగా తన క్యాబినెట్‌లో చోటు కల్పించి ఆర్థిక మంత్రిని చేశారు. బ్యాంకింగ్ రంగంలో అనేక ఆర్థిక సంస్కరణలు చేపట్టిన మన్మోహన్‌సింగ్ భుజాలపై దుర్భర స్థితిలో ఉన్న దేశ ఆర్థిక వ్యవస్థను పటిష్ఠపరిచే బాధ్యతను ఉంచారు. ఆర్థిక వ్యవస్థను మెరుగుపరచడానికి పెద్ద మార్పులు తీసుకురావడానికి మన్మోహన్‌సింగ్‌కు పీవీ పూర్తి స్వేచ్ఛ ఇచ్చారు. అప్పటి నుంచి వారిద్దరూ కలిసి దేశ ఆర్థిక రథాన్ని పరుగులు పెట్టించారు. 1991లో ఆర్థిక మంత్రి మన్మోహన్ సింగ్ ప్రవేశపెట్టిన ఆయన తొలి బడ్జెట్‌ను గేమ్ ఛేంజర్ బడ్జెట్ అని పిలుస్తారు.

దిగుమతి-ఎగుమతి విధానాన్ని మార్చడం ద్వారా మన్మోహన్‌సింగ్ భారత ఆర్థిక వ్యవస్థను ప్రపంచానికి తెరిచారు. ఈ బడ్జెట్ కారణంగా, భారతదేశ ఆర్థిక వ్యవస్థ ఊపందుకున్నది. దేశంలో ఆర్థిక సంస్కరణలను ముందుకు తీసుకెళ్లేందుకు బ్లూప్రింట్ సిద్ధం చేశారు. దీనికి ముందు దేశ ఆర్థిక వ్యవస్థ అనేక కారణాల వల్ల వెనుకబడింది. స్టాక్ మార్కెట్ కుంభకోణాలు, చైనా, పాకిస్తాన్‌తో యుద్ధాలు, దిగుమతుల కోసం సంక్లిష్టమైన లైసెన్సింగ్ వ్యవస్థలు, విదేశీ మూలధన పెట్టుబడులపై ప్రభుత్వ ఆంక్షలు వంటి అనేక అంశాలు ఆర్థిక వ్యవస్థ వృద్ధిని నిలిపివేశాయి.

మన్మోహన్ సింగ్ సరళీకరణ, ప్రపంచీకరణ, ప్రైవేటీకరణ అనే మూడు విభాగాల్లో కీలక మార్పులు తీసుకొచ్చారు. దాంతో పాటు దిగుమతి-ఎగుమతి విధానంలో మార్పులు చేశారు. దిగుమతి లైసెన్స్ ఫీజు తగ్గించి, ఎగుమతులను ప్రోత్సహించేలా నిర్ణయం తీసుకున్నారు. కస్టమ్ డ్యూటీ 220 శాతం నుంచి 150 శాతానికి తగ్గింది. బ్యాంకులపై ఆర్‌బీఐ నియంత్రణను తగ్గించారు. డిపాజిట్లు, రుణాలపై వడ్డీ రేటు, రుణ మొత్తాన్ని నిర్ణయించే అధికారం బ్యాంకులకు ఇచ్చారు. దేశంలో బ్యాంకుల విస్తరణకు దారితీసేలా ప్రైవేట్ బ్యాంకులు ప్రారంభించేందుకు నిబంధనలను సడలించారు. లైసెన్స్ రాజ్‌ను రద్దు చేసింది. దాదాపు 18 పరిశ్రమలు మినహా అందరికీ లైసెన్స్ అవసరాన్ని తొలగించారు. ఈ మార్పులు అంతర్జాతీయ మార్కెట్‌తో నేరుగా భారతీయ పరిశ్రమలకు పోటీకి తలుపులు తెరిచాయి. ఈ సంస్కరణల ఫలితంగా మరుసటి దశాబ్దంలో భారత ఆర్థిక వ్యవస్థ వేగంగా వృద్ధి చెందింది.

## 'మారుతి 800' మహా ఇష్టం!

న్యూఢిల్లీ: ఆర్థికవేత్త నుంచి రాజకీయవేత్తగా ఎదిగి, రెండుసార్లు దేశ ప్రధానమంత్రిగా సేవలందించిన దివంగత ప్రధాని మన్మోహన్ సింగ్ నిరాడంబరంగా ఉండటానికే ఇష్టపడే వారు. ఆడంబరాలు లేని సాధారణ జీవితం గడపడంపైనే ఆసక్తి చూపేవారు. మన్మోహన్‌కు ఆయన సొంత కారు 'మారుతి 800'తో ఎంతో అనుబంధం ఉండేదని ఆయన ప్రధానిగా ఉన్నప్పుడు స్పెషల్ ప్రొటెక్షన్ గ్రూప్ చీఫ్‌గా ఉన్న మాజీ ఐపీఎస్ అధికారి అసీమ్ అరుణ్ తెలిపారు. అసీమ్ ప్రస్తుతం ఉత్తరప్రదేశ్‌లోని కౌనౌజ్ సదర్ ఎమ్మెల్యేగా ఉన్నారు. ఆయన జ్ఞాపకాలను అసీమ్ అరుణ్ సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో పంచుకున్నారు. మన్మోహన్‌కు సొంతంగా 'మారుతి 800' ఉండేదని, అందటే ఆయన ఎంతో ఇష్టపడేవారని చెప్పారు. దానిని పీఎం నివాసంలోని బ్లాక్ బీఎండబ్ల్యూ వెనుకాల పార్క్ చేసేవారని తెలిపారు. బీఎండబ్ల్యూ కారులో ప్రయాణించడం కంటే తన సొంత కారులోనే ప్రయాణిస్తానని ఆయన తనతో అనేవారని, అయితే లగ్జరీ కోసం కాకుండా సెక్యూరిటీ ఫీచర్స్ కోసం బీఎండబ్ల్యూలో ప్రయాణం తప్పదని తాను చెప్పేవాడినని గుర్తు చేసుకున్నారు. మన్మోహన్ మాత్రం తాను మధ్యతరగతి వాడినని, ఖరీదైన కార్లు ప్రధానమంత్రికి చెందినవని, తన కారు మాత్రం ఈ మారుతీ కారేనని చెప్పేవారని తెలిపారు. 2004 నుంచి 2014 వరకు పదేళ్ల పాటు భారత ప్రధానిగా సేవలందించారు.